
40 పైసలు
5-12-69


ఆంధ్ర సచిత్ర వార
పత్రిక






విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాప హాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయవచ్చు. ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది



బయట-చర్మం మీద



లోపల-ఊపిరి ద్వారా


1. బయట-చర్మం మీద విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది హాయినిస్తుంది

2. లోపల-ఊపిరి ద్వారా విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి ముక్కుదిబ్బడను పోగొడుతుంది గొంతు నొప్పిని, గుండెల్లో బిగుపు తగ్గిస్తుంది ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది


ప్రత్యేక గమనిక




బాగా గుణం కనిపించడానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి జలుబు భారం పూర్తిగా తీసేవరకు విక్స్ వేపొరబ్ వాడండి



విక్స్ వేపొరబ్ - జలుబుబాధలకి ఆధునిక ఔషధం


అన్నిశుభకార్యములకు
శుభప్రదమైన
పానీయం
గోల్డ్ స్పాట
GOLD SPOT

కేమెల్ సిరా దివ్యముగా ఉంటుంది!
వీటిలో దేనినైనా ఎంచుకోండి



కేమెల్ "స్పెషల్" సిరా

అడ్డు లేకుండా జారేటువంటి సిరా సరసమైన ధరలో లభిస్తోంది. ప్రతి రోజు వాడుకకు అది దివ్యముగా ఉంటుంది. అది త్వరగా ఆరిపోతుంది. పెన్ను మధ్యలో రాయడము ఆగిపోదు. మీ పెన్నులో కేమెల్ స్పెషల్ సిరా పోస్తే, రాస్తున్నప్పుడు పెన్నును విదిలించవక్కరలేదు. ఇంత మంచి సిరా అయినా దాని ధర సరసముగా ఉండడమే కేమెల్ "స్పెషల్" సిరా ప్రత్యేకత.



కేమెల్ "డీలక్స్" సిరా

ఇది మా క్రొత్త తయారు. మీది ఖరీదైన పెన్నే అయితే, దానికి బాగుగా తగిన సిరా యిదే. ఈ సిరా అడ్డు లేకుండా జారుతుంది. త్వరగా ఆరిపోతుంది మరియు అది రాస్తూనే మీ పెన్నును శుభ్రపరుస్తుంది. అంతే కాదు, "డీలక్స్" మీ పెన్నుకు సంపూర్ణ రక్షణ ఇస్తుంది. దానిని వాడితే పెన్ను చిన్న ముక్కలుగా ఊడదు. మీ టేబిల్ మీద కేమెల్ "డీలక్స్" సిరా బుడ్డిని పెట్టుకొనుట మీకు గర్వ కారణముగా ఉంటుంది. అది మీ టేబులుకు ఆకర్షణ ఇస్తుంది. అది ఎంత సొగసుగా ఉంటుందో అంత వాడ్యమైనది కూడాను.

సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో



మీ కోసము...అపూర్వమైన సౌందర్యము. రోజంతా తాజాదనము... రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో. సింథాల్ లో ప్రపంచములో కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫిన్) ఉంది.

జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా తాజాగా ఉంచగలదు.



సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Interpub/GS/20 తెలు

కథలు

21—11—1969 ఆంధ్ర సచిత్రవార పత్రికలో "రాధికా పరిణయం" చాలా బావుంది కథ చదువు చున్వంత కాలం పూహాలోకంలో తేలి పోయాము. ఇంత చక్కని కథను అందించిన— "వై. అమృతమ్" గార్కి ఎంతయు కృతజ్ఞులము. ఇక "ఆశ్లేష" రచించిన "రాంబాబు & శాయి" గార్ను మాత్రం ఆశ్లేషను, మంచితనానికి, నిర్మలత్వానికి మారుపేరుగా సృష్టించినా! ఆమెకు మాత్రం తీరని అన్యాయం మాత్రం జరిగింది. అది "ఆనంద చక్రవర్తి" తప్పుగాదు. ఇక "మనుషులూ—మమతలూ" సీరియల్ మాత్రం తాపీగా నడుస్తుంది.

ఎస్. వరదరాజులు (కందూరు)

* * *

శుక్రవారం(21—11—69) సంచికలో 'ఆశ్లేష' కథ నాకెంతో నచ్చింది. ఇకపోతే 'రాధాకా పరిణయం' కథలో గోపాల్రక్రిష్న వ్యక్తిత్వాన్ని వర్ణించడానికి అంత అతిశయోక్తి పనికిరాదు. ఎవరికివారే రాజా అనుకునే ఈ కాలంలో ఆ వ్యక్తికి విద్యార్థి లోకం అంత విలువనిస్తుంది అనడం ఎంతో అసహజంగా ఉంది. ఖాండవ వన దహనం (ముగ్గురు మూర్ఖులు)లో 'మహేష్'గారు నేటి డ్రైవర్ల లోపాలను, వ్యంగ దోరణిలో చాలా చక్కగా చిత్రీకరించారు.

పుల్లూరు స్వామివివేక్, (సిద్ధిపేట)

సీరియల్

'పరివృత్తం' సీరియల్ అద్భుతంగా ఉంది రచయిత్రికి మా జోహార్లు.

ఉత్తరాలు

కె. సోంబాబు, పి. రాజారావ్, సి శాయీ కుమార్, చంద్రదేవ్, నిర్మలాదేవి, భార్గవి, (సికింద్రాబాదు)

* * *


21—11—69 ఆంధ్రసచిత్రవారపత్రికలో కొత్త సీరియల్ ఎంతో బాగున్నది చదువుతుంటే ఉత్సాహకరముగా యున్నది. లలిత కొత్త సీరియల్ వ్రాసిన జయలక్ష్మి అక్కగారికి మా హృదయపూర్వక నమస్కారములు.

ఆర్. సూర్యనారాయణ, దువ్వ వెంకట్రావు రుద్రసెట్టి చక్రపాణి (హైదరాబాదు)

ముఖచిత్రం

21—11—69 సంచికలో ముఖచిత్రం "సావిత్రి" చాలా ఆకర్షణీయముగా ఉన్నది. ఈ సంచికలో "ముగ్గురు మూర్ఖులు" బస్సులు, రైళ్ళు, లారీలు ప్రమాదములపై శీర్షిక చాలా బాగున్నది. రోజూ కారు ప్రమాదములు చాలా చోట్ల జరుగుచున్నవి. ఇటువంటి సమయంలో మీరు యీ "ముగ్గురు మూర్ఖులు" శీర్షిక ప్రవేశ పెట్టడం నాకు చాలా ఆనందంగా ఉన్నది. "మనుషులూ— మమతలు"సీరియల్ చాలా బాగున్నది.

ఎస్. సాంబశివరావు (విజయవాడ)



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 5–12–'69
శ్రీసౌమ్యనామ సం॥ కార్తీక వా॥ బహుళ ఏకాదశి
సంపుటము : 63 సంచిక : 12

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము:
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం.
'ధర్మపత్ని' లో దేవిక


చేయగలను

ఇండికేటు సిండికేటు బలాబలాలు

ఈ వారం ఒక గొప్ప చరిత్ర సృష్టించబడింది. కాంగ్రెసులో చీలికలు ఏర్పడ్డాయి. శ్రీమతి గాంధీని కాంగ్రెసులో ప్రాథమిక సభ్యత్వం నుంచి వైదొలగ జేయడానికి నిజలింగప్ప గారు చాలా ఆయాసపడ్డారు. ఆయన 'ఏక వ్యక్తి మెజారిటీ'తో ఇంత సాహసం చేసి, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీని కొత్త నాయకుడ్ని ఎన్నుకోమని శాసించారు.

పొత్తు కలవని పార్టీ

కాంగ్రెసు ఇప్పుడు కుక్కలు చింపిన విస్తరి అయిపోయింది. అధికారాన్ని పంచుకోడానికి కాంగ్రెసువారితో సంఘర్షణ ఆరంభమయింది ఒక విధంగా చూస్తే, ఇది స్వతంత్రం రాకముందు రోజుల్ని జ్ఞాపకం చేస్తున్నది. కొన్నాళ్ళుగా పార్లమెంటరీ విధానమూ కాంగ్రెసు పార్టీ తామరాకుపైన నీటి బొట్టులాగా వ్యవహరింపబడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పార్లమెంటు గొప్పదా? కాంగ్రెసు గొప్పదా? అనే మాటుంచి పార్లమెంటుకు కాంగ్రెసు తోఁడై వుండడమే జరుగుతూ వస్తున్నది. ప్రభుత్వం పార్టీ ఒకటి, ప్రజల పార్టీ ఒకటి అయిపోయిందిప్పుడు.

కాంగ్రెసూ-ప్రభుత్వమూ

కాంగ్రెసు కాన్‌స్టిట్యూషన్ ఒకటుంది అది ఈ తేడాను సర్దుబాటు చేయడానికి ఎప్పుడూ ప్రయత్నించ లేదు. 1937—39 మధ్య పార్లమెంటరీ విధానం ఎలా వుందో చూద్దాం అప్పుడు కాంగ్రెసు ప్రజల పార్టీ ఆ పార్టీ అజమాయిషీలో పార్లమెంటు వుంటుండేది. అంచేత, పెద్ద పెద్ద నాయకులంతా [నెహ్రూగారితో సహా] పార్లమెంటుకు బయటే వుంటుండేవారు. ఆ లోపల వుండే వారిని పర్యవేక్షించేందుకుగాను ఒక ముగ్గురు సలహాదారు లుంటుండేవారు.

సర్వాధిపత్యం

స్వతంత్ర్యానంతరంనుంచి ఈ పద్ధతికి వక్రగతి పట్టింది అప్పుడొక అంతర్యుద్ధం కొనసాగింది. అధికారంమీద మోజు ఈ యుద్ధానికి దారి తీసింది. ప్రధాన మంత్రి, పార్లమెంటు కలిసి కాంగ్రెసును దాని కార్యనిర్వాహక వర్గాన్నీ గుప్పెట్లోకి తెచ్చుకున్నారు. ఎదురులేని విధాన మిది. పార్టీ విధానాలెప్పుడూ విశాలంగానే వుంటాయి. ఆ విధానాలివి మాత్రం పార్లమెంటు అదుపులో వుంచుతూ వుండేది. ఎటు తిరిగీ జరిగే దొక్కటే. పార్లమెంటు విధానాలే అమల్లోకి వస్తూ వుండేవి.

కేంద్ర-రాష్ట్ర సంబంధాలు

కాంగ్రెసు అధ్యక్ష పదవిని నెహ్రూగారు స్వయంగా అలంకరించి వుండేవారు. కామరాజ్ ప్లాను వచ్చింది. అందులో గొప్ప గొప్ప వాళ్ళంతా ఎగిరి పోయారు. పార్లమెంటు పార్టీకి సర్వాధికారాలూ చేజిక్కింది అప్పుడే. 1966 లో శ్రీమతి గాంధి ప్రధానిగా ఎన్నికయినప్పుడు ముఖ్యమంత్రుల సంఖ్య కేంద్రమూ— రాష్ట్రాలకీ మధ్య వున్న సంబంధాన్ని చెప్పక చెబుతుంది.

ప్రధాని-కాంగ్రెసు అధ్యక్షుడూ

ప్రధాన మంత్రి అంటే దేశమంతా చేతిలో వుండే ఒక గొప్ప వ్యక్తి అని అర్థం. ఆ పదవికి అంత శక్తి వుంది. ఈ పదవితో కేవలం ఒక కాంగ్రెసు ప్రెసిడెంటు పదవి ఎప్పుడూ సరికాదు హస్తిమసికాంతరం తేడా వుంది. ప్రధాని పదవితో ఈ పదవి ఎలానూ సాటికాదు గనక దేశానికి ఇద్దరు నాయకులన్నది అసందర్భం. కాంగ్రెసు ప్రెసిడెంటు పదవిలో వున్న వ్యక్తి చాలా ఉత్తముడే కావచ్చు, గొప్పవాడే కావచ్చు. అంతమాత్రంచేత అతనికేమీ లాభం లేదు. జనాన్ని కూడగట్టుకునేందుకు ఆయన పదవికి కూడా కొంత అధికారం వుండాలి! అప్పుడే ఆ పదవి సార్థకత! అంతే కాదు, అన్నిటికంటె ముఖ్యం, ప్రధాన మంత్రి ఆదరణ కూడా కలిగి వుండాలి.

అధికారం లేని అధ్యక్షుడు

కాంగ్రెసు ప్రెసిడెంటు వ్యక్తిగతంగా ఆచరణలో పెట్టించవచ్చునేగాని, శాసించలేడు అనడానికి మరో ఉదాహరణ వుంది. భారతదేశానికి ప్రధాన మంత్రి అంటే మెజారిటీ పార్టీ నాయకురాలనే కాదు, అంతకంటే ఎక్కువే! ఆమె లేక అతడు భారత దేశానికి నాయకురాలన్న విషయం మరచి పోకూడదు. ఇలాంటి విషయాలకిప్పుడు అంతగా గుర్తింపు లభించడం లేదు.

అధ్యక్షుడు గుమస్తా?

కాంగ్రెసులో ఒక వర్గం ప్రధాన మంత్రిని సమర్థిస్తున్నారు. ఈ పక్షంవారి దృష్టిలో కాంగ్రెస్ ప్రెసిడెంటు అంటే ఒక గుమాస్తా లేక ఒక 'రబ్బరు స్టాంపు'! భారత రాజ్యాంగంలోను కాంగ్రెసు చరిత్రలోను ఒక గొప్ప విషయం జరిగింది. ఒక కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చింది, అదే రాష్ట్రపతి ప్రభుత్వం తరపు పార్టీ. మరో పార్టీ వుంది, అది కాంగ్రెసు అధ్యక్షుని పార్టీ. రాష్ట్రపతిప్రభుత్వానికి వ్యతిరేకమైన పార్టీ! ఈ రెండు పార్టీలూ బలాబలాలు తేల్చుకుంటున్న సమయమిది. ఏది నిలుస్తుందో ఏది ఎగిపోతుందో వేచి చూడాల్సిందే.

ప్రతిపక్షం

కాంగ్రెసు ప్రతిపక్షంలో కనీసం యాభై మందికి మన్తరు వుంటున్నదన్నది ఖాయమే కావొచ్చు. అందులో నల్గురు మాజీ మంత్రులున్నారు. మొరార్జీ దేశాయ్, రామ్ సుభాగ్‌సింగ్ పూనాఛా, హాథీ గార్లు, మరో నల్గురు జూనియర్ మంత్రులు. (వీరిని ఇటీవలె ప్రధానమంత్రి తొలగించారు).

శ్రీమతి గాంధీ-కమ్యూనిస్టులూ

పార్టీ వున్న పరిస్థితి చూస్తుంటే ప్రభుత్వం ఇప్పుడు చిక్కుల్లో వుందని చెప్పొచ్చు. ఇప్పుడు పరిస్థితుల దృష్ట్యా, కమ్యూనిస్టుల సపోర్టు లేకుండా మేడమ్ గాంధి నిలబడ గల్గాలి. ఆలోచిస్తే కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే సపోర్టు స్వార్థపూరితంగాను, అనవసరమైన గొడవల్ని లేపేదిగాను కనిపిస్తున్నది.

లోక్‌సభ సభ్యత్వం

లోక్‌సభలో ఇప్పుడు 523 సభ్యులున్నారు. కాంగ్రెసు—286, స్వతంత్ర—42, జనసంఘ్—31, డి. యం. కె. —25, కమ్యూనిస్టు—24 మార్క్సిస్టు కమ్యూనిస్టు—19, యస్. యస్. పి. 17, పి. యస్. పి.— 17, బి. కె. డి—11 యునయిటెడ్ ఇండిపెండెంట్—23, సంబంధం

లకుండా—23, స్వతం—1, ఖాళీలు—4
మొత్తం వెరసి —523.

కమ్యూనిస్టు సిద్ధాంతాలు

డి. యమ్. కె. 25, బి. కె. డి. 11, తప్ప కుండా ప్రభుత్వాన్ని బలపరుస్తారు. ఇక్కడ రెండు విషయాలున్నాయి. శ్రీమతి గాంధికి పార్లమెంటు పార్టీలో మెజారిటీ వుంది. ఆపార్టీకి ఆమె మీద అభిమానం వుంది. మరికొందరు కమ్యూనిస్టుల బలం లేకుండానే ఆమె అధికారంలో వుండడానికి అవకాశం వుంది. అంచేత ఆమెకి కమ్యూనిస్టుల మద్దతు అవసరమే లేదు. అలాంటప్పుడు ఆమె విధానాలని కాని, ఆశయాలని కాని మార్చుకో వలసిన అవసరం ఏర్పడదు. అదే సమయంలో కమ్యూనిస్టులని పూర్తిగా విడిచిపెట్టనూ కూడదు, కలుపుకోనూ కూడదు. వాళ్ళని జాగ్రత్తగా ఒక కంట కనిపెట్టడమే మంచిది. ప్రీవీపర్సులని నిర్మూలించడం అర్బన్ ఆస్తులపై సీలింగులాంటి విషయాలని ప్రతిపక్ష కాంగ్రెసును ఎదుర్కొంటూ కమ్యూనిస్టులు ఎలా వ్యతిరేకించ కలరు? ఇదీ సమస్య!

ఎన్నికల వాతావరణం

మాడమ్ గాంధి ఆమె అనుచరులూ కలిసి రాజకీయ వ్యాఖ్యానాలిచ్చి త్వరలో రాబోయే ఎన్నికలకి మంగళహారతి పట్టేశారు. ఎన్నికలు అంటేనే డబ్బు, అసిధారవ్రతమూను. త్వరలో ఎన్నికలంటే మాడమ్‌గాంధి గారి బలం తగ్గిపోయిందన్న మాటే! ప్రతిపక్షం గురించి చెప్పనవసరం లేదు. ఎన్నికల గురించి ఆలోచించ కుండానే శ్రీమతి గాంధి పూర్తి అధికారాన్ని చేజిక్కించుకోవలసి వుంటుంది. ఈ లోగా అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాలు గనక జరిపితే అప్పుడు కొత్త కొత్త కమిటీలు ఏర్పడడం ఖాయం. అదే జరిగితే మళీ సాధారణ ఎన్నికలు తప్పవు.

పెండింగు బిల్లుల గతి?

పార్లమెంటు ఎదుట ఎన్నో సమస్యలున్నాయి. సుమారు ముప్ఫయ్యయిదు బిల్లులు పెండింగులో వున్నాయి. ఇవి గట్టున పడితే ప్రజలూ కొంత వరకూ ఒడ్డున పడతారు. కాని, పదవులకోసం పెనగులాటలో ఈ ముఖ్యవిషయాలని పట్టించు కునే నాధుడెవరు? కొన్ని బిల్లులు 1967 నుంచీ మార్గం లేకుండా మగ్గిపోతున్నాయి. వాటి విడుదల గురించే ఆలోచించే వారు లేరు. అందరూ బిజీ. ప్రజలకోసం కాదు, తమకోసం, తమ అధికారం కోసం. ●



గురునానక్ అయిదవ శత జయంతి

ఇది గురునానక్ అయిదవ శతజయంతి ఉత్సవ సంవత్సరం. భారత దేశంలో పుట్టిన మరికొందరు మత ప్రచారకుల వలెనే గురునానక్ కూడా సంఘ సంస్కరణనే తన ప్రథమ కర్తవ్యంగా భావించి తన కొత్త మతం ద్వారా సర్వమత సమ్మైక్యతని సాధించటానికి ప్రయత్నించాడు. సిక్కు మతంలో అందరు మానవులూ సమానులే. సత్ప్రవర్తన ఒక్కదానికే నానక్ ప్రాధాన్యం ఇచ్చాడు. దీనికోసం కొన్ని నియమాలని ఏర్పరచాడు. ఆయన బోధించిన విలువలు మానవజాతికి అన్ని కాలాలకీ వర్తించే విలువలు. అందువల్లనే ద్వేషాలవల్లా, మూఢ నమ్మకాల వల్లా విసిగిపోయిన ఎందరో మనుష్యులు సిక్కు మతాన్ని స్వీకరించారు. గురునానక్ కొన్ని విదేశాలనేకాక దక్షిణ భారత ప్రాంతాలని కూడా పర్యటించారనే సంప్రదాయం ఉంది. అయితే సిక్కు మతానికి ఈ ప్రాంతంలో అంతగా ఆదరణ లభించినట్లు కనిపించదు. హైందవ, మహమ్మదీయ మతాలమధ్య స్నేహభావాలని నెలకొల్పటానికి ఏర్పడిన సిక్కు మతం క్రమంగా మహమ్మదీయ మతానికి తీవ్ర శత్రువుగా మారిపోవటం చరిత్రలోని వైచిత్రాలలో ఒకటి; భాషని నెపంగా పెట్టుకుని భారతదేశంలో సిక్కు రాష్ట్రం ఒకటి 20 వ శతాబ్దంలో ఏర్పడటం మరొకటి!

—ఒక విలేఖరి

చూడండి, మీకే తెలుస్తుంది...

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్!





ఫలితములను చూడండి. బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్లు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

దానికయ్యే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు ఒక్కసారికి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.

® టినోపాల్ జె. ఆర్. గైగీ ఎస్.ఎ. బాసెల్
స్విట్జర్లెండ్‌వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

సుహృద్ గైగీ లిమిటెడ్, పి.ఒ. బాక్సు 11050, బొంబాయి 20 బి.ఆర్.

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

చావుదెబ్బ

కుస్తీగాక, అలాటిదే మరో వినోదమైన ఆట ఒకటుంది. దాన్ని ఇంగ్లీషులో ముద్దుగా బాక్సింగ్ అంటారు. మనం గుద్దులాటగా భావించవచ్చు. ఈ ఆటలో ప్రఖ్యాతిగాంచిన అరుణ్ తావేడే అనే ఆయనకు టి. నాయక్ అనే ఆయనకూ 14వ తేదీ సాయంత్రం బొంబాయిలో పోటీ జరిగిందట. ఈ పోటీలో టి. నాయక్ యిచ్చిన గుద్దుతో క్రిందపడి, స్పృహకోల్పోయిన అరుణ్ తావేడేను ఆసుపత్రిలో చేర్చారట. అయితే ఆయన అదే స్థితిలో వుండి, స్పృహ రాకుండానే చనిపోయారట.

రైల్లోనించి మందుగుండు సామగ్రి అపహరణ

కెన్నమారు ప్రాంతంలో ఒక ప్రాజెక్టు కట్టడానికి కొండబద్దలు కొట్టే మందుగుండు సామాను రైలులో బెలిచిరి స్టేషనుకు వచ్చిందట. అయితే ఆ సామగ్రిలో 275 కిలోల వరకు తక్కువ వుందట. భోగితాళం ఎవరో బద్దలుకొట్టినట్టు అనుమానం కూడా వుందట. ఈ విషయంలో పోలీసులు ఆరాలు తీసి, ఈ మందుగుండు సామగ్రి సుమారు హైదరాబాదు ప్రాంతంలో తస్కరింపబడి వుండాలని అనుమానిస్తున్నారట— హయ్యో బాబోయ్!

* * *

ఢిల్లీలోని తీన్‌మూర్తి భవనం ప్రాంతం రోడ్డుమీద పరుగిడుతున్న రెండు అంతస్తుల బస్సులోంచి పట్టుతప్పి 14 ఏళ్ళ దేవ్‌సింగ్ అనే కుర్రాడు జారిపడి చనిపోయాడట. అయితే అతను పడ్డాన్ని గమనించని బస్సు తన గమ్యం వెతుక్కుంటూ వెళ్ళిపోయిందట. క్రిందపడి, గాయపడిన సింగ్‌ని ఆసుపత్రిలో చేర్చాక, చనిపోయాడట. [illegible]— [illegible]!



చీటి పాటలో తగాదా

నెలనెల ఆదాయంలో కొంత డబ్బు చీటీగట్టి అవసరం వచ్చినప్పుడు పాటపాడి డబ్బు చేసుకోడం సంపాదించే వ్యక్తులలో చాలామంది యీ రోజుల్లో చేస్తున్నారు. ఈచీటిపాటలో వచ్చిన తగాదా తీరక, పాటకువచ్చిన వాళ్ళంతా ఒకళ్ళనొకళ్ళు తిట్టుకుంటూ, వీధినపడి, అంతతో ఆగక, తన్నుకున్నారట. ఈ కార్మికుల తగాదా బెంగుళూరు శ్రీరామపురంలో తన్నులాటలో ఒక వ్యక్తి చనిపోయాడటకూడా. ఈ 16 సాయంత్రం జరిగింది— మనీ. . . . మేక్స్ మెనీథింగ్స్!

తెలుసుకో కూడని రహస్యాలు?

కళ్ళత్తూరు గ్రామాధికారి తంగవేల్ ఒడయార్ దగ్గర 22 ఏళ్ళ మాణిక్యం అనే ఒక వ్యక్తి పని చేస్తున్నాడట. అయితే మాణిక్యానికి తనకు సంబంధించిన రహస్యాలన్నీ తెలిసిపోయాయని భయపడిన ఒడయార్ తన తమ్ముడు కణ్ణన్ సహాయంతోను మరో ముగ్గురి సహాయంతోను, నిద్రపోతున్న మాణిక్యాన్ని చంపించాడట. మాణిక్యాన్ని మెడదగ్గర నరికి, అతని శవాన్ని నూతిలో పారేశారట వారు— ఇంతకీ ఆ యన రహస్యాలేమిటో!

* * *

పరుగిడుతున్న హౌరా రైలును సూళ్ళూరుపేట ప్రాంతంలో ఒక బ్రిడ్జిమీద ఏ అయిదుగురు ఎక్కారట. అయితేవారు ఎక్కినపెట్టె రిజర్వు దళానికి చెందినది అవడం వల్ల ఆ దళంవారు వాడిని లోపలకు రానివ్వక, పోట్లాడారట. ఈ గొడవలో పట్టుతప్పి ఐదుగురిలో నలుగురు క్రింద నీటిలోపడి [బ్రిడ్జిమీద రైలుపోతున్నప్పుడు] చనిపోయారట. కళ్యాణ్ అనే అతను మాత్రం పడలేదట. అతన్ని పోలీసులు పట్టుకున్నారట.

* * *

ఒక గుర్రపుబండివాడూ ఆతని భార్యా నిత్యం కొట్లాడుకోడం చూసి [నూతన దంపతులట వారు] గంగారావ్ అనే మరో గుర్రంబండి ఆతను ఆమెను తనతో వచ్చేయమన్నాడట. భర్తను వదలి రావడానికామె యిష్టపడక, అతని కోర్కెను నిరాకరించేసరికి [illegible]. కే. . . [illegible]

[illegible]

ప్రమాదానికి కారణమైన మూర్ఛరోగం


వల్లువంపాకం అనే వూళ్ళో కాసియమ్మ అనే ఆమె ఏటిఒడ్డున గడ్డి కోసుకుంటున్నదల్లా మూర్ఛ వచ్చి, ఏటిలోపడి చనిపోయిందట. ఆమెకు మూర్ఛ రోగం వుందట పాపం.

మద్యపానం - ఆవేశం - హత్య

మస్తుగా తాగి, సీసా వూపుకుంటూ 28 ఏళ్ళ పొన్నయ్య అనే అతను తన పెదనాన్న గారింటికి వెళ్ళాడట. "ఛీ దుర్మార్గుడా! తాగి. . . ." అని 70 ఏళ్ళ వృద్ధుడు ఆతని పెదనాన్న తిట్టేసరికి కోపం వచ్చి ఆ వృద్ధుడి తలమీద చేతిలో వున్న సీసాతో శక్తికొద్దీ బాదాడట. చావు బ్రతుకులమధ్య ఆసుపత్రిలో చేర్పాక, ఆయన చనిపోయాడట.


గౌరమ్మ ఊరేగింపులో ఘర్షణ

గౌరమ్మ వూరేగింపు ఏ దారిన వెళ్ళాలి అనే విషయం మీద ఏకాభిప్రాయానికి రాని ఒక గ్రామవాసులు రెండు కక్షలుగా విడి పోట్లాడుకున్నారట. ఈ ఆటలో ఈటెలూ, బరిసెలూ, కత్తులేగాక తుపాకులు కూడా వాడారుట. తుపాకిదెబ్బకు ఇద్దరు చనిపోయారట. క్షతగాత్రులయిన వారి సంఖ్య పదమూడు అని తేలింది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రొద్దుటూరు తాలూకాలో ఒక గ్రామంలో జరిగిందట.



శాస్త్రానికి అందని అదృష్ట శాస్త్రం!

ప్రపంచ జనాభా లెక్కలవారు క్షణక్షణానికి పెరిగిపోతున్న జనాభాను చూసి గుండె బాదుకుంటూనే వున్నారు. అయితే వారి గుండె ఝల్లుమనే లాటి వార్తలు టీవలి తెగ వస్తున్నాయి. 'నీకు పిల్లలు పుట్టరు. వుయార్ వెరీ సారీ' అని ఒక ఆమెకు డాక్టర్లు చెప్పారట. గొడ్రాలినా నేను అని బాధపడిన ఆమె ఇటీవల ఒకే కాన్పులో అయిదుగుర్ని ప్రసవించిందట. మాతా శిశువులు క్షేమంగానే వున్నారట. గొడ్రాలివి అని సవాలు చేసిన వైద్యశాస్త్రాన్ని యీమె యీవిధంగా వేళాకోళం చేసి, ఏ శాస్త్రానికీ అందనిది అదృష్టశాస్త్రం అని నిరూపించిందట. ఇది లండన్‌లో జరిగింది.



మనిషి రక్తంలో తిండి పదార్థం!

మనిషి రక్తం కూడా తినడానికి పనికి వస్తుందనీ ఆ రక్తాన్ని ఒక రకమైన విధానంతో తిండి పదార్థం క్రింద తినొచ్చనీ, సమర్థులైన మరికొందరు ప్రయోగాలు ద్వారా రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో తయారు చేశారనీ, అయితే అది ఆనాటి ఆహారశాఖ మంత్రి లార్డ్ ఫ్రాంక్లిన్ పొసగనివ్వలేదని, డాక్టర్ ఫ్రాన్సెస్ పైక్ లండన్‌లో తెలియచేశారట. రక్తం తక్కువైనప్పుడు తోటి మానవుని రక్తం తను తీసుకోవటానికి యీనాటి మానవుడు ఒప్పుకుంటూనే వున్నాడనీ, నాళాలనుండి నాళాలలోకి నెత్తురు వెళ్ళతూనే వుంటుందనీ, ఎటొచ్చీ యీ క్రియలో నోరు మాత్రం ఎంగిలి అవలేదని, యిది కూడా ఒక రకమైన 'నెత్తురు త్రాగడం' కాదా అని ఆయన అన్నారట. ●

రచయితలకి మనవి

ప్రచురణకి స్వీకరింపబడని తమ రచనలు తిప్పి పంపగోరే వారు ప్రాత ప్రతులతో పాటు తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామా కల కవర్లు పంపాలి. స్టాంపులు మాత్రం పంపిన రచనలు తిప్పిపంపటం సాధ్యం కాదు కనుక రచయితలు పై నిబంధనని గమనించ ప్రార్థన. (విడిగా స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా కవరు పంపించినప్పటికీ రచనలు తిప్పి పంపటానికి వీలు కాదు.)

సం॥

ఏం చేస్తావు!

కె. రామలక్ష్మి



నా చిన్నతనంలో 'రోజుకో కొత్త విషయం నేర్చుకో' అని మా వీధిబడి పంతులమ్మగారు చెప్పింది. అది ఈ నాటికీ జ్ఞాపకం వస్తూనే ఉంటుంది నాకు. ఉద్యోగం చేస్తూ సంసారం దిద్దుకోవడం కష్టం అని నే రాస్తే దానికి వచ్చిన సమాధానాలు— చూసి— మళ్ళీ కొత్త విషయం ఒకటి నేర్చుకున్నాననిపించింది. పెళ్ళి చేసుకుని హాయిగా స్వేచ్ఛగా స్వాతంత్ర్యాన్నీ—వివాహం కోసం వదులుకున్నవారు వేలకు వేలుంటారు. పిల్లలని పెంచడం కోసం, ఇల్లు చూసుకోవడంకోసం స్వేచ్ఛగా స్వాతంత్రన్ని ఒదులుకోవాలా. అది పరిపూర్ణ సంతృప్తి నివ్వదు అని మొండిగా వాదించేవాళ్లూ ఉన్నారు. కాని...తరువాత? ఆదే ప్రశ్న తలెత్తింది ఓ స్నేహితురాలి ఉత్తరం చూస్తే. తన



చుట్టూ తన స్నేహితులు యిల్లు చక్క దిద్దుకుంటూ, డబ్బు సంపాదించు కుంటూంటే యింతచదువూ చదివి నేనేం చేస్తున్నాను? వంటచేస్తూ ఇల్లు సర్దుతూ భర్తని యిద్దరు పిల్లలనీ దిద్దుకుంటూ కాలక్షేపం చేస్తున్నాను! ఎందుకో నేనేం ప్రముఖురాలిని కాలేకపోయాను! నిజానికిలాంటి ఉత్తరం చూస్తే జాలివేస్తుంది— అయ్యో ఎందుకింత విలువలేదని వాపోతుందని. ఇంటికి కేంద్రం అవడం తప్పుకాదే, కుటుంబానికి కావలసిన శాంతి సౌఖ్యాలకు మూలస్తంభం కావడం తప్పు కాదు; సిగ్గుపడవలసిన విషయం కాదు.

పనిచేస్తున్నా చేయికపోయినా ఒక స్త్రీగా ఆడది తన పిల్లలకు యివ్వకల్గిన అమూల్యమైన కానుక ఏమిటి?...

ఆరోగ్యం క్రమశిక్షణా అవసరాలకూ మించినదది—అందరిచేతా తనవునికి అవసరం అనిపించుకోవడం. తను లేకపోతే గడవదేమోనన్న నమ్మిక పెంచుకోవడం.

కాని ఇలాగే ఇల్లే కేంద్రంగావున్న తల్లి వల్ల కొన్ని డేంజర్లు ఉన్నాయి. బయట ప్రపంచంతో టచ్‌లేని తల్లి మరీ స్వార్థపరు రాలిగా యింట్లోవారిని తన అజమాయిషీలో కట్టిపడేయాలని అనుకోవడానికి అవకాశాలు ఉంటాయి. తనకు తెలియకుండానే తన కొడుకుని తను కోరుకున్నట్టు రూపొందిస్తుంది కాని అతనెలాంటి వాడవాలన్న దూరదృష్టి లోపిస్తుంది. భర్తలో తనకి నచ్చని విషయాలను కొడుకులో తలెత్తకుండా చూడాలని తాపత్రయ పడుతుంది. దానిఫలితం— ప్రపంచానికి తగిన పౌరునిగా తయారవవలసిన కొడుకు కాస్తా ఇల్లో నారాయణగా తయారవుతాడు! ఫలితం మనం ఊహించవచ్చును కదా. ఇలాంటివి ఇంటిపట్టున ఉండే తల్లి ఆలోచనకు తట్టనే తట్టవు. జీవితాన్ని పూర్తిగా పిల్లలకోసం త్యాగం చేసి పెంచాననుకున్న తల్లి ఆ పిల్లలు పెద్ద వాళ్ళయాక విస్పృహ చెందుతుంది. తన ఉనికికి అవసరం తీరిపోయిందన్నంత నిరాశ ఆవరిస్తుందామెని. ఇటువంటి విషయాలను గురించి ఆలోచించకల స్త్రీ యింటిపట్టున ఉన్నా తప్పు లేదు.

చదివినంత మాత్రాన ప్రతి స్త్రీ ఉద్యోగం చేసి తీరాలనీ లేకుంటే అది నామోషి అనీ అనుకోవడంలో అర్థం లేదు. చదువు ఒక్క ఉద్యోగంకోసమే కాదు జీవితాన్ని చక్కదిద్దుకుందుకు కూడా కావాలి.


నా కెప్పుడేనా చదువంతా బూడిదలో పోసిన పన్నీరు చేశానన్న నిరాశ ఆవహించి



నప్పుడు మామయ్యని అడుగుతూ ఉంటాను నన్నెందుకు చదవనిచ్చావని. 'ఏం ఎవరేనా మిరేం చేస్తున్నారని అడిగారా ఏం?' అంటాడు మామయ్య నవ్వుతూ. నిజమే ఎవరేనా అలాంటి ప్రశ్నలు ఈ రోజుల్లో వేసినప్పుడు ఏం చెప్పాలి? అన్నది సమస్యే.

'ఏం చెప్పాలి?' మామయ్యా ఉట్టినే యింట్లో ఉన్నానని చెప్పాలా?' అంటాను.

'పోనీ ఇల్లు చూసుకోవడమే నా ఉద్యోగం అని చెప్పకూడదా?' అంటాడు—మీ అత్తయ్య నడుగు ఏం చెప్తుందో — అని సలహా ఇస్తాడు. నువ్వేం చేస్తున్నావత్తయ్యా అంటే— ఇల్లు చూసుకుందుకే సరిపోదు కాలం— ఇంకేం చెయ్యకలను పాపా! అంటుంది సంతృప్తిగా. ఆ ధైర్యం మా అదునిక వనితలకి రావడంలేదేం ఖర్మ! ●



అవీ - ఇవీ . . .

"విచిత్ర చరిత్ర కలిగిన ఆంధ్రసచిత్రవారపత్రిక ద్వారా అనేక మంది ఉత్తమ రచయితలు వెలుగులోకి వచ్చారని" ప్రముఖ రచయిత, కథకుడు, నాటకకర్త, విమర్శకుడు శ్రీ ఎడియాల చంద్రశేఖరరావు నవంబరు 19న జరిగిన సాహిత్యసభకు అధ్యక్షత వహించి చేసిన ప్రసంగంలో అన్నారు.

కృష్ణాజిల్లా కేంద్ర గ్రంథాలయంలో (బందరు) —"బహుమతి కథలు—సమీక్ష" అనే విషయంపై రచయితలు, రచయిత్రులు ప్రసంగాలు చేశారు.

అధ్యక్షత వహించిన శ్రీ ఎడియాల చంద్రశేఖరరావు తమ ప్రసంగంలో గ్రంథాలయోద్యమం, గ్రంథచౌర్యం గురించి కొన్ని సూచనలు కూడా చేశారు.

"సమీక్షకులు కథల హృదయాలను, రచయిత హృదయాలలో ప్రవేశించి రచయిత భావాలను, రచనల భావాలను అవగాహన చేసుకుని మాత్రమే సమీక్షించాలి."

'దొంగతనాలకు, అవినీతి పనులకు శిక్షించే చట్టం వున్నట్టే, గ్రంథచౌర్యమునకు కూడా ప్రభుత్వం ఒక చట్టం తేవాలని' కోరారు.

శ్రీ జి సత్యనారాయణమూర్తి (గిరిశ) ప్రసంగిస్తూ ఆంధ్రపత్రిక, వార)లో బహుమతి పొందిన మూడుకథలను సమీక్షించారు. అబద్ధంగా పాత్ర లను సృష్టించి పాఠకుల దృష్టిలో నిజంకన్నా ఎక్కువగా ఆ పాత్రలు కదిలాయని అన్నారు.

శ్రీ కె రామారావు ప్రసంగిస్తూ 'ఆంధ్ర సంస్కృతి, జాతీయత, శీలం, ఆదర్శాలుగల పాత్రలు ఎప్పుడూ సజీవంగానే వుంటాయని, ఆ విధమైన పాత్రలను సృష్టించిన రచయితలు కూడా చిరకాలం మనగలుగుతారని, కథలపేరుతో యిష్టం వచ్చినట్లు రచనలు సాగించి పత్రికలకు పంపి వారినుండి తిర స్కారం పొంది నిరాశ, నిస్పృహలతో పడిపోతున్న రచయితలు కొన్ని ఎక్కువ సంఖ్యలో వున్నారు 'ఆంధ్ర (వార) పత్రికలో' రచనలు ప్రచురింపబడితేనే ఆ రచయిత 'అర్హత' అర్థం అవుతుంది"

"ఏదో నాలుగు పేజీలు కథ వ్రాసి వేల రూపాయలు బహుమతి పొందడం వల్ల, తనకు బహుమతి పొందిన రచయితల పట్ల ఈర్ష్యగా వున్నదని చమత్కరించారు."

శ్రీయుతులు ఎం వి వి ప్రసాదరావు (విజయమూర్తి), స్వర్ణరాజు హనుమంతరావు, కువ్వారి వాకొండ సరస్వతీరావు, శ్రీమతి అక్కల సరస్వతీబాయి రావులు తమ ప్రసంగాలలో "ఆంధ్ర సచిత్రవారపత్రిక పోటీకథలను సవిస్తరంగా సమీక్షలు జరిపి బందరు రచయితలు ప్రతి పోటీలోనూ బహుమతులు అందుకునేందుకు కృషి చేయాల"ని విజ్ఞప్తి చేశారు.

సభాప్రారంభములో లైబ్రేరియన్ శ్రీ డి దేవదాసు స్వాగతం చెప్పగా, సభాంతమున గ్రంథాలయ కార్యదర్శి శ్రీ వేములపల్లి చంద్రశేఖరరావు వందన సమర్పణ చేశారు.

—పిడుగు రామలింగయ్య

* * *

హైదరాబాదులోని ఆంధ్ర బాలానంద సంఘం సభ్యులు "ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఫేర్" సందర్భంగా నవంబరు 3 వ తేదిన ఢిల్లీ వచ్చారు.

స్థానిక దక్షిణభారత నటీనట సమాఖ్య, ఆధ్వర్యం క్రింద ఆంధ్ర బాలానంద సంఘ సభ్యులు నవంబరు 8 వ తేదీన సప్రూ హౌస్‌లో సాంస్కృతిక వినోద కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

నాటి కార్యక్రమం "పూజానృత్యం"తో ప్రారంభమైంది. "ఈగా—పాలీసు", "వెంకమ్మ పెళ్ళి"



చంద్రుని పై 'తుఫాన్ సముద్రం' ప్రాంతంలో మానవుడు దిగడానికి రూపొందించిన అపోలో—12 కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అమెరికన్ వ్యోమగాములు శ్రీయుతులు అలన్ బీన్, చార్లెస్ కాన్‌రాడ్, రిచర్డ్ గోర్డన్.

లిట్‌క్విజ్ నెం 59 – 18 క్లూలు

1. ప్రతి సఫలత / ఆందోళన యొక్క మూలమందు అధికార ఆకాంక్ష యున్నది.

2. పురుషుడు మరియు స్త్రీ మూలసిద్ధాంతానుగుణ్యంగా సమానము/సద్గుణశీలురు.

3. ఎవరైనా స్వయంగా ఒంటరిపాటుగా/కోపిష్టిగా వుండయత్నింతురో, వారు అది ఎంత కష్టసాధ్యమో తామే గుర్తింతురు.

4. నిస్సంశయంగా, విరక్తి ఆసక్తి/సంతోషం నుండియే ఉద్భవించుతుంది.

5. ఆసక్తులు/భావనలు జీవనానికి ఉత్సాహమును కలిగిస్తాయి.

6. ఆనందం ఒక ధారణ/విజయప్రాప్తి దేవతల యొక్క ఉపహారం కాదు.

7. సంరక్షణ/గురుత్వాకర్షణ కేవలం భౌతిక మూల సిద్ధాంతం కాదు, అది జీవనం యొక్క మూల సిద్ధాంతం అయివున్నదికూడా.

8. మానవుడు ఎన్ని విజ్ఞానములను మరియు ఉత్పాదనా సాధనలను సృష్టించాడో అన్ని మూఢ విశ్వాసములను మరియు విధ్వంస/దమనకారి సంగటనలను సృష్టించాడు.

9. అధిక సంఖ్యాకంగా పెద్దవారైన జనులు వలెనే పిల్లలు కూడ భక్తి/కర్తవ్యం యొక్క ఉచ్చ సూక్ష్మ భావములతో అత్యంత ప్రభావితులు గారు.

10. గత శతాబ్దాంతమున ప్రారంభమైనట్టి మతభేదములు / అవకతవకలు యుతమైన శకమందు నివసించుట మన తరము యొక్క అభాగ్యమే.

11. అలవాటు యొక్క స్వభావం పిడివాదకారి/శక్తిశాలియైనది.

12. అహం/పాపం తీక్షణం, పెద్ద ధ్వని గలది మరియు అధికారయుత ప్రవర్తనగలది.

13. మన వికాసం, బుద్ధి మరియు భావనాత్మక/పారివారిక వ్యవహారం యొక్క కలిసి—మెలిసి యున్న వికాసమై యున్నది.

14. భూతలమందు మనుష్యుడు గొప్ప విధ్వంసకుడే కాదు. కాని అత్యంత గొప్ప ఉపయోగకర్త/అన్వేషకుడు కూడ అయివున్నాడు అని తోచుచున్నది.

15. యువక పెంపు/ఆశ నిలిచి పోయినప్పుడు బాధ ఆరంభమవుతూ వుంటుంది.

16. ప్రతి శకమున్ను, సమయ ధారణి వల్ల నిర్ణయింపబడిన మనోవాంఛలతోపాటు తన వారసత్వం/ఇతిహాసం యొక్క నూతన గతిని అధ్యాపన చేస్తూంటుంది అనేది సుపరిచిత సిద్ధాంతం.

17. ఈ నాటి వెర్రి/భౌతిక కాలంలో జీవించడం ఏమీ అల్పకార్యం కాదు.

18. చిహ్నములు మరియు భావములతో వ్యవహరించే శక్తిగల వ్యక్తులుమాత్రమే స్వతంత్రులు, ప్రగతిశాలురు / వివేకశాలురు లేక సృజనశీలురు అయివుండగలరు.

No. 59: 18 CLUES

(1) There is ambition for power at the bottom of every **Achievement /Movement.**

(2) Man and woman are basically **Alike /Amiable.**

(3) Anyone who tries to be **Alone / Angry** with himself will discover how difficult it is.

(4) Undoubtedly, detachment originates in **Attachment / Contentment.**

(5) **Attachments / Sentiments** supply warmth to life.

(6) Happiness is a **Concept / Conquest,** not a gift of the gods.

(7) **Conservation / Gravitation** is not merely the basic principle of physics; it is also a basic principle of life.

(8) Man made the superstitions and the institutions of **Destruction / Oppression** as much as he made the sciences and the instruments of production.

(9) Children, like most grown-up people, are not greatly influenced by high-minded abstract ideas of **Devotion / Duty.**

(10) It is the misfortune of our generation to be living in an age of **Dissensions / Distortions** which started towards the end of the last century.

(11) Habit has a **Dogmatic / Dynamic** nature.

(12) **Ego / Evil** is blatant, loud-mouthed and domineering.

(13) Our evolution has been the interlocked evolution of intelligence and **Emotional / Racial** behaviour.

(14) Man it seems is not only the greatest destroyer but the greatest **Exploiter / Explorer** on the earth.

(15) When youth stops **Growing / Hoping, we have the beginning** of trouble.

(16) It is a familiar doctrine that each age studies its **Heritage / History** anew with interests determined by the spirit of the time.

(17) Living in the **Mad / Mundane** present is itself no mean task.

(18) Only individual with the power of dealing with symbole and ideas can be free, **Radical / Rational** or creative.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

*** లిట్‌క్విజ్ వీక్లీ ఉచితకాపీని అడిగి తీసికోండి.**

నృత్యనాటికలు, కుమారి సి. పి. కామేశ్వరి దర్శకత్వాన క్రింద "చీకటిలో వెలుగు", రేడియో అన్నయ్య రేడియో అక్కయ్యల దర్శకత్వంలో "పుత్తడి బొమ్మ పూర్ణమ్మ" సంగీత నాటికలు, కుమారి ఎం. వరలక్ష్మి చెప్పిన "ఢిల్లీ సోది", "చెంచు" జానపద బృంద నాట్యం, "పట్నం దరి" హాస్య నాటిక ప్రదర్శించారు.

వ్యాస రచన పోటీ

నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడమీ నెఫ్కా) వారు "మనుషులు మారాలి" చిత్రంపై వ్యాస రచన పోటీని నిర్వహిస్తున్నారు. చిత్రం ఎందుకు నచ్చిందీ వివరిస్తూ రాసిన వ్యాసాలని నవంబరు 30 లోగా కార్యదర్శి, నెఫ్కా, నెల్లూరుకి పంపాలి ఉత్తమంగా ఎన్నిక చేసిన మొదటి మూడు వ్యాసాలకీ బహుమతులు యివ్వబడుతాయి. డిసెంబరు మొదటి వారంలో 'మనుషులు—మారాలి' చిత్రం నటీనటులు సాంకేతిక బృందానికి నెల్లూరులో సన్మానం చేయుడానికి కమిటీవారు ఏర్పాట్లు చేస్తున్నారు.

* * *

'నెఫ్కా' అధ్వర్యంలో మార్చి 1970 లో మదరాసులో నాటక, నాటిక, ఏకపాత్రాభినయం, బహుపాత్రాభినయం పోటీలు నిర్వహింపబడుతాయి. ప్రవాసాంధ్రులు కూడా వీటిలో పాల్గొనవచ్చు. దరఖాస్తు ఫారాలు జనవరి 31 వ తేదీలోగా పంపాలి. వివరాలకి కార్యదర్శి, నెఫ్కా నాటక కళాపరిషత్, నెల్లూరుకి రాయాలి.

వీణా వాద్యం

"బొంబాయి ఆంధ్ర మహాసభవారి ఆధ్వర్యమున జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల పరంపరలో సభవారి ప్రాంగణమందు నవంబరు 14, 1969న వైణిక శిఖామణి శ్రీ ఈమని శంకరశాస్త్రి గారి వీణావాద్య కచేరి జరిగినది. ప్రఖ్యాతి గాంచిన, శ్రీ పాల్‌ఘాట్ మణిఅయ్యర్ గారి మృదంగ వాద్య మేళవింపుతో శ్రీ శంకరశాస్త్రిగారి కర్ణాట శాస్త్రీయ వీణావాదనము సంగీత రసికుల హృదయములను చూరగొన్నది. దేవగాన వాద్యమైన వీణపై, సూరదాసు భజన, ఆంధ్రదేశ జానపద గేయములు పాశ్చాత్య సంగీతమునే గాక, వేదమును గూడ పలికించిన శ్రీ శంకరశాస్త్రిగారి బహుముఖ ప్రజ్ఞ, సభికుల నాశ్చర్య చకితులను చేసినది."

వి వా హం

క్రైటీరియన్ పబ్లిసిటీసంస్థ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కె జి. లక్ష్మీనారాయణన్ [రవి] గారి కుమార్తె చి. సౌ. ప్రేమకి శ్రీ కె. వేణుగోపాల్ గారి కుమారుడు చి ని. కృష్ణమూర్తికి అక్టోబర్ 29వ తేదీ ఉదయం మదరాసులోని 'హేమమాలిని' కళ్యాణమండపంలో వైభవంగా వివాహం జరిగింది. పలువురు ప్రముఖులు వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులని ఆశీర్వదించారు.



సినిమా సైకాలజీ

ముదిగొండ వీరభద్రయ్య

ఆ వూరు చిన్నదే. ఐనా ఆ ఊర్లో సాంస్కృతిక కార్యక్రమాలూ, ఉత్సవాలూ నెలకో రెండయినా జరుగుతుంటవి ఆ వూరి ఐశ్వర్యవంతుడు నాగభూషణం గారు ఏ కార్యక్రమంలో పాల్గొంటారో ఆ కార్యక్రమం విజయవంతమయినట్లే. నాగభషణంగారికి బోల్డుమంది అనుయాయులు. వారి ఉపన్యాసంలోనూ, ఉపన్యాసానంతరమున్నూ సముద్ర ఘోష లాగా చప్పట్లు వినబడుతుంటవి. ఇంతెందుకు ఆ వూర్లో ఒక చలనచిత్ర శతదినోత్సవంలో పాల్గొనడానికి వచ్చిన సినీ తారలకన్నా ముందే నాగభూషణం గారే మాట్లాడాలని సభికుల్లో కొందరు గట్టిగా కోరడంతో చివరకి కార్యనిర్వాహకులు అలాంటి ఏర్పాటు చేయాల్సి వచ్చింది! ఆయనకి ఆ వూర్లో సినిమా తారలకన్నా ఎక్కువ కీర్తి ప్రతిష్ఠ లున్నవనడానికీ విషయం చెప్పాల్సి వచ్చింది.

ఇంతటి ప్రశంసకి పాత్రుడైన నాగభూషణం వయస్సు ఏ యాభయ్యో అరవయ్యో వుంటుందనుకొంటే మీ అంచనా పొరపాటే! అతని వయస్సు ముప్ఫయి అయిదేళ్లు దాటవు. అతను ఇంట్లో రోజా పట్టుపంచె కట్టుకొని మొఖాన కుంకుమ బొట్టు పెట్టుకొని లక్ష్మీదేవి పటాలకి పూజ చేస్తాడు. పటాలకని ఎందుకంటున్నానంటే అతనికి నాలుగు రైస్ మిల్లులూ, ఒక్క బట్టలమిల్లూ, ఒక సిగరెట్ల ఫ్యాక్టరీ, ఒక పెట్రోలు కంపెనీ ఏజెన్సీ వున్నవి—ఇవన్నీ వెరసి ఏడు సంస్థలు కాబట్టి ఏడు లక్ష్మీదేవి పటాల్ని (వ్యాకరణం తప్పు కదూ—దయ చేసి క్షమించండి) తనింట్లో పూజా మందిరంలో వేలాడదీసి—(ఉరికంబానికి కాదు సుమా...) మేకులకి—భక్తితో రోజూ పూజ చేస్తాడు నాగభూషణం.

నాగభూషణం లక్షాధికారి. కాని నిజానికి నాకీ లక్షాధికారి అన్నపదంతో కల్గాల్సిన సంతృప్తి కలగడం లేదు. ఐనా లక్షాధికారి అంటే నాగభూషణం కోటీశ్వరుడు కాదని ఎక్కడా అర్థంలేదు! కోట్లని కూడా లక్షల లెక్కల్లో వ్రాయ వచ్చును. మాటొక్క లక్ష అంటే కోటి పైననే కదా అర్థం! నాగభూషణం కూడా నిజానికి అలాంటి లక్షాధికారే! కాని వెధవది ఇంగ్లీషువాడు ఈ దేశాన్ని ఏలినప్పటినుంచీ కోట్లకి అర్థం మారిపోయింది. కాబట్టే నేను నాగభూషణాన్ని కోటీశ్వరుడనడం లేదు. చెప్ప వచ్చిం దేమిటంటే నాగభూషణాన్ని లక్షాధికారి అంటే ఏదో మూరు లక్షలలోపునే అని ఊహించేరు! అలా కాదని చెప్పడానికే ఇదంతా వ్రాస్తున్నాను... ఆ మధ్యలో బేంకుకి నాగభూషణం పంపిన నూరు రూపాయల నోట్ల కట్ట వకటి ఇంటికి తిరిగి వచ్చి చాలా గొడవచేసిందని వినికిడి! ఇది ఒట్టి వినికిడే సుమండీ! అవతలి వూర్లో వారికికేమీ తెలియవు.

నాగభూషణానికి భార్య లేదు. ఆమె చచ్చిపోయింది. ఆమెపై అతని ప్రేమకి చిహ్నంగా అతని పడకగదిలో ఆమె ఫోటో వకటి వ్రేలాడదీసి వుంటుంది. దాని ముందర జీరోవాట్ బల్బు ఒకటి ఎప్పటికీ వెలుగుతుంటుంది (నిత్యదీపారాధన???!)

అవేళ దేవతాపూజ చేసి డ్రెస్ చేసికొని డ్రాయింగ్ రూమ్‌లోకి రాగానే నాగభూషణాన్ని చూసి ఓ ఇద్దరు వ్యక్తులు లేచి నుంచొని వచ్చీ రాని తెలుగులో తమ నమస్కారాల్ని చెప్పారు.

'ఎవరు మీరు? ఏం పనిమీద వచ్చారు?' ఎంతో ప్రసన్నంగా అడిగాడు

నాగభూషణం.

'మేం సర్కస్ కంపెనీ వాళ్లం. మీ వూళ్లో ఈ వచ్చే సన్‌డేనుంచి సర్కస్ ఆడిస్తున్నాం. ఇనాగ్యురల్ ఫంక్షన్‌కి మీరు ప్రెసిడెంట్‌గా వుండాలని కోరడానికి వచ్చాం సార్!'

'ఓ యస్!' అన్నాడు నాగభూషణం. అతని తీరంతే. ఇంతవరకెన్నడూ ఏ కార్యక్రమానికీ ఆయన నిరాకరించినట్లు గుర్తు లేదు. అంతేగాక— 'నాకు వీలులేదు. ఫలానావాళ్లని అడిగి చూడకపోయారా?'—అని ఆయన ఎన్నడూ అనలేదు.

ఆ ఆదివారం రానే వచ్చింది. ప్రారంభోత్సవం రాత్రి ఏడున్నర గంటలకి. సర్కస్‌వాళ్లు ఐదున్నరకే వచ్చి నాగభూషణాన్ని తీసికెళ్లారు. అక్కడ అతనికి అందర్నీ పరిచయం చేశారు.

'వీరు మా బఫూన్'

'నమస్కారం' అన్నాడు నాగభూషణం నిర్లక్ష్యంగా.

'వీరు మా హెవీ వెయిట్ ఛాంపియన్'

ఆ వ్యక్తి బలిష్ఠమైన దేహాన్ని చూస్తూ చిరునవ్వుతో నమస్కరించాడు నాగభూషణం.

'ఈయన మా అనిమల్ ట్రెయినర్'

టై-సవరించుకుంటూ నమస్కరించాడు నాగభూషణం.

'ఇతను ఫిష్ మింగి మళ్లీ కక్కుతాడు...ఇతను మోటార్ జంపింగ్...... ఇతను మృత్యుమండలంలో మోటార్‌బైక్ డ్రైవింగ్ ... ఇతను కత్తుల బోనులోంచి దూకడం...' అతనిలా మొగాళ్లనందర్నీ పరిచయం చేస్తూ చివరకి లేడీ ఆర్టిస్టుల దగ్గరకి వచ్చాడు.

'ఈమె మిసెస్ శాంతి.'

'నమస్కారం.'

'ఈమె మిస్ మేరీ'

'మరి మిసెస్ శాంతి ఏ ఫీట్స్ చేస్తుంది?' మిస్ మేరీ ముందర నిలబడి పక్కగా రోబ్స్‌లోనుంచే కనిపిస్తున్న మిసెస్ శాంతి శరీరపు వంపుల్ని తన వైపే చూస్తున్న ఆమె విశాలనయనాల్నీ చూస్తూ అడిగాడు నాగభూషణం.

ఆ ప్రశ్నకి మిసెస్ శాంతి నవ్వింది.

'ఆమె చెయ్యాని ఫీట్స్ లేవండీ! ఆమె ఒక రకంగా మా సర్కస్ ఫ్యామిలీకి తల్లి వంటిది.'

'ఆమెకంత వయస్సు వున్నట్లు లేదే?' అంటూ ఆమె స్నిగ్ధ శరీరాన్ని యెంతో సౌందర్యదృష్టితో చూశాడు నాగభూషణం.

'ఈమె మిస్ రోజా...మిస్ కమల... మిస్ పద్మ...బేబీ రాణీ...బేబీ డైసీ.'

పరిచయాలు ముగిసినవి.

అంతలో ఆ బారులోంచి మిసెస్ శాంతి ముందుకి నడిచి వచ్చి 'రండి నాగభూషణంగారూ! మా టెంట్సు చూపిస్తాను' అని అన్నది. నాగభూషణం ఆమె వెంట ఉత్సాహంగా నడిచాడు.

'ఈ టెంట్‌లో మా ఫామిలీ వుంటుంది. ఇవి ఏనిమల్ సైకాలజీ మీద పుస్తకాలు' ఫ్లాస్క్‌లో నుంచి ఒక కప్పులోకి పాలు వంచి అతని చేతికి అందించింది ఆమె. పాలకప్పుని అందుకొన్నాడు నాగభూషణం.

దగ్గర నుంచి దుర్వాసన గాఢంగా వీస్తోంది. బహుశః పెద్దపులుల బోన్లలోంచి వస్తోంది కావచ్చు ననుకొన్నాడు నాగభూషణం.

సర్కస్ డేరా బైట జనం మూగుతున్నారు. సూర్యుడస్తమిస్తున్నాడు.

నాగభూషణం పాలు తాగాక అతణ్ణి టెంట్లు బైటకు తీసుకొచ్చింది మిసెస్ శాంతి. బోన్లలో వున్న పెద్దపులుల్నీ—సింహాలనీ—దూరంగా కట్టేసిన ఏనుగుల్నీ గుర్రాల్నీ ఒంటెలనీ చూపించిందామె. అన్నీ చూశాక ఎంతో సంతోషంతో 'థాంక్స్ మిసెస్ శాంతీ! మీదీ వో పెద్ద కుటుంబమే!' అంటూ ఆమెని ఓరగా చూశాడు నాగభూషణం.

డేరామీద క్షణ క్షణానికీ వెలుగురూ ఆరుతూ వున్న దీపాల మాయ వెల్తురులో మిసెస్ శాంతి నాగభూషణం హృదయంలో అశాంతిని రేపిందని వేరే చెప్పాలా?

'పదండి! డేరలోకి వెళ్దాం. టైమైనట్లుంది' అన్నది శాంతి.

రికార్డుల పాటలు అసహ్యంగా మోగుతున్నవి మాయ వెల్తుర్లో నడక తడబడి నాగభూషణం మిసెస్ శాంతిమీద పడబోయాడు. ఆమె అతణ్ణి పడకుండా నిలబెట్టింది!

'మీకు ఉదయమంతా తిరిగే అనుకొం 'బోను' అన్నాడు నాగభూషణం.

దగ్గరలో సర్కస్ కళాకారుల గుంపులు కనబడుతున్నవి.

'అవునండీ నాగభూషణంగారూ!'

'ఐతే మా కారు పంపుతాను. ఒకసారి మా ఇంటికి టీకి రండి.'

'తప్పక వస్తాను.'

ఆకాశంలో చందమామ వ్రేలాడ పోతున్నాడు. పైనున్న చుక్కలు చందమామని పైకి లాక్కోలేక మొగాలు వ్రేలాడేసినట్లుగా బలహీనంగా మెరుస్తున్నవి.

డేరాకి చుట్టూతా కట్టిన టిన్ రేకుల దడి బైటనుంచి జనసముద్రఘోష వినిస్తోంది. దుమ్మూ ధూళీ పైకి లేచి ముక్కుల్లోకి పోతోంది.

ఆర్. డి. ఓ., డి. ఎస్. పి. వంటి ప్రముఖ ఆఫీసర్లందరూ వచ్చివున్నారు. కార్యకర్తలు నాగభూషణాని కెదురుగా మైక్ తెచ్చిపెట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమని అపూర్వోన్ని ప్రజలంతా ఆదరించవలసిందిగా ప్రార్థించారు వాళ్లు. అధ్యక్షుడైన నాగభూషణం మాట్లాడుతూ—

'సర్కస్ ఒక దివ్యకళ [కవిత్వ మొక దివ్యకళ అని తిక్కనగారన్న మాటల్ని నాగభూషణం సమయానుకూలంగా చలనచిత్ర శత దినోత్సవాల్లో నటన ఒక దివ్యకళ అనీ, లారీ డ్రైవర్ల యూనియన్ సభలో డ్రైవింగ్ ఒక దివ్యకళ అనీ, హోటల్‌సర్వర్ల సభలో మాట్లాడుతూ సర్వింగ్ ఒక దివ్యకళ అనీ మార్చుకుని ఇదివరకే మాట్లాడి వున్నారు...] దాన్ని పోషించడం మనందరి బాధ్యత. ఇవేళ ఈ కళాకారులందరూ తమ కళానైపుణ్యంచేత మనల్ని మెప్పిస్తారనడంలో నాకు సందేహం లేదు [!] ఇప్పుడే వాళ్లందరితో నాకు పరిచయమైంది[!] వాళ్లంతా అమృత హృదయులు, దివ్య శరీరులు. వాళ్లని చూస్తుంటే నేనూ ఈ సర్కస్ కంపెనీలో ఒక కళాకారుణ్ణి అయివుంటే ఎంత బాగుండేది? అనిపిస్తోంది. కాని నాకంత అదృష్టం వుందా? లేదు! లేదు! లేదు! ముమ్మాటికీ లేదు!' (వెరసి ఏడు లేదులు!) ......ఇలా సాగింది నాగభూషణం వుపన్యాసం చిట్టచివరకి అతని వుపన్యాసం ఇలా ముగిసింది.

'ఈ ప్రారంభోత్సవానికి నేనో కొత్త

కార్యక్రమం చేరుద్దామనుకొంటున్నాను' సర్కస్ కంపెనీ సమస్యల్ని గురించి ఎవ రైనా సర్కస్ కళాకారుడు ఉపన్యసిస్తే మంచిదేమో! ముందుగా తెలుపకున్నా అందుకై నేను ఈ సర్కస్ కంపెనీ కళా కారిణి మిసెస్ శాంతిని ఇక్కడకు వచ్చి ఉపన్యసించ వలసిందిగా ఆహ్వానిస్తున్నాను.'

డేరాలో చప్పట్లు చెలరేగినవి. ఈ ఆక స్మిక పరిణామానికి సర్కస్‌కంపెనీ వాళ్ళు ఆశ్చర్యపడిపోయారు! కాని మిసెస్ శాంతి హుందాగా నడుస్తూ మైక్‌వద్దకు వచ్చింది.

నాగభూషణం కళ్ళకి ఏకాగ్రత!

మిసెస్ శాంతి సభికులకి నమస్కరించి 'డియర్ ప్రెసిడెంట్! నాల్గింటే నాల్గే వాక్యాలు మాట్లాడ్తాను. మీరన్నట్టుగా సర్కస్ దివ్యకళకాదు. అదొక మృత్యుకళ. చావు బ్రదుకుల బౌండరీలో ఒక్క ముద్ద తిండికోసం మేం బ్రతుకుతున్నాం. మా సమస్యల్ని గురించి చివరిరోజున—బహుశః ఈ కంపెనీకే అది చివరిరోజు కావచ్చు— నేను ఉపన్యసిస్తాను'

ఈ మాటలని ఆమె హుందాగా నడిచి వెళ్ళింది.

చప్పట్లు మోగినవి.

కాని ఈ చప్పట్లలో ఏదో విషాదభారం వున్నట్లున్నది దానికి శృతిగా బ్యాండ్ మోగింది. కళాకారిణులందరూ రంగు రంగుల దుస్తులతో మధ్య సర్కిల్‌లో పతాకాల్నెత్తుకొని తిరిగారు.

సర్కస్ ఫీట్లని జనం చాలా చాలా కుతూహలంతో ఏకాగ్రతతో చూస్తున్నారు. ఎన్ని ఫీట్లు చూసినా మిసెస్ శాంతి వచ్చి ఏ ఫీట్ చేయకపోవడం నాగభూషణానికి చిరాకెత్తించింది. చివరకి చేసేదేమీ లేక కళాకారిణుల మనుపుదేరిన బలిష్ఠ దేహాల్ని చూస్తూ కూర్చున్నాడు నాగభూషణం.

మొదటి ప్రదర్శన అయిపోయింది. తమ ప్రదర్శనల్ని విజయవంతం చేయాలని మైక్ లోంచి జనాన్ని ప్రార్థించాడు ఆ కంపెనీకి చెందిన ఒక మనిషి.

ప్రేక్షకులందరూ లేచారు. రణగొణ ధ్వని చెలరేగుతోంది గుడారమంతా ధూళీ దుబ్బా. కర్చీఫ్‌తో ముక్కు మూసికొన్న నాగభూష ణం కళ్ళు ఎవరికోసమో ఆత్రుతగా వెదకుతున్నవి. కాని అతనికి నిరాశే ఎదు రయింది. ఇంతలో ముసలి బఫూన్ వచ్చి అతని చేతిలో ఒక కాగితంపెట్టి వెళ్ళాడు. నాగభూషణం కాగితం విప్పి చదువు కొన్నాడు.

'రేపుదయం పదకొండు గంటలకి మీ ఇంటికి వస్తున్నాము.' అని మిసెస్ శాంతి వ్రాసి పంపించింది.

నాగభూషణం సంతోషంతో బైటకు వచ్చి కారెక్కాడు.

మర్నాడుదయమే లేచి పూజలన్నీ ముంగించుకొని పదింటికే అతిథుల గది లోకి వచ్చి కూర్చున్నాడు నాగభూషణం. గడియారంలోని చిన్నముల్లుని పెద్దముల్లు కబళించ ప్రయత్నిస్తోంది.

గడియారం పదకొండు కొట్టింది.

మిసెస్ శాంతి లోపలికి అడుగెట్టింది. ఆమె వెంట బేబీరాణికూడా వచ్చింది. ఆ పిల్లని చూశాక నాగభూషణానికి కాస్త ఉత్సాహం తగ్గినా తెచ్చుకోలు ఉత్సాహంతో వాళ్ళని లోపలికి ఆహ్వానించి బేబీరాణిని ముద్దుపెట్టుకొన్నాడు. రాణికి తెలుగు రాదని ఒక్కక్షణంలో తెలిసికున్నా డతను.

'రాణి తల్లిదండ్రు లెవ్వరు మిసెస్ శాంతీ?' తన గృహాంతర్భాగాన్ని చూపిస్తూ అడిగాడు నాగభూషణం.

'ఇది మా దేవుడిల్లు'

ముగ్గురూ లోపలికి అడుగు పెట్టారు. నాగభూషణం సాష్టాంగ పడ్డాడు దేవతల ముందర. మిసెస్ శాంతీ, రాణి మౌనంగా నిల్చున్నారు.

'అలా నిల్చున్నారేం? మీరూ నమస్క రించండి.'

'దేనికి?'

'దేవతలకి!' ఆశ్చర్యంగా సమాధాన మిచ్చాడతను.

ఆమె మౌనంగా వుంది.

'మీరు హిందువులు కారా?'

'హిందువులమే? ఐతే?' అడిగింది శాంతి.

'ఐతే దేవతలకి నమస్కరిస్తే వాళ్ళు మిమ్మల్ని కాపాడ్తారు'

'పుట్టినప్పటినుంచీ నేటివరకూ ఎన్నడూ భగవంతుని తలచుకోలేనైనా లేదు.'

'కాని మీలాంటి వృత్తుల్లో వున్న వాళ్ళకే భగవద్భక్తి ఎంతో అవసరం'

'కాని పని చేసేవాడికి భగవంతుణ్ని గురించి ఆలోచించే తీరిక వుండదు మిస్టర్ నాగభూషణం.'

'అయ్యయ్యో! ఎంత అన్యాయం వాడికి పని ఇప్పించిందే భగవంతుడైతే అలా అన వచ్చా?'

'ఉదాహరణకి నన్నే తీసికోండి. నాకు పనిచ్చినవారు మా మామగారు. ఐతే నాకు ఆయనే భగవంతుడన్న మాట.'

'కాని మిసెస్ శాంతీ! నువ్వు చాలా అజ్ఞానంలో వున్నావు. ఒక్క నాలుగు రోజులు నాతో స్నేహం చేశావంటే నీకే విషయాలు తెలుస్తవి.' అన్నాడు నాగ భూషణం.

'సరే మిస్టర్ నాగభూషణం'


వాళ్ళు ముగ్గురూ బైటకు కదిలారు. డైనింగ్‌హాల్‌లో వాళ్ళు టీ త్రాగారు.

మళ్ళీ మర్నాడు భోజనానికి రమ్మనమని ఆహ్వానించాడు శాంతిని నాగభూషణం...

మర్నాడు మధ్యాహ్నం మిసెస్ శాంతి వచ్చింది. ఇద్దరూ భోజనం చేస్తున్నారు. స్వార్థం లేకుండా ఎక్కడైనా స్నేహం వుంటుందా? ఏదో ఒక అవసరాన్ని తీర్చుకోవ డానికి కాకపోతే స్నేహం అనే ఒక పదమే పుట్టక పోవును. ఐతే నాగ భూషణం మిసెస్ శాంతితో చేస్తున్నది స్నేహం కాదు. ఎందుకంటే నాకు తెలిసి నంతవరకు ఏ భారత పురుషుడూ పెళ్ళ యిన స్త్రీతో స్నేహం చేయడానికి ఉత్స హించడు. కాదా మరి? చూస్తూ చూస్తూ రిసెర్వ్‌డ్ కంపార్ట్‌మెంట్‌లోకి ఎవ్వడూ ఎక్కడు. అలా చేస్తే రిజర్వ్ చేసుకొన్న వాడూ కండక్టరూ ఇద్దరూ ఊరుకోరు. కాని ఇదో ఎక్సెప్షన్. ఇక్కడ మిసెస్ శాంతిని చూడగానే అతను ప్రపంచాన్ని మర్చాడు. ఆమె శ్రీమతి అయివుండడం పెద్ద అడ్డంకి కాదు—పది మందిలోకి అర్ధనగ్నంగావచ్చి దొమ్మరాటలు ఆడే స్త్రీకి పెద్ద వ్యక్తిత్వమూ వుండదు! అథవా వున్నా ఆ వ్యక్తిత్వాన్ని డబ్బుతో కొని నిర్వీర్యపర్చలేడా తాను? — అనుకొన్నాడు నాగభూషణం.

భోజనాలు ముగిసినవి. తన బెడ్‌రూమ్ లోకి శాంతిని తీసికెళ్ళాడు నాగభూషణం,

సవ్యమైన పెంపకానికి రక్తి
బోర్న్‌విటా శక్తి!





ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో. పాలు. మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, మరి దీనివి.

తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్

శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

అక్కడ వేలాడేసిన ఫోటోని చూపిస్తూ,

'ఈవిడ నా గతించిన భార్య.'

'మీరు మళ్లీ కళ్యాణం చేసుకోలేదా?'

'మంచి పిల్ల బీదపిల్ల దొరుకుతే చేసికోవాలనే వుంది. నిజానికి అదే నా భార్య చిట్టచివరి కోరిక కూడా.'

'ఓహ్! అలాగ!'

బైట ఎండ ఝాడించి కొడ్తోంది. అయినా నాగభూషణం ఎయిర్ కూల్డ్ గదిలో దాని ఛాయైనా లేదు. అతను శాంతి పక్కన కూర్చుంటూ.

'మీరీ వూర్లో ఎన్ని రోజులుంటారు?' అడిగాడు.

'తెలీదు మిస్టర్ నాగభూషణం.'

'అదేమిటీ? అట్లా అంటున్నారు?'

'అవునండీ! మా కంపెనీకివే చివరి రోజులు. మాకు రోజుకి మూడు వేలు కలెక్షను వస్తే నిలబడగల్గుతాం. కంపెనీ ఇప్పుడు నష్టంలోకి జారిపోతోంది.' ఆమె ముఖంలో దైన్యం ఉట్టిపడ్తోంది. మిసమిసలాడ్తున్న ఆమె దేహంలోకి ఒక్కసారిగా ముసలితనం తొంగి చూసినట్లయింది.

'ఐతే కంపెనీ మూసేశాక మీరేం చేస్తారు శాంతీ?'

'కంపెనీ మూయకుండా ఉండేటందుకే నా శాయశక్తులా ప్రయత్నిస్తాను మిస్టర్ భూషణం.'

'ఎలా?'

'మీవంటి ఉదారులనుంచి కొంత అప్పు తీసికొంటాను.'

ఆ మాటతో నాగభూషణం మొగంలో రక్తం జారిపోయింది. ఐతే—ఈమె స్నేహానికి పరమార్థం ఇదన్న మాట. వెంటనే తేరుకుని నాగభూషణం తానింక లౌక్యం చూపాల్సిన పని లేదని తెలిసికొన్నాడు.

'నువ్వడిగాక సహాయం చేయక పోవడమేమిటి శాంతీ!' ఆమె భుజాలమీద చేతులు వేస్తూ అన్నాడు నాగభూషణం ప్రేమగా.

'చాలా థాంక్స్ మిస్టర్ నాగభూషణం; ఆ నమ్మకం నాకున్నది కాబట్టే నేను మిమ్మల్ని స్నేహితుల్నిగా చేసికొన్నాను.' అంటూ ఆమె లేచింది.

నాగభూషణం వెంటనే ఆమెతో బాటు లేచి—

'అప్పుడే లేచావేం శాంతి! కాస్సేపిక్కడే విశ్రాంతి తీసికొని వెళ్లు!' అన్నాడు.

'లేదు మిష్టర్ భూషణం! ఇవేళ మ్యాటినీ కూడా వుంది.'

'ఐతే మళ్లీ ఎప్పుడు కలుస్తావు?'

'మీరెప్పుడు రమ్మంటే అప్పుడే.'

'వెరీగుడ్ స్నేహం అంటే అలా వుండాలి.' ఆమె చెక్కిళ్లమీద సున్నితంగా కొడ్తూ అన్నాడతను.

—అరే ఈమె చెక్కిళ్లమీద ఈ తేమ ఎక్కడిది— అతనామె చెక్కిళ్లని పరామర్శించి చూశాడు. శాంతి గబగబా వెళ్లిపోయింది...

ఆ మర్నాడు రాత్రి ఏడున్నరకి వచ్చింది శాంతి.

'ఫస్టుషో లేదా?' ఉత్సాహంగా అడిగాడు నాగభూషణం.

'నా పని ముగించుకొని వచ్చాను మిష్టర్ భూషణం.'

'భోజనం చేద్దామా?'

'ఈవేళప్పుడు భోజనం చేయడం అలవాటు లేదు'

'అవును. సర్కస్ కంపెనీవాళ్లు కదూ మీరు. మరిచేపోయాను. అవునుగానీ శాంతీ ఇలా రోబ్స్‌లోనే వచ్చారే.'

'అరరే మర్చిపోయాను. నా ఫీట్ అయిపోగానే ఇటే వచ్చాను'

'నీకీ పరధ్యానం విన్నటినుంచే వచ్చిందా?' నవ్వుతూ అడిగాడు నాగభూషణం.

శాంతి తల దించుకొని ఏమో ఆలోచిస్తోంది

'ఆ రోబ్స్ మాత్రమెందుకు శాంతీ! తీసెయ్ వాటిని!'

ఆమె వాటిని తీసేస్తూ అంది.

'మా కంపెనీని నిలబెట్టాల్సిందిగా వేడుకొంటున్నాను మిష్టర్ భూషణం.'

రోబ్స్ లేకపోవడంచేత కనబడ్తున్న ఆమె అర్ధ నగ్న శరీరాన్ని ఆశతో చూస్తున్న నాగభూషణం ఉద్రేకంగా అన్నాడు.

'నీవంటి మంచి దాని స్నేహం నిలుపుకోవడానికి ఒక్క కంపెనీయే ఏం ఖర్మ—పది కంపెనీల్నయినా నిలుపుతాను మిసెస్ శాంతీ!' ఈ మాటలంటూ నాగభూషణం శాంతిని సమీపించాడు. శాంతి గబుక్కున లేచి నిల్చుని.

'పదండి! సర్కస్ షో చూద్దురు!' అని అన్నది.

'ఇప్పుడెందుకులే శాంతీ! ఇక్కడే కూర్చుందాం కబుర్లు చెప్పుకుంటూ' పరుగులెత్తుతున్న నదికెవ్వరో అడ్డుకట్ట వేసినట్లయి గిలగిల లాడ్తున్నాడు నాగభూషణం.

'కాదు మిష్టర్ భూషణం. ఇవేళ మా కంపెనీ అతనొకడు జీవితంలో మొదటిసారిగా రింగ్‌మాస్టర్ కాబోతున్నాడు. అది చూద్దురు రండి.'

అప్పటికే తనని నగ వ్యాక్రమించిన నాగభూషణాన్ని గట్టిగా బైటకుతోసి శాంతి రోబ్స్ వేసికొని బైటకు బయలుదేరింది. ఆమెతోబాటు అతనూ బయలుదేరాడు సర్కస్ గుడారానికి... సరిగ్గా అప్పుడే ఒక అందమైన యువకుడు రెండు పెద్దపులుల మధ్యన మేక నొకదాన్ని నిలబెట్టాడు. బ్యాండ్ డ్రమ్స్ కిందినుంచి ఆ దృశ్యాన్ని చూస్తున్న నాగభూషణంతో శాంతి చెప్తోంది.

'అతనే మా కొత్త ఏనిమల్ ట్రయినర్. ఎంతో అందంగా వున్నాడు కదూ మిస్టర్ భూషణం.'

నాగభూషణం ఆమెని అనుమానంగా చూస్తూ అడిగాడు.

'అతనేమైనా మీకు...'

నాగభూషణం మాటలకామె వెంటనే అడ్డు వస్తూ అన్నది.

'అతను నా కొడుకు!'

ఆ మాటతో నాగభూషణం ఉదిరి పడ్డాడు.

'మీ కంత వయస్సుందా?'

ఆ మాటలకి ఆమె నవ్వింది. ఒక్క నిముషం నిరుత్సాహ పడిపోయిన నాగభూషణం కాస్సేపటిలో కోల్పోయిన ఉత్సాహాన్ని పుంజుకుని అది అబద్ధమయి వుంటుందిలే అనుకుంటూ ప్రదర్శన చూస్తున్నాడు. మధ్యలో.

'అదేమిటీ మీ అబ్బాయి పెద్దపులి నోట్లో తన తల దూరుస్తున్నాడు—మీకేం భయమనిపించడంలేదా?' వెక్కిరిస్తూ అన్నాడు నాగభూషణం.

'మా పెద్దాడికి నాకు తెలిసిన ఏనిమల్ సైకాలజీ అంతా నేర్పాను. జీవితంలో ఎన్నడూ ఏ జంతువూ వాణ్ణీ నమ్మా

మోసం చేయలేవు' గుండె నిబ్బరంతో, గర్వంతో, ఆత్మ విశ్వాసంతో ఆమె కళ్లు వెలిగినవి.

ఇంతలో ముసలి బఫూన్ వెళ్లి పెద్ద పులికోట్లో తలదూర్చినట్లు దూర్చబోయి గట్టుక్కున తన షర్టుని బైటకు లాగేసి దానినోట్లో వేసాడు.

జనమంతా గందరగోళంగా నవ్వింది!

ప్రదర్శన అయిపోయింది నాగభూషణం శాంతిని ఆ రాత్రి తన ఇంటికి రమ్మన్నాడు.

'వస్తాను కాని మీ సహాయం ఇవేళే లభించాలి మాకు. అలా అవుతే రేపే మా మ్యానేజర్ వాళ్లు మరో నూరు వెళ్లి అక్కడ ప్రదర్శనకి ఏర్పాట్లు అవీ చేసి కొని వస్తారు'

నాగభూషణం గొంతు ఉద్రేకంగా 'ఊ' కొట్టింది.

ఆమె దగ్గరలోవున్న ఎవరితోనో మళయాళంలో ఏమిటో చెప్పి నాగభూషణంతో బైలుదేరింది.

చీకటి రాత్రి గుండె బరువుగా మారి పోయింది. కారు ధ్వని అపశృతుల మధుర సమ్మేళనంలా వుంది! నాగభూషణం కళ్లు కారు హెడ్‌లైట్లకన్నా తేజస్సుతో వెలిగి పోతున్నవి రోగమూ ముసలితనమూ లేని జవ్వని తనది కాబోతోంది. దాని కోసం తానెంత డబ్బు ఖర్చు చేయబోతుంటే మాత్రమేం? నిజంగా శాంతి ఎంత అందమైనది! ఆమె ఎంత పడుచుదనంలో వుంది! ఉడుకులు లేని ఆమె దేహం చూడ్డానికి దేవతలయినా దిగి రారా! ఇంతటి సౌందర్యాన్ని అనుభవించే అదృష్టం తనకి కొన్ని క్షణాల్లో లభించబోతోంది!

—కారు పోర్టికోలో ఆగింది

శాంతి చేయి పట్టుకొని నాగభూషణం పడగ్గదిలోకి వెళ్లాడు.

ఎయిర్ కూలర్ స్విచ్ ఆన్ చేశాడు

ఆ బాక్స్‌లోని నీళ్లల్లో ఒక సెంట్ బుడ్డి కావాలనే ఒలకబోశాడు!

చల్లని గాలితోబాటు గదినిండా పరిమళం!

ట్యూబ్‌లైట్ల వెలుతురులో శాంతి పాలరాతి విగ్రహంలా నిల్చుంది. నాగభూషణం ఆమెను దగ్గరకి లాగాడు... కాని ఆమెని జరుప లేకపోయాడు ... పాతేసిన ఇనుప స్తంభాన్ని దగ్గరకు లాక్కోబోయి, దాని స్థైర్యానికి, లాగినవాడే దాని దగ్గరకు జారిపోయినట్లుగా అతనే ఆమెదగ్గరకు జరిగి పోవాల్సి వచ్చింది. మనిషిలోని పెసరగింజంత అశక్తత కూడా ఇంతింతయి అంతంతయి మనిషిని మొత్తం కబళించి వేస్తుంది. నాగభూషణానికీ అలాగే అయింది! తాను శాంతిని ఒక్క అంగుళమైనా కదల్చలేకపోయాడు!—అన్న విషయం అతని ఉద్రేకాన్ని ఒక్క సగం కార్చేసింది!

ఆమె చెక్కిళ్లపై కన్నీరు!

నాగభూషణం తాను కోల్పోయింది తిరిగి పొందడానికి సువర్ణావకాశం లభించిందని వెంటనే గ్రహించాడు

'ఎందుకు శాంతీ! ఏడుస్తున్నావు?' ఆమె కన్నీటిని వేలితో తుడుస్తూ అడిగాడు నాగభూషణం.

'మీకు నేను కావాలా? నా సౌందర్యం కావాలా భూషణంగారూ.'

'రెండు కావాలి శాంతీ! అప్పుడే నా మనస్సుకి శాంతి!'

'రెండూ కోరుకునే సహృదయతే వుంటే నన్ను మీరు శాశ్వతంగా మీదాన్ని చేసి కోండి భూషణంగారూ.' అతని గుండెలపై వాలిపోతూ అన్నదామె

నాగభూషణం తాను కోల్పోయింది పొందాడు ఇంక అతనామెని మాత్రమే పొందాలి. దానికిప్పుడు తొందరపడకూడదనే పాటి వివేకం అతనికి వుంది.

'అలాగే శాంతీ!'

ఇంతలో తలుపుల పైన ఎవ్వరో తట్టారు.

శాంతి నాగభూషణాన్ని చూస్తూ అడిగింది.

'మిష్టర్ భూషణం! మా కంపెనీ దివాలా తీయకుండా వుండేటట్లు సాయం చేయండి. అలా అయితే నేనిక్కడ తృప్తిగా వుండిపోగలను'

'నీకెంత కావాలి శాంతీ?'

'ఒక్క లక్షరూపాయలు. అదీ దానంగా కాదు మిస్టర్ భూషణం! అప్పుగా! వడ్డీ లేని అప్పుగా!'

'వడ్డీ లేకపోవడమేమిటి? నీవు లభిస్తుండడమే దానికి వడ్డీ' అంటూ అతనిలోని వ్యాపార బుద్ధి వెకిలిగా నవ్వింది.

అంతలో మళ్లీ పడక గది తలుపులపై చప్పుడు!


'ఛీ! ఎవరీ పానకంలో పుడక' అంటూ నాగభూషణం తలుపులు తీయబోయాడు.

'ఉండండి! డబ్బులిచ్చి తలుపులు తీయండి! వాళ్లు మా వాళ్లే అయి వుంటారు'

'అలాగే' బీరువాలోంచి డబ్బు తీసి ఆమె చేతిలోవుంచి తలుపు తీశాడు.

ఆ వచ్చింది ముసలి బఫూన్

అతని ముఖం వికారంగా వుంది. దవడలు పీక్కుపోయి వున్నవి గడ్డంమీద అక్కడక్కడ జింకుపూత! తలపైన చిరిగిన—మాసిన హేటు. తన్ల కిందుగా లోడుక్కున్న కోటూ, మాసికలేసి కుట్టిన పైజామా—ఇదీ అతని వేషం!



అతను లోపలికి రాగానే శాంతిని చూశాడు. ఆమె చేతిలోని నోట్లని కూడా చూశాడు. వాటిని చూశాక కూడా అతని ముఖంలోకి కాంతి రాలేదు.

శాంతి అతణ్ని చూడలేక తల దించేసింది.

'నేను సర్కస్ బఫూన్ని'

'అది మీరు చెప్పాలా?' గేలి చేస్తూ అన్నాడు నాగభూషణం.

'అంతేకాదు. ఆయన మా కంపెనీ యజమాని కూడా' అన్నది శాంతి గంభీరంగా.

'అలాగా' ఆశ్చర్యపడుతూ అన్నాడు నాగభూషణం.

'శాంతికి ఫీట్ చేయాల్సిన టైమయింది. తీసికొని వెళ్లడానికి వచ్చాను' అన్నాడు బఫూన్.

నాగభూషణం నిస్సహాయంగా శాంతి వంక చూశాడు!

'మీ రిక్కడే వుండండి నా ఫీట్ కాగానే వచ్చేస్తాను అంతలోపల మా ప్రొప్రయిటర్ గారితో పద్దు లేకుండా ఈ డబ్బు ప్రామిసరీ నోట్ వ్రాయించుకోండి— వస్తా' అంటూ శాంతి బైటకు వెళ్లిపోయింది డబ్బుతో సహా.

* * *

ఏనిమల్ సైకాలజీ

అలా డబ్బుతో వెళ్లిపోయిన శాంతి తిరిగి నాగభూషణం దగ్గరికి రానే లేదు! మరేమయింది?? ఏమయిందీ అంటే...

ఆ సర్కస్ కంపెనీ ఒక రాష్ట్ర రాజధానిలో ప్రదర్శన ఇస్తున్న సంగతి తెలిసికొని కారు వేసుకొని అక్కడికి వెళ్లాడు నాగభూషణం.

'ఓహో మీరా భూషణంగారూ! రండి! రండి! మీ సాయం వల్ల ఈ ఒక్క ఊర్లోనే ఇరవయివేలు లాభం సంపాదించాం. పేరు మోసిన సర్కస్ ఆర్టిస్టుల్ని హైర్‌చేసి మా కంపెనీలో చేర్చుకొన్నాము! పేద ఆర్టిస్టుల జీవితాలకి స్థిరత్వం కల్గించాం' అంతలో లక్కడికేదో పనిమీద ముసలి బఫూన్ వచ్చి వెళ్లాడు!

'ఆయనే నా భర్త' అన్నది శాంతి.

'ఏమిటే?! ఇతనా నీ భర్త!'

'అవును ఆయనే నా భర్త. ఈ కంపెనీ భారమంతా ఆయనే మోసి మోసి ముసలివాడయ్యాడు, ఒక్క మీ ఊర్లోనే వేనా భారాన్ని నా పైన వేసికొని ఆయనకి జీవితంలో ఒక్కసారైనా సాయం చేయగలానవనే తృప్తి మిగుల్చుకొన్నాను'

'అంతే కాదు. అవతలి వాళ్లని మోసం చేయగలానవనే తృప్తి కూడా నీకు దక్కి వుండవచ్చు శాంతీ!' కోపంగా అన్నాడు నాగభూషణం.

శాంతి చిరునవ్వు నవ్వుతూ జవాబివ్వలేదు.

అతనింకా రెచ్చిపోయి అన్నాడు.

'సమాధాన మివ్వవేం?'

ఆమె అప్పటికీ సమాధాన మివ్వలేదు.

'ఇది మోసం కాదూ! శాంతీ! మీరంతా మనుష్యుల్లో పొరపాటున పుట్టారు. ఛీ!ఛీ!' అన్నాడు నాగభూషణం కోపంగా.

దూరంగా శాంతి కొడుకు పెద్ద పులి నోట్లో తల దూర్చుతున్నాడు.

'అటు చూడండి భూషణం.. నా కొడుకు పెద్దపులి నోట్లో తల దూర్చాడు'

'అతనేం చేస్తే నా కెందుకు?' విసురుగా అన్నాడు నాగభూషణం.

'అలాగే నేనూ మీ జీవిత ముఖంలో నా శిరస్సునుంచాను ఆ పెద్ద పులేమో మావ వత్వంతో నా కొడుకుని నమిలి మింగేయలేదు కాని మీరేమో నన్నూ నా సౌందర్యాన్ని నమిలి మింగేద్దామనుకొన్నారు!!!'

'ఛీ! ఛీ! చేసిన మోసం చాలక ఇంకా ఉపన్యాసాలు కూడానా' కసిగా అన్నాడు నాగభూషణం.

'సర్కస్‌ని ఆనాటి సభలో మీరు దివ్యకళ లని పొగుడుతున్నప్పుడె అనుకొన్నాము' ఆమె అర్ధాంతరంలో ఆగింది

'ఏమని?' రెట్టించి అడిగాడతను.

'ఇలా అంటున్నది మానవుడు కాడు. మళ్లీ అంది ఆమె—


'మరి?'

'పశువని'

అవమానంతో నాగభూషణం ముఖం జేవురించింది,

'ఛీ ఛీ' అన్నాడతను నిస్సహాయంగా.

'చిన్నప్పటినుంచీ జంతువుల మనస్తత్వం తెలిసిన నేను వెంటనే మిమ్మల్ని తెలిసికొన్నాను జంతువులకి పశుబలంలాగే మీకు ధన బలం వుందని తెలుసు చావు బ్రతుకుల పొలిమేరలలో అనుక్షణం చావలేక బ్రతుకుతున్న మాకు అఖండమైన ఆత్మ విశ్వాసం వుంది. కాని మాకు లేనిల్లా



అనాడు ఒక్కటే ! అది ధనం ! ధనం సృష్టించే తిండి ! అందుకే మిమ్మల్ని ఆశ్రయించాను' అన్నది శాంతి.

'కాదు మోసగించావు.'

'అవును మిమ్మల్ని మోసగించాను ఈ లైసెన్స్ ఆత్మహత్యా ప్రయత్నాలం కళని సర్కస్ అవే అందమైన పేరుతో పిలిచి నలుగురిలో మీకు దానిపై ఎంతో ప్రేమ వున్నట్లూ, మీకు ఆ కళాకారులపై ఎంతో సానుభూతి వున్నట్లూ నటించి నందుకుగాను మిమ్మల్ని అలా మోసగించాను'

'నువ్వు అడిగితే ప్రతిఫలం ఆశించకుండా డబ్బివ్వక పోయేవాడినా శాంతీ' లౌక్యంగా అన్నాడు నాగభూషణం.

'మిస్టర్ భూషణం! ప్రతి వంచన చేయ డానికి ప్రయత్నించకండి. మీరు చేసిన సాయానికి మేము మీకు సర్వదా కృతజ్ఞులం!'

దూరంగా సింహం పిల్లిలా శాంతి కొరడకు ముందర కూర్చుంది. అంతే కదూ మరి?! మానవతముందు ఏశక్తి ఐనా తల వంచక తప్పదు.

'నాడబ్బు నాకు కక్కమని మీకు నోటీస్ ఇప్పిస్తాను.'

'ఆ తతంగం అంతా అయ్యే లోపల మీ డబ్బు అణాపైసల్తో మీకు వాపస్ ఇచ్చేస్తాము—కాని......' అర్థాంతరంగా ఆపిందామె

'ఆఁ కాని...?' అడిగాడు భూషణం

'కాని మీకు ఈ వడ్డీమాత్రం దక్కదు' అందుకు నేనెంతో విచారిస్తున్నాను మిస్టర్ భూషణం' అంటూ గలగలా నవ్వుతూ శాంతి అక్కడినుంచి పారిపోయింది!

దూరంగా సర్కిల్‌లో బఫూన్ ఏదో మోటు జోక్ వేస్తున్నాడు. జనం చప్పట్లు కొడుతున్నారు.

జీవితంలో ఒక్కొక్కప్పుడు మోటు దనం, మోసం, అబద్ధాలు కూడా రక్తి కడ్తవన్నమాట ! ●

డా॥ ఎస్. కె. పణికర్



జాతీయ సాగర శాస్త్ర పరిశోధనాసంస్థ (పాంజిం, గోవా) డైరక్టర్ డా ఎస్ కె పణికర్ గత 30 సంవత్సరాల నుంచీ సాగరశాస్త్రం ఓషనోగ్రఫీ), సాగరజీవశాస్త్రం, మత్స్య శాస్త్రంలో అపారమైన కృషి చేస్తూ, మన దేశంలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి చాలా దోహదం చేశారు వీరు కొంత కాలం మద్రాస్ యూనివర్సిటీ జంతుశాస్త్ర పరిశోధనాలయానికీ, కేంద్ర సాగర మత్స్య పరిశోధనా కేంద్రానికి (మండపం, మద్రాస్ రాష్ట్రం) డైరెక్టర్ గానూ, భారత ప్రభుత్వానికి మత్స్య పరిశ్రమ సలహాదారుగానూ కూడా పని చేశారు.

డా కేశవపణికర్ 1913లో కొట్టాయం (కేరళ)లోపుట్టారు మద్రాస్ యూనివర్శిటీలో బి ఎ, (ఆనర్స్) మొదటిరాంక్‌లో ప్యాసయి, అక్కడే పరిశోధనలు జరిపి 1938లో డి. ఎస్. సి. డిగ్రీ తీసుకున్నారు 1938—43లో లండన్, కేంబ్రిడ్జ్ యూనివర్శిటీల్లోనూ, ప్లిమత్ సాగర జీవశాస్త్ర పరిశోధనా సంస్థలో లోనూ పని చేశారు వీరి పరిశోధక వ్యాసాలు 75 ఇవికాక భారతీయ భాషల్లో వ్యాసాలూ, ఇతర ప్రచురణలూ 50 ఉన్నాయి వీరి పరిశోధనల్ని గురించి, వారికి గలాతియా పతకం (డెన్మార్క్) ఎర్‌దొరాబ్జీతాతా బంగారు పతకం ఇచ్చారు

డా పణికర్‌కి జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ అనేక సన్మానాలు లభించాయి.

1959లో న్యూయార్క్‌లో జరిగిన ప్రథమ అంతర్జాతీయ సాగర శాస్త్ర మహాసభలోనూ, 1966లో మాస్కోలో జరిగిన ద్వితీయ అంతర్జాతీయ సాగర శాస్త్ర మహాసభలోనూ, ఒక విభాగానికి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇవిగాక అనేక అంతర్జాతీయ వైజ్ఞానిక సమావేశాల్లోనూ, ఐక్యరాజ్యసమితి నిపుణుల సంఘాల్లోనూ భారత ప్రతినిధిగా పని చేశారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాకి డా. పణికర్ 1964—68లో కార్యదర్శి. ప్రస్తుతం ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కీ, ఇండియన్ జియోఫిజికల్ యూనియన్‌కీ ఉపాధ్యక్షులు, భారత జంతు శాస్త్ర సంఘానికి అధ్యక్షులు. ఇంకా ఇతర వైజ్ఞానిక సంస్థల్లో సభ్యులు.

పణికర్ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం లతనికి రాధతో వివాహమైంది కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు భరించుకోలేక తనకి సాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది లతనికి కొంత శాంతి కల్గింది ఆమెని కోడలిగా చేసుకోవాలని రాజ్యలక్ష్మమ్మ కోరిక గ్రహించిన మాధవి తన సమ్మతి తెలియపరుస్తూ లక్కగార్కి రాసింది సారధి వెంటనే బయలుదేరి అక్కడికి వచ్చాడు సారధికి అరుణతో పెళ్ళవుతుంది లరుణ స్వభావం మంచిది కాక పోవడం వల్ల భార్యాభర్తలిద్దరి మధ్యా సయోధ్య వుండేదికాదు

4

అన్నపూర్ణమ్మగారిదగ్గరనుంచి జాబు వచ్చింది ఆ రోజునే 'తాను యిక తిరిగి రాలేనని, ఆ వూరిలోనే వుండిపోతున్నానని' వ్రాసింది అందుకెంతో బాధపడ్డారా అన్నా చెల్లెళ్ళు. కాని అరుణ మాత్రం ఎంతో సంతోషించింది.

'విచారించనవసరంలేదులెండి. మహాతల్లి రక్షించింది. అయినా ఒక్కరి సంపాదన మీద ఎంతమంది బ్రతకగలరు?' అన్నది అరుణ

అక్కడే వున్న మాధవి క్షణంసేపు ఆమెవంకే చూస్తూండిపోయింది,

'నిజమే వదినా! అత్తయ్య మంచి పని చేసింది లేకపోతే 'ఈ యింట్లో మనుషులైనవాళ్ళా, మనస్సున్న మమతలున్న వాళ్ళా వుండగలరా?!' అన్నది సౌమ్యంగానే

ఆ వ్యంగ్యోక్తి సూటిగా వదిలిన బాణంలా తగిలింది ఎదుటి వ్యక్తికి.

'అదేమిటి?' లన్నది కోపంగా.

'అదా! ఓ దేవత శాపంలే!'

'దెయ్యం అనుకున్నావే?'

'ఇంకేం! అయితే అంతే గావచ్చు!' అన్నది మాధవి

అక్కడితో మూతపడిపోయిందామె నోరు తాళం వేసినట్లు. తాను విసిరిన బాణం తిరిగి తనమీదికే రావడంతో ఆమెకు కోపం అవధులు దాటిపోయింది కానీ జవాబు స్ఫురించకుండా పోయింది యెంతగా ఆలోచించినా.

ప్రతిరోజూ ఇదేవిధంగా వ్యంగ్యోక్తులు విసురుతోందామె. ప్రతిగా సౌమ్యంగా జవాబులిస్తుంది మాధవి విన్న సారధి మౌనంగా వుండిపోరాడు చాలాసార్లు. అది కూడా క్షమించరాని తప్పేనంటుంది లరుణ. అందుకు భర్తను ఏకాంతంగా సాధించుతూనే వుంది, అతడు మృదువుగా నవ్వుతాడు సమాధానం చెప్పకుండా.

'ఆ మీ నవ్వు చూస్తూంటే నాకు మరీ మంట!' అన్నది అరుణ.

'నవ్వు మనస్సున పువ్వుల్ని పూయించుతుంది అరుణా! కాని నీలో మంటల్ని విరజిమ్ముతుందంటున్నావు నువ్వు! మొత్తానికి విచిత్రమైన మనిషివి నువ్వు మా మాధవి అన్నట్లు' అన్నాడు సారధి.

'మాధవి! మాధవి! మీకసలు మాధవి లేకపోతే లోకమే లేనట్లుందే!' ఆగ్రహం దూసుకు వచ్చింది విసురుగా.

'నిజమే! అరుణా! మాధవే లేకపోతే యీ సారధి! నీలో యుద్ధం జేస్తూండే వాడీపాటికి! లోకమే గాదు లేనిది! నేను కూడా లేనట్లే అనుకోవాల్సిందే' అనురాగం వెల్లివిరిసిందతని గొంతునిండుగా.

ఆ వ్యాఖ్యానం అగ్నికి ఆజ్యం తోడయినట్లయ్యింది. వెంటనే తారాజువ్వలా లేచి పడింది.

'మరీ అంత గుడ్డితనం పనికిరాదు! అందుకే మాధవి మరీ విరగబడిపోతోంది గర్వంతో'

'మాధవి!!! గర్వంతో విరగబడిపోతోందా! చూడు! అరుణా! మాట్లాడే ముందు ఆలోచించాలి! ఏ మనిషిని విమర్శించాలో ఎలా విమర్శించాలో తెలియకపోతే నోరు మూసుకోవడమే మంచిపని నీకు తెలియదు' ఒక్కక్షణం ఆగిపోయాడతడు

'అక్కయ్య లేదనుకున్నప్పుడు దుఃఖంతో క్రుంగి కృశించిపోతున్నపుడు యీ మాధవే మా యింటికి దీపమై వెలిగింది నాన్న, అమ్మా కరువై ఆదరించేవాళ్ళే లరుదైనపుడు అమ్మలా లాలించింది నాన్నలా శాసించింది. మనిషిగా నిలబెట్టింది. నా కోసం తన నగల్నికూడా అమ్మివేసింది! నువ్వు చెయ్యగలవా?! అంత పని! చెప్పు అరుణా! మాధవి అందరి లాంటి మనిషి గాదు. అందరికీ అర్థమవ్వరు కొందరు'

మధురంగా ధ్వనించుతోందతని స్వరం.

'అయినా కొంతమందికి ఎంత చెప్పినా నిజం నిజంగా గోచరించదులే అలాంటి వాళ్ళుండబట్టే మనదేశం యిలా వుంది.' అన్నాడతడు భారంగా నిట్టూరుస్తూ.

'చాల్లెండి! వుపన్యాసం! వినేంత ఓపిక లేదిపుడు' అన్నదామె

'అతి సామాన్యమైన మనిషి!' అనుకున్నాడతను లోలోన పైకిమాత్రం ఒక్క అక్షరంకూడా రానేలేదు తర్వాత ఆమె

ఎన్నిసార్లు ప్రశ్నించినా.'

* * *

రాజశేఖరం దగ్గరనుంచి ఆరోజున ఓ జాబు వచ్చింది మాధవి పేరిటే లోపల పని చేసుకుంటూన్న మాధవికి 'పోస్టుమేన్' కేక వినబడలేదు అరుణే అందుకుంది ఉత్తరం. ఎదుటివాళ్ల రహస్యాల్ని ఎలా తెలుసుకుందామా అన్న తహతహ వున్న ఆమె మనస్సు మరింత వేగిరపడింది మాధవికి వచ్చిన జాబు అనేసరికి.

గభాలున విప్పదీసింది. అంతలోనే వరండాలోకి వచ్చింది మాధవి. అరుణ దొంగలా చదివేస్తోంది. ముఖాన రంగులు వింత వింత కాంతుల్ని సంతరించుకుంటున్నాయి క్షణక్షణానికి. ఎదురుగా నిలబడి చూస్తోంది మాధవి.

ఉత్తరమంతా చదివి 'ఛా!' అని కోపంగా గొణుక్కుంటూ తలపైకెత్తింది. అంతే! ఆమెముఖాన నెత్తురు చుక్క లేకుండా పారిపోయింది.

'ఎవరిది వదినా? ఆ వుత్తరం?'

'ఇదా? ఇది...ఇది...నీకే వచ్చింది' తడబడిందామె.

'మరి పల్లెటూరి గబ్బిలాయలు చేయవలసిన పని పట్నం వాళ్లు చేస్తున్నారేమిటో! ఒకరి వుత్తరాలు చదవడం కూడా పట్నం వాళ్లలో కొందరికి ఫేషనేమో!'

చురుక్కుమందా వ్యంగ్యోక్తి నిప్పురవ్వలా—ఏదో మాట్లాడబోయి మాధవి కనులలో మెరుస్తున్న భావాల్ని చూసి ఆగిపోయిం

'చదువు వదినా! కాదనను. నీకు తెలియని రహస్యాలు నాకేముంటాయి? చెప్పు! అమ్మలాంటిదానివి నీకుగాక మరెవ్వరికి చెప్పుకోగలను? ఇదిగో! చదివి వినిపించు! అందులో 'బావ', ఏమైనా వ్రాయగూడనిది వ్రాసేడేమో చూడు' అంటూ మాధవి తిరిగి ఆ జాబును అరుణ చేతిలో వుంచింది.

తెల్లబోయిందామె. ఎంత రాద్ధాంతం చేస్తుందో అనుకుందామె. కానీ అందుకు భిన్నంగా వుందామె సంభాషణ. ఆత్మీయంగా మాట్లాడింది. అనురాగం విరిసి పరిమళాన్ని కురిపించేట్లు ప్రశ్నించింది.

నోరు మెదపలేకపోయిందా పైన. మౌనంగా వుత్తరాన్ని మాధవి చేతిలో



వుంచి లోనికి వెళ్ళిపోయింది. అన్న వచ్చిన తర్వాతకూడా ఆమె ఆ ప్రసక్తే తీసుకు రాలేదు. 'జాబు వచ్చింది, బావదగ్గరనుంచి' అని మాత్రం చెప్పింది. అందులోని ముఖ్య విషయాలు విన్పించింది. అరుణకు ఆశ్చర్యం వేసిందెంతగానో ఆ అన్నగారి ప్రవర్తన చూసి.

సారథి — చెల్లెలిని ఏమీ విమర్శించ నందుకు ఆగ్రహం కొండలా పెరిగి పోతోం దామెలో. పైగా నవ్వుతూ వింటూన్న అతడిని చూసి మండిపోయింది. లోన వుబుకుతూన్న కోపాన్ని అణచు కుంటూ అన్నది—

'ఏమిటా వుత్తరాలు ?! ప్రియమైన మాధవీ! గీధవీ! అంటూ! ఇదే మా అన్నయ్య అయితే చెంపలు ఛెళ్ళుమనేవి ఆడపిల్లల్ని హద్దు మీరనీయగూడ దెప్పుడూ!'

'నిజమే! వదినా! నేనూ అదే అంటు న్నాను అన్నాయ్! ఓ సారైనా ఈ మాధ విని శిక్షించలేవా ? ఏమిటి ? తర్వాత యిదేంపని! అని కళ్ళెర్రజేస్తే ఏంలాభం చెప్పు !—

'హద్దు మీరినవారు శిక్షింపబడుదురు' అని వో బోర్డు వ్రాసి వుంచరాదూ !' అన్నది మాధవి నవ్వు నాపుకుంటూ.

సారథికూడా చిన్నగా నవ్వా డామె మాట లకు ఆ అన్నా చెల్లెళ్ల పరిహాసోక్తులకి అరుణ ఆగ్రహం మిన్నంటి పోతోంది.

మనుషులలా...

'బోర్డు వ్రాసి పెట్టు కున్నంత మాత్రాన పెడదారిన బట్టిన బుద్ధులు మారిపోవు' అన్నదామె నిష్ఠూరంగా.

'ఏదారిన బట్టినా ఒకరి మనస్సుని నొప్పించనంతవరకూ మంచిదే వదినా!' కొంతమంది ఎంతసేపూ ఎదుటివాళ్లను హేళన జేయడంతోనే జీవితాల్ని పరిహాసాల పాలు జేసుకుంటారు' అన్నది మాధవి.

సారథి కన్నులనిండుగా హాస రేఖలు పరుగులెత్తాయి. అరుణ ఆ వ్యంగ్యోక్తికి సమాధానం స్ఫురించక మౌనం దాల్చింది.

రాజశేఖరం 'అమ్మకు ఆరోగ్యం ఏమీ బావుండలేదు. ఇంట్లో కొంచెం యిబ్బం దిగా వుంది. మాధవీ! నువ్వోసారి రాగలవనే నమ్ముతున్నాను సారథికికూడా తెలియ బరచు' అంటూ వ్రాశాడు. చివరన వ్రాసిన రెండు మూడు వాక్యాలు మరింత ఆత్మీయతనూ, అనురాగాన్ని నింపుకుని మాధవిని కదిలించి వేశాయి. మరోసారి చదువు కుంది అందుకనే—

'ఎవరికీ ఏమీ గాననుకున్న ఈ రాజ శేఖరం, నా రాధ చెల్లెలికే ఏదో విడమరిచి చెప్పరాని ఆత్మీయతను అందుకుని దగ్గరి బంధువు అవుతాడన్పించుతోంది'

'నిజమే! బావా! ఆత్మీయుడవే!' అనుకున్నది మాధవి లోలోన.

ఆ సాయంత్రమే సారథిని అడిగింది మాధవి; వెళ్లనా అత్తయ్యగారి యింటికి? అని. క్షణంసేపు నిశ్శబ్దంగా వుండి పోయాడతడు.

'బావ! ఎంతో అవసరమనుకుంటేనే వ్రాసివుంటాడు.' అన్నాడు ఎటూ చెప్ప కుండా అన్న మనస్సున దాగిన అభి ప్రాయం లీలగా గ్రహించింది.

'అందుకే వెళ్దామనుకుంటున్నాను' అన్నది మాధవి.

తలూపాడతడు. కానీ ఆమె ప్రయాణం పూర్తిగా అతనికి యిష్టం లేదని గ్రహిం చింది అరుణకు మాత్రం ఎంతో నంతో షంగా వుంది. అయినప్పటికీ హేళన మాత్రం మానలేదు.

'సరిపోయింది! సంబరం! అన్నకుతగ్గ చెల్లెలు!' అన్నది.

'వదినకి దగిన ఆడబడుచుని కాలేకపోతు న్నాను! అందుకే అన్నయ్యా విచారించు తున్నాడు' అన్నది మాధవి ఏమాత్రమూ వ్యంగ్యంలేని స్వరంతో.

తెల్లబోయిందా మృదువైన వ్యంగ్యోక్తి వినగానే మాధవి పెట్టెలో చీరలు సర్దు కున్నంతసేపూ రక్షకభటుడిలా కాపలా కాస్తూనే వుంది. అందుకే అన్నది మాధవి—

'ఎవరి వస్తువుల్ని వాళ్లే దొంగిలించి ఎక్కడ దాచుకుంటారో?'

'ఆదేమిటి ? వింతగా మాట్లాడు తున్నావ్ ?' అన్నది అరుణ ఆశ్చర్యంగా

'వింతగా మాట్లాడటం యేముంది ? ఉన్న మాటే అంటున్నాను వదినా! కుడి చేత్తో దాచి ఎడమచేతితో దొంగిలించటం యింకా అలవాటు కాలేదు. అసలు అలాటి అలవాట్లే యీ యింట్లో లేవు'


సూటిగా తగిలిందా బాణం. తక్కున మూతపడిపోయిందామె నోరు వెంటనే వెళ్లి పోయింది తన గదిలోనికి మాట్లాడకుండా.

మాధవి ప్రయాణమై వెళ్లేప్పుడుకూడా బయటికి రాలేదు.

"వదినా! వెళుతున్నాను. ఓసారిలా రా!' అన్నది మాధవి గది గుమ్మందగ్గర నిలబడి

'వెళుతున్నానేమిటమ్మా ? వెళ్లివస్తాను అనాలి' అన్నాడు అనురాగం నిండిన స్వరంతో అన్న

'తలనొప్పిగా వుంది మాధవీ! లేవలేను! వెళ్లు!' అన్నది లేవకుండానే అరుణ





APE-AIYARS A. 192A TEL

లోపలినుంచి.

మాధవి లోనికి వెళ్తూండగా అన్నాడు సారధి—

'ఆ పరామర్శలన్నీ అనవసరం! నువ్వు పదమ్మా! బండికి టైమవుతోంది' అన్నవంక చూసి వెనుదిరిగిందామె వెంటనే

ఆ అన్నా చెల్లెళ్లిద్దరూ స్టేషనుకి వెళ్లేసరికే మద్రాసు వెళ్లే రైలు సిద్ధంగా వుంది. వెళ్లగానే జాబు వ్రాయమని త్వరగా రమ్మని చెప్పాడు సారధి. అలాగే అంది మాధవి.

*   *   *

మాధవి మేనత్త, రాజ్యలక్ష్మమ్మగారి కుటుంబం మొదటినుంచీ మద్రాసులోనే స్థిరపడి పోయింది. ఆమెభర్త డాక్టరుగా అక్కడే ప్రాక్టీసుపెట్టి లక్షలు గడించారు రాజశేఖరాన్ని కూడా డాక్టరుగా చేసి వరీ హఠీమన్నారాయన తర్వాత ఆస్తి ఎంతో వుండడం మూలాన కొడుకు ప్రమోజకుడై అర్జిస్తూండడం వలన రాజ్యలక్ష్మమ్మగారికే మంత కష్టమనిపించ లేదు సంసారాన్ని గడుపు రావడానికి

చెల్లెలైన అన్నపూర్ణమ్మ 'రాధను' రాజశేఖరానికిచ్చి వివాహం చేసిన తర్వాత ఆ గృహాన ఆనంద దేవత నృత్యం చేసింది కొన్నాళ్లు కానీ ఆమె మరణంతో తిరిగి ఆ భవనం మూగపోయింది

కొడుకు మనస్సును సంసారంవైపుకు

మనుషులా...

మళ్లించాలని ఎంతో ప్రయత్నించిందా మాతృ హృదయం. కానీ రాధతోనే నిండిన ఆతని జీవితం మరొకర్ని అంత త్వరగా మనస్సున నిల్పుకో లేకపోయింది. మాధవి 'అందాల బొమ్మ!' అని కొడుకుని అడగక మునుపే మాట తీసుకుంది. కానీ అదీ ఎదురు తిరిగింది. ఒక్కటేమాట అన్నాడు తల్లితో.

'అమ్మా! నా జీవితాన ఆనందం లేదేమో అనిపిస్తోంది. అయినా రాధను మరిచిపోడానికి యీ రాజశేఖరం యింకా నీ కడుపున పుట్టిన బిడ్డేనమ్మా!'

గిర్రున నీరు తిరిగిందామె కనులలో ఆమాట వినగానే కొడుకు తల వివురుతూ అస్పష్టంగా గొణుక్కుందామె తర్వాత ఎంతగా ప్రయత్నించినా కన్న బిడ్డ ఆవిధంగా ఏ సుఖానికీ నోచుకోకుండా ఎవరూ లేనట్లు, ఎవరికీ ఏమీ కానట్లు అయిపోతోంటే ఆమె హృదయాన్నెవరో ఛేదించుతున్నట్లయిపోతోంది. రాను రాను ఆ మనోవ్యథ, ప్రణంలా పెరిగిపోతోంది లోలోన. అదే పడక పెట్టించింది మంచం మీద వుండే అడిగింది కొడుకుని.

'ఒక్కసారి మాధవిని రమ్మని వ్రాయి నాయనా!' అని.

'వస్తుందో! రాదో!' అన్నాడతను అనుమానంగా.

'వస్తుంది బాబూ! నువ్వు రమ్మని వ్రాశావంటే తప్పక వస్తుంది ఈ ముసలి అత్తయ్య ఒంట్లో కులాసాగా లేదంటే రెక్కలు కట్టుకు వాల్తుంది మా తల్లి' అన్నదామె వాత్సల్యాన్నికురిపించే స్వరంతో.

కాదనలేక వ్రాశాడతడు కానీ అతనికి నమ్మకం లేదు—మాధవి వస్తుందంటే. సారధి అయిష్టతను గుర్తించే ఆ విధంగా వూహించాడతడు. అతని వూహ నిజం కాలేదు మాధవి జాబు అందగానే ఒయ్యిందిది.

ఎక్కడినుంచో అప్పుడే యిల్లు చేరుకొన్న అతడికి మాధవి గొంతు వినగానే మనస్సున ఆనందం పరుగులు పెట్టింది.

'అయితే అమ్మ జోస్యం నిజమయిందన్న మాట!' అన్నాడు ఆనందంతో మెరిసి పోతున్న కనులతో మాధవినే చూస్తూ.

'ఏం? రావని పందెం వేశావా? బావా?' అన్నదామె నవ్వుతూ.

'వేశానో లేదోగాని ఓడి పోయింది మాత్రం నిజం! మాధవి! నువ్వు రావనుకున్నాను'

'ఆ వోటమిలో విచారం లేదనుకుంటావా?'

'నిజమే! కొందరి ముందు జీవితాంతం వోడిపోవాలనిపిస్తుంది ఎందుకో చెప్పలేము ఆ వోటమిలోనే ఎంతో ఆనందం లభిస్తుంది.'

'ఇంతకూ ఎవరిని గురించో ఈ ఉపన్యాసం?' అన్నది మాధవి.

'ఎదుట దేవతలుంటే ఎక్కడో వున్న వాళ్లనుగురించి ఎందుకీ కంఠశోష?'

'ఆడవాళ్లను పొగిడితే అప్పని పని అంటూ వుండదు' అన్న సంగతి విన్నావేమిటి? బావా!'


'ఏం? వినిగాని చేయలేనంత బలహీనత వుందేమిటి? ఈ బావలో?'

'ఏమో! నాకెలా తెలుస్తుంది?'

'తెలిసీ తప్పించుకునేవాళ్లను ఏ రకం దొంగలనాలో?'

'ఏ రకం అయినా వాళ్లను శిక్షించే వాళ్లు మాత్రం అంతకన్నా పురానా దొంగలే అయివుండాలి' అన్నదామె

ఆ పరిహాసోక్తులతో ఆ రోజంతా ఆ భవనం సంతోషంతో నిండిపోయింది.



రాజ్యలక్ష్మమ్మగారెంతో ఆనందించారామె రాకకు ఆమెకు కన్నబిడ్డలా సేవజేస్తోంది మాధవి

వయోభారంతోపాటు వ్యాధి కూడా కొండంతగా పెరిగి కూర్చుంది అందుకే ప్రతి చిన్న పనికీ మాధవిపైనే ఆధారపడ వలసి వస్తోంది. ఎంతో నోచుకునేవామె అలా మాధవి కన్నబిడ్డలా, కంటికి రెప్పలా చూసుకుంటున్నందుకు.

'నీ ఋణం తీర్చుకోలేనేమో తల్లీ!' అన్నదామె గ్లూకోజు నీళ్లు త్రాగుతూ.

'నిజమేనమ్మా! మాధవికి చాలా ఋణ పడే వున్నాం మనం' అన్నాడు అపుడే వచ్చిన రాజశేఖరం.

'నావ మాటలు నమ్మకత్తయ్యా!' అన్నదామె ఏదో భావాన్ని స్ఫురింపచేస్తూ

'ఎందుకనో?' అన్నాడతడు

'నిలకడ లేనివాళ్ల మాటల్ని నమ్మి మోసపోవడం నా కింకా అలవాటు కాలేదు బావా!'

ఆమె తనలోని బలహీనతను ఎత్తి పొడుస్తోందని గ్రహించాడతడు. వెంటనే మాట్లాడలేకపోయాడు బాధ కెరటంలా విరుచుకుపడిందా కన్నులలో.

'అలవాటు చేసుకోవద్దు మాధవీ! దాని వలన నష్టం ఎంతో వుంది' అన్నాడు మెల్లిదిగా.

అతని మనస్సు నొచ్చుకున్నదని గ్రహించిందామె అందుకే అతని వుదాసీనతను పోగొట్టడానికి పరిహాస మేఘాన్ని సృష్టించింది వెంటనే—

'మనకు తెలియకుండానే ఒక్కోసారి నమ్మేస్తాం! నష్టపోయినా ఆ అను భూతి మధురంగా నిలిచిపోతుంది అయినా నీ మాట నేను వినను బావా! మాటల తోనే పొడిచివేస్తావ్!'

'ఇదేమిటి? ఈ ఆయుధాన్నెక్కడ నుంచి తెచ్చావ్! చూడమ్మా! మాటల తోగుచ్చుతోంది నన్ను' అన్నాడతడు తల్లికి ఫిర్యాదు చేసుకుంటూ

ముసిముసిగా నవ్విందామె కొడుకు తల నిమురుతూ.

'పిచ్చి నాయనా! మాధవి మాటకు ఎదురు చెప్పగలవేందుకు? ఏమాత్ర మైనా నిజమే వుంటుందా మాటల్లో!' అన్నదామె.

'అహో! నిన్నుకూడా తనవైపే వేసుకుందన్నమాట సాక్ష్యం బలంగా వుంటుందని.'

'బలవంతంగా మాత్రం గాదులే బావా!'

'ఏమో ఎవరు చూశారు ?!'

'పోనీ వో డిటెక్టివ్‌ని పిలిపించుకో రాదూ!'

'అమ్మ బాబోయ్! అంత సాహసం చేయలేను నువ్వీ యింట్లో రాజ్యం చేస్తున్నంత వరకు.'

'చూడు! అత్తయ్యా! బావ ఏమంటున్నాడో ?' అన్న దామె.

'అదిగో! అమ్మతో ఫిర్యాదు చేసుకో గూడదమ్మాయ్! అపుడది యుద్ధానికి దారితీస్తుంది.'

'నాకు సైన్యం లేదు బావా! యుద్ధం జేద్దామన్నా! ఇక వంట యింట్లోనుంచి రెండుగిరి టెలూ.ఓ నాలుగుచెంబులూతప్ప!'

'అయ్య బాబోయ్! ఆ రకం ఆయుధాలతో నాపైకి రాకు మహాతల్లీ!'అంటూ లేచి జారిపోతున్నట్లు వడి వడిగా నాలు గడుగలు వేశాడతడు

ఆ అత్తాకోడళ్లు నవ్వుకున్నారు నిండుగా.

ఆ రాత్రి ఆమె ప్రశ్నించింది—

'ఏం ? బావా! హాస్పిటలు పూర్తిగా మూతబడి పోయిందే' అంటూ !

'ఏమో ! మాధవీ! నాకిక రోగుల్ని చూసేంత ఓపిక లేదు అయినా ఎందుకా ప్రయాస నాకు ?!' నిరాశ వెల్లువలై దూకిందతని స్వరాన.

'ప్రయాస!! అదేం మాట బావా ?! తోటిమానవుడిబాధను పోగొట్టగలిగేచేతులు ముడుచుకోవడం స్వార్థమే అవుతుంది!'

అతడు మౌనంగా వుండిపోయాడు పైకప్పువంక చూస్తూ.

మరునాడే మాధవి ఓ పది సంవత్సరాల పాపను వెంటబెట్టుకుని శేఖరం దగ్గరకు వచ్చింది.

'ఈ పాపనోసారి చూడు బావా! ప్రొద్దుటినుంచి కడుపు నొప్పితో బాధపడుతోంది. చూడలేక నేనే తీసుకు వచ్చాను' అన్ని ప్రక్కయింటివారి పాపను కుర్చీలో కూర్చోబెట్టి.

అతడు పరీక్ష చేసి రెండురకాల 'టాబెట్స్' వాడమని చీటీ వ్రాసి యిచ్చాడు.

మనుషులూ...

సాయంత్రమే ఆ పాప 'కడుపునొప్పి నీ మందుతో తగ్గిపోయింది డాక్టరు మామయ్యా!' అంటూ వచ్చింది హుషారుగా.

అయితే 'మంచిదేగా!' అన్నాడతడు. అంతలోనే మాధవి వచ్చింది.

'బావా! మన క్రి ంద వాటాలోని మామ్మగారికి మంటలు జ్వరమట పాపం! ఓ సారి చూసివద్దాం రా!' అంటూ స్టెత స్కోపుతీసి, బూజు దులిపి అతనిచేతి కందించింది. వెళ్లక తప్పలేదతనికి ఆ మామ్మగారిని చూసి మందులు వ్రాసియిచ్చి, పది రోజులవరకు ప్రతి వుదయమూ వెళ్లి పరిస్థితిని పరిశీలించేంత వరకు మాధవి కూర్చోనీయలేదు తిన్నగా.

ఆ లోపల మరో తాతగారిని ఆహ్వానించింది. 'ఆరోగ్యం బొత్తిగా పాడయి పోయింధిబావా! ఓ సారి చూడు!' అంటూ

మరోసారి 'ఈ తమ్ముడికి జలుబు పట్టుకుని వదలడం లేదట!' అంటూ వో కుర్రాడిని వెంటబెట్టుకు వచ్చింది.

'పడుకున్నావా! బావా! వో నిమిషం కాస్త ఆ నిదుర నలావుంచి యిలా రాగలవా! మా చెల్లాయికి తలనొప్పి విపరీతంగా వుంది!' అంటూ అపుడే కనులు మూతలు పడుతూన్నా లేపి కూర్చోబెట్టేందా రాత్రి పదిగంటలకి.

'అబ్బా! ఈ చలితో చస్తున్నానే! ఇదేమిటి ? ఇంత జ్వరం వుంది ?! బావా!' అంటూ బాణంలా శేఖరం గది లోకి దూసుకు వచ్చింది.

'ఏం ? మహాతల్లీ! దీనజన సేవ ప్రారంభమైందా మళ్లీ! ఏ మామ్మగారిని భుజాలమీద ఎక్కించుకుని వచ్చావు!' అన్నాడతడు.

'ఎవరినీ తీసుకు రాలేదు నాయనా! మాధవికే జ్వరంగా వుంది ప్రొద్దుటినుంచి' అంటూ తల్లి లోనికి వచ్చింది.

'అలాగా! మరి నిలబడే వుంటుం దేమిటీ! ఎవరికో జ్వరమైనట్లు!' అంటూ అతడు వెంటనే నాడి చూసి నౌకర్ని కేకవేసి మందులు వ్రాసి యిచ్చి బజారుకు పంపించాడు త్వరగా తీసుకు రమ్మని'

రాజ్యలక్ష్మమ్మగారి ఆరోగ్యం కొంచెం తేరుకుంటున్న సమయంలోనే మాధవి పడక వేసింది.

ఇరవై రోజుల వరకూ జ్వరం వదలనే లేదు. అన్నాళ్లూ రాజశేఖరం యింటిని హాస్పిటలుగానే చేసివేశాడు మందులు కొన్ని తెచ్చి బీరువాలో వుంచాడు ఓ నర్సును పిలిపించాడు. హాస్పిటలునుంచి కావలసిన మందులన్నీ తెప్పించాడు మరో నౌకర్ని నియమించాడు అంతకు మునుపు వున్న వాడు 'ముసలివాడు త్వరగా పనిచేయలేడు' అంటూ

ఎపుడో బారెడు ప్రొద్దెక్కిన తర్వాత లేచే అతడు అయిదుగంటలకె లేచి స్నానపానాదుల్ని కూడా పూర్తి చేసుకుంటున్నాడు. తల్లికూడా కావలసిన వస్తువుల్ని అందించుతున్నాడు.

'మాధవీ! గ్లూకోజు త్రాగావా ? ఆ టాబ్లెట్ వేసుకున్నావా! అరే! ఏదీ! ఆ నర్సు అపుడే వెళ్లిపోయిందా ?' రాముడూ! ఈ పళ్లరసం తీసి అమ్మగారికిచ్చి వెళ్లు! ఇదేమిటి!! ఫాన్ చెడిపోయిందే! బాగు జేయించాల్సిందే!' అంటూ హడావిడిగా అందరినీ, అన్ని విషయాలనూ చూడటం ఆరంభించాడు

(ఇంకా ఉంది)

"వెజిటబుల్ బాత్ అంటే యిష్టం"



నటి వాణిశ్రీ నేటి బిజీ ఆర్టిస్టుల్లో ఒకర్తె ఆమెకు ఖాళీ దొరికితే ఏంచేస్తుందో తెలుసా ? వంటింట్లోకి వెళ్తుంద నస్టాప వెలిగిస్తుంది. టొమాటో, ఎర్ర గడ్డలు, వుర్లగడ్డలు ముక్కలు చేసి తగినంత వుప్పుకారం వేసి, పచ్చిమిరపకాయలను జోడించి వెజిటబుల్ బాత్ తయారు చేస్తుంది. ఆమె చేసే వెజిటబుల్‌బాత్‌ను తినడానికి చాలామంది పరుగులు తీస్తున్నారని కూడా తెలిసింది. — శ్రీనివాస్

ఆత్మహత్య



ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య

మానవుని జీవితంలో కష్టాలతోపాటు సుఖాలూ వస్తూంటాయి. సుఖాలు కలిగినప్పుడు సంతోషించడం, కష్టాలు కలిగినప్పుడు మనస్సులో బాధపడడం పరిపాటి. సుఖదుఃఖాలను సమానంగా చూచుకోవాలనీ సుఖంలో సంతోషాన్ని వెల్లడిచేయకుండానూ, కష్టం వచ్చినప్పుడు సహనం చూపుతూనూ ఉండాలనీ ఆప్తులు చెపుతూ వుంటారు. ఈ ఆప్త వాక్యాన్ని ఆచరణలో పెట్టడం అసాధ్యంగానే ఉంటుంది.

మనుష్యమాత్రుడు సుఖదుఃఖాలకు అతీతుడుగా వుండలేడు మనస్సు వాటికి లొంగి, వాటి అనుభవాన్ని పొందడం సర్వసాధారణ మయినదే! అయినా కొందరు కాస్త సుఖానికి—తాము ఇతరుల కంటే ఎంతో గొప్ప అనుకోవడమూ, కాస్త దుఃఖానికి చెప్పలేనంత బాధను పొందడమూ కనపడుతున్నది. దీనికి మనో దౌర్బల్యమే కారణం!

దుర్బలమైన మనస్సుగల వ్యక్తికి చిన్న సమస్య అయినా పెద్దగా కనబడుతుంది. దాన్ని పరిష్కరించుకునే మార్గం ఏమీ కనబడదు పలతపాటు అధికమై ఎట్టి సాహసానికయినా వ్యక్తి సిద్దపడడం సంభవిస్తుంది. అట్టి అనాలోచిత సాహసం ఫలితమే ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకుంటే సమస్య పరిష్కార మవుతుందని అనుకోవడం వట్టి భ్రాతి 'బ్రతికి వున్నప్పుడే దేనినయినా సాధించాలిగాని చచ్చి సాధించేదేమిటి?' అనే సామెత ప్రసిద్ధంగా ఉన్నది.


ఆత్మహత్య చేసుకోవడంవల్ల సమస్య తీరకపోవడం అటుండగా చాలా కొత్త సమస్యలు బయలుదేరుతాయి అది ఆత్మహత్యా, లేక యితరులు చేసిన హత్యా అని నిర్ణయించడంలోనే ఒక సమస్య ఏర్పడుతుంది అనుమానాల పైని కొందరు వ్యక్తులను — అనపరాధులను చిక్కులలో పెట్టడం, బాధించడం జరుగుతుంది. ఆత్మహత్య చేసుకున్నవారి బంధువులు ఎంతో బాధపడతారు గదా! అంతేకాక దీని మూలంగా ఎన్నో చిక్కులు ఏర్పడతాయి.

ఏదో సమస్యను తీర్చి, తన సంకల్పాన్ని సాధించడానికి నిరశన దీక్ష పూనడం యిప్పట్లో ఒక ఆచారమై పోయింది. అది చాలాచోట్ల ఆత్మహత్యకు దారి తీస్తుంది. దీక్ష పూనినవారు మరణించినందువల్ల సమస్య తీరిపోతే కొంత మేలే! అలా జరగడం లేదు. సమస్య సమస్యగానే ఉండి పోతున్నది.

మనం ఏదైనా చిక్కయిన లెక్కను పలకమీద వేసుకుని, దాన్ని సాధించడానికి పూనుకున్నామని అనుకుందాం. ఎంత ఆలోచించినా, ఏ విధంగా చూచినా ఆ లెక్క తేలదు. మనస్సుకు ఎంతో చికాకు కలుగుతుంది. నిరుత్సాహం యేర్పడుతుంది. ఆ లెక్క తెగలేదే అనే ఉడుకుబోతుతనం కొద్దీ పలకమీద ఉన్నదాన్ని చెరిపి వేస్తాం. చెరిపి వేసినంత మాత్రంలో ఆ సమస్య తీరుతుందా? లెక్క సరిగా వస్తుందా? అదే విధంగా ఆత్మహత్యవల్లకూడా సమస్య తెగదు—ప్రయోజనం వుండదు.

పూర్వం యెప్పుడో సహమగనం వుండేది—అంటే భర్త మరణిస్తే భార్య కూడా అగ్నిలోపడి మరణించడమన్న మాట. అది ఆత్మహత్యకు మరొక పేరనేభావంతో ప్రాచీన కాలంలోనే అది నిషేధించబడింది.

ఏవైనా సమస్యలుంటే వానిని తీర్చడానికి బ్రతికివుండే ప్రయత్నించాలి. చచ్చి సాధిస్తామని అనుకోవడం శుద్ధ పొరపాటు. జీవితం ఎంతో విలువైనది! అట్టి విలువైన దాన్ని తేలికగాచూచి అలక్ష్యం చెయ్యడం అవివేకమే అవుతుంది.





శ్రీపతి

'ఆ చింతచెట్టుకింద లెఫ్టుకి తిప్పు' అన్నాడు క్లీనర్ నర్సిములు. పద్దెనిమిదేళ్ల వాడి గొంతు లారీ ఇంజన్ మోతలో వెల్డింగ్ ధ్వనిలాగ మోగింది.

బ్రేక్‌మీద పాదాన్ని నొక్కి 'ఏవీ ఎక్కడ —ఒక్క ... కొడుకూ కనబడ్డు' ఎవరూ కనిపించక పోయేసరికి విసుక్కున్నాడు. లారీ లైట్‌లో కనిపించినంత మేరా వెతికె సిమ్మాద్రి.

కొబ్బరికాయలు లోడ్ ఎక్కించుకు పోవడానికి వచ్చింది లారీ. సిమ్మాద్రికి ఈ రూట్ కొత్త. నర్సిములు ఆ పమన్న దగ్గర కొబ్బరికాయల రాశి కనిపించలేదు. లోడ్ చేసే లేబరూ లేదు. దారితప్పి ఈ ఊరు చేరామేమో అనిపించింది.

'హార్న్ కొట్టు' అని నర్సిములు చెప్పటమూ, చెవులు గింగుర్లెత్తి పోయేట్టు సిమ్మాద్రి హార్న్ కొట్టడమూ ఒకేమారు జరిగాయి. చీకటి. ఊరు ఎక్కడుందో ఏమిటో. మనుషుల అలికిడి ఏమీ లేదు. దానికితోడు అప్పుడే నక్కలు ఒకటి తర్వాత ఒకటి ఊళలు అందుకున్నాయి. అడవుల్లో కొండల్లో ఏజెన్సీ ఏరియా అంతటా అటు పాలూరు లైన్‌లో ఏళ్ల తరబడి తిరిగినా భయం లేకపోయింది కాని ఈ నక్కలు ఊళలకి గుండె కొట్టుకున్నది. మనిషి చచ్చిపోయినప్పుడు చుట్టూ ఉన్న బంధువులు గొల్లున ఏడిచినట్లనిపించింది.

'ఇక్కడ ఈ వూళ్లోనేనా లోడింగు?'

నర్సిములు ఈ రూట్‌న గత రెండేళ్ల నించి తిరుగుతున్నాడు. మానేజర్ చెప్పినంత మట్టుకు ఇదే ఊరని గుర్తు.

'ఇంజి నాపు' అని నర్సిములు కిందికి దూకాడు.

శ్రీకాకుళం నించి డెబ్బయి మైళ్లు వచ్చి సోంపేటలో ఎరువుల బస్తాలు దించి మరో పదిమైళ్లు పరుగెత్తి చివరికి ఈ చింతకింద ఆగింది లారీ. ఇక్కడ లోడింగ్ అయిపోయినాకా మరోగంటలో మళ్లీ సుమారు ఎనభై మైళ్లు పరుగెత్తాలి.

సిమ్మాద్రి బీడీ తీసి అగ్గిపుల్ల గీసి వెలిగించాడు. నోటినిండా పొగపీల్చిమింగాడు. నెలదినాలుగా పెరిగిన గెడ్డాన్ని గోక్కున్నాడు. ముఖంమీది చెమట్ని తుడుచుకుని నుదురుమీద పడుతున్న జుత్తుని వేళ్లతో వెనక్కి దువ్వుకున్నాడు.

'చంద్రన్నా చంద్రన్నా'

లారీ హార్న్‌కంటే తన గొంతే నయమన్నట్టు అరచి పిలిచాడు నర్సిములు.

సీట్‌నించి దిగకుండా చూస్తున్నాడు సిమ్మాద్రి.

అంతకుముందు పడిన వానకి చెట్ల ఆకుల వాసన రేగింది. దానికి రాత్రిపూల వాసనలు తోడయ్యాయి. వాటితో గాలి చిక్కబడి మత్తెక్కిస్తున్నది. కీచురాళ్లు తడిసినందుకు చస్తున్నట్టు అరుస్తున్నాయి. ఆకాశాన్ని చుక్కల్ని కప్పేస్తున్నాయి కొబ్బరితోటలు.

'ఇది వూరా అడివా ?' మళ్లీ విసుక్కున్నాడు సిమ్మాద్రి.

ఆ బండిలో సిమ్మాద్రితో రావడం నర్సిములుకి ఇష్టం లేదు. పోలీస్ ఆఫీసర్ ఎవరో ప్రొప్రయిటర్ స్నేహితుడు బదిలీ అయిన సందర్భంలో నర్సిములు లారీ ఆ లగేజ్‌లో అటు రాజమండ్రి వెళ్లింది. సిమ్మాద్రికి ఈ రూట్ కొత్తని నర్సిములుని ఈ బండికి పంపించాడు మేనేజరు.

సిమ్హాద్రి అంటే స్ట్రాఫ్‌కోపడదు. అందరి దగ్గరా అప్పులు చేస్తాడు. తీర్చడు. మందితో కలవడు ఏ చందాలూ ఇవ్వడు ఎప్పుడూ నవ్వడు. షెడ్‌లోకి వస్తే మెకానిక్‌తో పోట్లాట. ఆఫీస్‌లో గుమస్తాని తన్నబోయాడు ఆర్నెల్ల కిందట వేరే కంపెనీ డ్రయివర్‌ని చితకతన్నాడు. వీటన్నిటి వలన సిమ్హాద్రి అంటే నర్సిములుకి ఓ పక్క భయంకూడా.

'ఎల్లు వూళ్ళోకెళ్లి ఏమయిందో చూడు' అన్నాదు సిమ్హాద్రి.


నర్సిములు ఊరువేపు నడిచాడు.

తొందర పడుతువ్నాడు సిమ్హాద్రి. లోడింగ్ ఎంత తొందరగా అయిపోతే అంత తొందరగా పోవచ్చు. మూడుగంటల్లో బండిని గోడౌన్స్‌దగ్గర వొదిలేయొచ్చు. ఇంట్లో చావుగడియల్లో ఉంది నీలమ్మ. ఎవ్వరూ తోడు లేరు ఇరుగూ పొరుగూ ఉన్నా లేనట్టే.

నీలమ్మ మతిపడ్డప్పుడల్లా గుండె రంపపుకోత పెట్టుంది. చేజేతులా చంపేస్తున్నాడు చచ్చిపోతున్నది. ఇంక బతకదు. తను వెళ్ళేసరికే—ప్రాణం విడిచి ఉంటుంది. రెండువారాల క్రితమే డాక్టరు ఒకటి రెండు రోజుల మనిషి. లాభంలేదు అన్నాడు. ఏ రోజు కారోజే చచ్చిపోతుం దనుకున్నాడు. కాని ఇంక బతకదు తొందరగా వెళ్ళాలి తను ఇప్పుడంటే ఇప్పుడు అక్కడుండాలి. అనుకోకుండా ఇంజిన్ స్టార్ట్ చేసాడు తెలివి తెచ్చుకుని ఆపాడు. మళ్లీ హార్న్ కొట్టాడు. నర్సిములు ఊరు చేరాడో లేదో ఆ ఊరు ఎక్కడుందో. ఎవరూ కనబడరు. ఈ రాత్రి లోడింగ్ ఉండదా కొంపతీసి. భయంగా ఉంది ఆ ఊహ. ఇలాంటి పాడు ఊహలు వస్తాయి కొన్నిసార్లు. అవి నిజమూ అవులాయి. లోడింగ్ కాదా ఇప్పుడు. టయిం ఇంకా ఎనిమిదికాదు. అంతా రడీగా ఉంటే అరగంట పని పన్నెండుకల్లా ఇల్లు చేరిపోయేవాడు. గొంతు తడి ఆరిపోతున్నదన్నా నీళ్ళు అందించేవాళ్ళు లేరు ఇంట్లో. డ్యూటీకి రాకపోతే మేనేజర్ తిట్టాడు. బత్తా దొరకదు. బీడిముక్కకి టీ నీళ్లకి దిక్కు ఉండదు

లారీ లైట్ తీసేసాడు. సీటుదగ్గరి లైట్ కూడా. స్మశానంలో ఉన్నట్టుంది. అన్నీ రాకూడని ఊహలు. నీలమ్మ పాడిని ఎవరో వెనక మోసుకొస్తున్నట్టు కొత్త కుండలో నిప్పులు పట్టుకుని తను ముందు నడుస్తున్నట్టు. చితి కాలుతున్నట్టు. నెత్తురు మరిగి చర్మం పేలుతున్నట్టు. దాని పెద్ద జుత్తు కాలిపోతున్నట్టు.

ఆ ఊహాల్తో మోటారు టైరులాంటి సిమ్హాద్రి కూచున్నదగ్గరే నీరు నీరయిపోయాడు. వాడి కళ్లల్లో కన్నీళ్లు తిరిగాయి. ముక్కు తడయింది. గొంతులోకి దుఃఖమొచ్చింది. దేముడా దేముడా అన్నాడు.



స్వామి నీవు తప్ప దిక్కెవ్వరూ లేరు అని పదే పదే అనుకున్నాడు. పెళ్ళాన్ని కాపాడమని మొక్కుకున్నాడు.

ఎవర్నో ఒకణ్ని తీసుకుని నర్సిములు వస్తున్నాడు. బయటికి తలపెట్టి 'లోడ్ లేదా?' అన్నాడు. లేకుండా ఉంటే ఇప్పుడే బండి తిప్పేస్తాడు. లోడ్ లేకుండా పోవాలి. దేవుడు వరమిచ్చినంత. చాలా బాగుండును

'లోడ్ వూళ్లోపల ఉంది. నక్సలైట్లేటి' అన్నాడు నర్సిములు.

'కమ్యూనిష్టోళ్ల బయము. రోడ్డుకి రావొద్దన్నాడు పెసిరెంటు' అని నర్సిములుతో వచ్చినవాడు కొత్త డ్రయివర్‌ని చూసి 'ఇయ్యాళ దరమన్న రాలేదా?' అని అడిగాడు నర్సిముల్ని.

సిమ్హాద్రికి చిరాకయింది. లారీ వచ్చి లోడ్ చేసుకుని పోయేదానికి కమ్యూనిష్టులు ఏం చేస్తారు. దీనికోసం బండిని ఊళ్ళోకి తీసుకెళ్ళాలి. ఆ చిరాకుతోనే 'కమ్యూనిష్టోళ్లు కొబ్బరి తోటలెత్తుకుపోరూ?' అన్నాడు.

'ఏమో ఎవుడికి తెల్సు? ఆళు అన్నీ తీసుకుంతా రంతన్నారు'

ఫకాలున నవ్వాడు నర్సిములు,

'అదికాదు నర్సింగులూ ఆళ్ళు ఊగా బాగ్గెమంతుల డబ్బూ దనమూ బంగారమూ ఒకటేమిటి అంతా తీసుకుంటున్నారు. మొన్నేమయింది ఎరికా—

ఆ బోరెంకలో ఆ ఇంటిలోన ఒక్క బియ్యంగింజ మిగల్సలేదంతే నమ్ముతావా?' అన్నాడు మళ్ళీ అమాయికంగా,

నర్సిములు బండెక్కి 'సరిసరి. మాటలు తర్వాత. రా.' అని వాడినికూడా ఎక్కించు కుని 'ఊళ్ళోకి పద' అన్నాడు డ్రయివర్‌తో.

బీడీముక్క పారేసి ఇంజన్ సార్ట్ వేసాడు సిమ్హాద్రి.

ఊళ్ళోకి వెళ్ళే రోడ్డు బాగా లేదు. అంతా ఇసిక పైగా పెద్ద డౌను. తర్వాత పెద్ద అప్పు. సన్నటి రోడ్డు ఊరు దగ్గరవు తున్నకొద్దీ కంపు.

రైటుకి కొయ్యి. లెఫ్టుకి కొయ్యి. అని చెప్తూ తిన్నగా మండంపం దగ్గర ఆపిం చాడు నర్సిములు. దగ్గర్లోనే కిందటి గాలివానకి సగం వొరిగిన స్కూల్ బిల్డింగ్ ఆ వరండాలో పోలీసులు. వాళ్ళదగ్గర తుపాకులు. కొందరు యూనిఫారమ్‌లో, ఇంకొందరు సివిలియన్ డ్రెస్‌లో. వంట చేసుకుంటున్నట్టుంది. ఆ స్కూల్ దగ్గర్లోనే తూర్పు పక్క కొబ్బరికాయల రాశి. వానకి తడవకుండా కమ్మలు కప్పారు.

'చంద్రన్నా లోడింగ్ అరగంటలో అయిపోవాలి తెల్సిందా. తినకుండా వచ్చి నాము, లేటయిపోతుందని. తొందరగా వెళ్తే సోంపేటలో—' అన్నాడు నర్సిములు బండి దిగుతూనే.

తీర్పు

కూలీలని తీసుకు రావటానికి చంద్రన్న వెళ్ళాడు.

మండపం దగ్గర పది పదిహేనుగురు జనం పోగయ్యారు. అక్కడ తిగెకి పెట్రో మాక్సులైట్ వేలాడుతున్నది. తిళ్ళు అయిన తర్వాత సభ ఉందట. నక్సలైట్ల మీదికి ఎదురు తిరగడం ఎట్లాగో పెద్ద మనుషులు, ప్రశిడెంటు చెపుతారట.

సిమ్హాద్రి లారీ సీట్‌నించి కిందికి దిగలేదు. మరొక బీడీ వెలిగించాడు. అటు పార్వతీపురం పాలకొండ పాతపట్నం ఆ ఏజెన్సీవేపు మాత్రమే పోలీసు లున్నారు అనుకున్నాడు గాని ఈ మారుమూల ఊళ్ళల్లోనైతం పోలీసులు ఉంటారనుకో లేదు. అక్కడికి పదిమైళ్ళ దూరంలో ఎక్కడా కొండల్లేవు. అడవులూ లేవు. మరెమో కమ్యూనిష్టులు కొబ్బరికాయ లెత్తుకు పోతారని వాటని ఊళ్ళో వేయిం చారు.


అమ్మా అక్కాచేసి బూతులు తిట్టు న్నాడు సిమ్హాద్రి. తనని ఈ రూట్‌కు పంపినందుకు మేనేజర్ని తిట్టాడు. ఎరు వులు అన్‌లోడ్ చేస్తుంటే వర్షం పట్టు కుంది. అందుకు వర్షాన్ని తిట్టాడు. ఇక్కడికి వచ్చేసరికి రోడ్డు మీద కాకుండా కాయ ఊళ్ళో వేయించాడు ప్రశిడెంటు. అందుకు ప్రశిడెంట్‌ని తిట్టాడు. మీటింగ్ జరుగుతున్నదని చప్పాడు. చేయొద్దని లోడ్ చేస్తున్న కూలీలని తిట్టి పని ఆపించాడు ఓ పెద్దమనిషి. ఆ పెద్ద మని షిని తిట్టాడు. ఆ మీటింగుని రెండు గంటలు సాగదీసారు గ్రామపెద్దలు. వాళ్ళని తిట్టున్నాడు. నేలమీద కొబ్బరి కమ్మమీద కూచుని ఆ తిట్లన్నీ వింటున్నాడు నర్సి ములు. ఎవళ్ళెవళ్ళనో తిట్టున్నా ఆ తిట్లన్నీ తనకే తగుల్తున్నట్టున్నాయి నర్సిములుకి.

'నా పెళ్ళాం చచ్చి పడుంటుందిరా అక్కడ. దానిశవాన్ని ఏ కుక్కో ఈడ్చుకు పోకుండా కాపలా కాయడానికన్నా ఈ రాత్రికి అక్కడి కెళ్ళాలి. నర్సిములూ లోడింగ్ చేయించు. చంద్రన్నా — ఇప్పుడన్నా లోడింగ్ చేయించు. వెళ్ళాలి బేగి—' అని సగం ఏడుపు గొంతులోనూ సగం ఉక్రోషం తోనూ వొత్తి చెప్పాడు సిమ్హాద్రి.

'ఏం సెయ్యను డయివేరు బాబూ పెద్ద మనుషులంతా నీ ఎదటే తిట్నారు సూసి నావు కదా. మాకు పని సెయ్యాలని లేనా కూలి పైసలు మాకు సేదా?'

ఆ రోడ్డుమీదే కాయలు వెయ్యించి ఉంటే ఇంత కాకపోయేది.

ఆ ఊళ్ళో పెద్ద భూస్వాములకు నక్స లైట్లు నోటీసు లిచ్చారు. ఎప్పుడు ఏరాత్రి వచ్చిపడతారో తెలీదు. పోలీసులు వచ్చి కాపలా ఉన్నా గ్రామస్థులు సాయ పడితేనేగాని వాళ్ళు ఏం చేయలేరు. వూళ్ళో నాలుగయిదు కుటుంబాలు తప్పించి మిగిలినవాళ్ళు పట్టించుకోవడం లేదు సరి కదా ఆ నక్సలైట్లతో కలిసిపోతున్నారు. వాళ్ళకి గుట్టూ మట్టూ అందిస్తున్నారు. ఊళ్ళో వాళ్ళని కట్టుదిట్టం చేయక పోతే పరిస్థితులు చేతులు జారిపోయేట్టు ఉన్నాయి. అందుకోసం సభ చేసారు. పదహా రేళ్ళు దాటిన మగాళ్ళంతా రాత్రంతా ఊరుచుట్టూ కాపలా కాయాలని చెప్పారు. ఏ మాత్రం అలికిడి తెలిసినా ఊరు జన మంతా కత్తులూ కర్రలూ గొడ్డళ్ళు బల్లేలుతో ప్రశిడెంట్ ఇంటి దగ్గరికి రావాలి. ఎదురు తిరగాలి. చంపాలి. వాళ్ళ సమాచారం తెలిస్తే పోలీసులకి చెప్పాలి. దొరికితే పట్టుకుని పోలీసులకి అప్ప జెప్పాలి. ఊళ్ళోవాళ్ళు ఎవరు రాకపోయినా



వాళ్ళకి తప్పువేస్తారు. కమ్యూనిష్టుళ్ళతో కలుస్తున్నట్టు తెలిస్తే వాళ్ళ ప్రాణాలు దక్కవు. రాత్రి చీకటి పడిందగ్గర్నించి ఊరు కాపలా ఉండాలి. అదీ పెద్దమనుషులు చెప్పింది.

చెప్పినదంతా వినిహూడా చంద్రన్న వెళ్ళి ప్రెసిడెంట్‌ని అడిగాడు. 'రేప్పొద్దుల. ఇప్పుడు వీలుకాదు' అని పంపాడు ప్రెసిడెంట్. మళ్ళీ అడగటానికి గుండెల్లేవు చంద్రన్నకి.

పోలీసులు తుపాకులతో గంటకీ అర గంటకీ వీధుల్లో గస్తీ తిరుగుతున్నారు. టార్చిలైట్లు పట్టుకుని. ఊరంతా చీకటిగా ఉంది.

'మేష్టరుతో చెప్తే ఏమైనా సాయం చేయగల్డు' అన్నాడు చంద్రన్న తళుక్కున ఆలోచనవచ్చి. చంద్రన్నతో మేష్టరు దగ్గరికెళ్ళాడు నర్సిములు. పరిస్థితి అంతా విప్పి చెప్తే విని 'ఇంటిదగ్గర ఇప్పుడు ప్రెసిడెంట్ ఉండడుకదా ?' అని ఒకసారి చేతివాచీ చూసుకున్నాడు. 'లాభం లేదు. అయినా వెళ్ళి మాటాడండి. తొందరగా వెళ్తే దొరకొచ్చు. ఆ డ్రయివరే వెళ్ళి బతిమాల్తే ఒప్పుకోవచ్చు' అన్నాడు.

వాలు కుర్చీమీంచి లేవలేదు సరికదా వెళ్ళినవాళ్ళని కూచోమనలేదు మేష్టరు ప్రెసిడెంట్ బంటే ఇంత నిర్లక్ష్యం చూపించాడు. ఇక ప్రెసిడెంట్ చూడనన్నా చూస్తాడా. ఏమయినా బులెట్ లాంటి సలహా ఇచ్చినందుకు ధైర్యంతో వచ్చి సిమ్మాద్రికి చెప్పారు,

అప్పటికే పదిగంటలు దాటింది— ఊళ్ళోని తాటికమ్మల మట్టిగోడల ఇరుకుద్వారాల ఇళ్ళన్నీ నిద్రపోతున్నయి. ఉన్న ఏడెనిమిది పెంకుటిళ్ళుకూడా నిద్రపోతున్నాయి. గ్రామం నడిబొడ్డున ఉన్న రెండుమేడలు తలుపులు బిగించుకుని మంచాలమీద జాగరణ చేస్తున్నయి. అక్కడ ఉన్న మనుషులకు, పోలీసులకు కాపలా ఉన్న కుక్క కొత్త నరవాసనకి అరచింది. ముఖాలమీదికి టార్చిలైట్లు వేసి తుపాకులు సర్దుకుంటున్నారు పోలీసులు. ప్రెసిడెంట్ కంబార్లు ఎవరెవరని కేక వేసారు. ప్రెసిడెంట్ పెళ్ళాం లేచికూచుంది. ప్రెసిడెంట్ తల్లి గట్టిగా కళ్ళు మూసుకుంది. చుట్టూ ఉన్న ఇళ్ళవాళ్ళు తలుపులు దబ దబ మూసుకుని లోపల్నించి చెవులు రిక్కించి వింటూ కూచున్నారు.

'నర్సిములు సిమ్మాద్రి ఆ పరిస్థితికి తెల్లబోయారు. వాళ్ళకు ముందు ఏమీ అర్థం కాలేదు. చుట్టుముట్టిన మనుషులంతా తలో తిట్టు తిట్టి పంపించారు. అనవసరంగా అన్నితిట్లూ తిన్నందుకు ప్రాణం చచ్చిపోయింది. ఉస్సూరుమంటూ తిరిగి లారీవద్దకు వచ్చారు.

'రాత్రేళ పెశిరెంటూ ఆళూ ఇళ్ళల్లో తొంగోరు' అన్నాడు చంద్రన్న—

* * *


— ఆంత రాత్రప్పుడు ఆ ఊళ్ళో తినటానికి ఏం దొరకదు. ఆకలి — కడుపు మండిపోతున్నాది అని నర్సిములు గిల గిల తన్నుకుని గింజుకుంటున్నాడు. చూసిచూసి చంద్రన్న 'కసింత బెల్లం తెస్తాను. కొబ్బరికాయొకటి కొట్టికోవి తిను' అని వెళ్ళి బెల్లం తెచ్చిచ్చాడు.

నర్సిములు ఒక కొబ్బరిముక్కా ఇంత బెల్లమూ సిమ్మాద్రికి ఇవ్వబోతే తీసుకోలేదు. 'నాకు ఆకలొకటి ఉందా ? కంటికి నిద్ర ఉందా? ఏమొద్దు' అని చాలా నీరసంగా అన్నాడు. ఆ గొంతు దుఃఖంతో తడిసి నాని చివికిపోయినట్టుగా ఉంది. అప్పుడు సిమ్మాద్రి మీది భయాలన్నీ పోయాయి.

వాన వచ్చినప్పుడు టీకని నర్సిములు హోటల్లో దూరాడు. వాన తగ్గనీ ఆని ఆలస్యం చేసాడు, ఒక్క అరగంట ముందు వచ్చినా లోడింగ్ అయిపోయేది. అందరినీ పేరుపేరున తిట్టిన సిమ్మాద్రి తన ఊసు ఎత్తకపోవడం తెలిసొచ్చి నర్సిములు మరింత నొచ్చుకున్నాడు. ఇంటి దగ్గర తిన్నాడో లేదో సిమ్మాద్రి. మధ్య నెక్కడా టీ అన్నా తాగలేదు. ఇప్పుడు తిండిలేదు. ఈ కొబ్బరన్నా తింటే—మళ్ళీ వెళ్ళి బతిమాలాడు నర్సిములు.

'నర్సిములూ నాకు ఆకలయితే నీవు బతిమాలాలా. నీ చేతిలోది తీసుకొని తిన్నాను. వా గుండంతా కుమిలిపోతున్నాది. మందులు కొన్లేక డాక్టర్లకి ఫీజులు ఇచ్చుకోలేక పెళ్ళాన్ని చంపేస్తున్నాను. అది చనిపోయే వేళకన్నా దాని ఎదుటవుండి ఆ కళ్ళని బుగ్గి చెయ్యడానిక్కూడా నాకు' అని ఆగిపోయి మళ్ళీ 'ఎప్పుడు తెల్లారుతుందో అని తూరపు దిక్కు చూస్తూ కూచున్నాను. నీవెళ్ళి కునుకు తియ్యి. తెల్లారకముందు బండి లోడ్ చేయించు. ఆ చంద్రన్నకి చెప్పు.'

ఆ మాటలు విని మారు నోరెత్తకుండా



చత్వారం ఉంటే ఉందని ఒప్పుకుంటాను కాని లేనిదే ఉందని ఎందుకనాలి. కావలిస్తే నీ చేతిలో ఉన్న 'నవల' అక్కణ్ణించి చూపించు, అట్టమీది పేరు చదివి చూపిస్తాను

తీర్పు

మండపం మెట్లమీదికొచ్చి చంద్రన్నదగ్గర కూచున్నాడు నర్సిములు.

నర్సిములు బెల్లమూ కొబ్బరి తింటు న్నాడు.

'పోలీసోళ్లు ఉన్నారుకదా ... తుపాకులు పట్టుకొని...మల్లా ఊరా జనాన్నంతా నమ్మనడంఎం దుకు. పోలీసోళ్లకీ కమ్యూనిష్టోళ్లకీ మద్దినపడి కాలి నచ్చిపోమా నర్సింగులూ?

చంద్రన్న గొంతు బాగా తగ్గించి గాలిలోమాత్రమే పలికి అడిగాడు.

నర్సిములు మాటాడ లేదు.

'మనకీ బాముఅన్నీ వంచుతారట ఇప్పుడు నర్సింగులూ' అని ఆ మాటలికీ నర్సిములు ఏం చెపుతాడో కూడా వినకుండా 'కమ్యూనిష్టోళ్లో మనమూ కలిసిపోతే' చెవిదగ్గర నోరుపెట్టి అన్నాడు.

దక్షిణ దిక్కు సిధివించి టార్చిలైట్ నడిచి వస్తున్న కాంతి కనిపించింది నర్సి ములుకి. చంద్రన్నని వేలుతో పొడిచి చూపించాడు. చంద్రన్న గుర్తుపట్టాడు. ఒకరు మేష్టరు. రెండోవాడు జగ్గన్న. మేష్టరు గన్‌లాగ సన్నగా పొడుగ్గా ఉన్నాడు. జగ్గన్న లోడ్ ఎక్కించుకున్న లారీలాగ బరువుగా ఎత్తుగా ఉన్నాడు.

టార్చిలైట్ వెలుతురు ముందు లారీ మీద—తర్వాత కొబ్బరికాయల రాశిమీద—తర్వాత స్కూల్ వరండా పోలీసులమీదా తుపాకులమీదా—ఆ తర్వాత మండపం మెట్లమీద కూచున్న నర్సిములూ చంద్రన్నలమీదా—తిరుగుతూ పడింది. వాళ్లను చూడటంతోనే కూచున్నవాడల్లా లేచి నుంచున్నాడు చంద్రన్న.

'నర్సింలూ డ్రయివరేడి డ్రయివరు???' దూరంనించే అడిగాడు మేష్టరు.

డ్రయివర్ అవసరం ఏదో వచ్చిపడి నట్టుంది.

నర్సిములు కూడా నుంచుని 'ఎందుకు?' అన్నాడు.

జగ్గన్న ఖరీదయిన మనిషిలా కన బడ్డాడు. నుదుట సగం చెరిగిన నామం. నిమ్మకాయలు నిలబెట్టటాని కన్నట్టు మీసాలు. కిల్లీ నమిలి నమిలి గారపట్టి నల్లబడ్డ పళ్లు. తాగినవాడి కళ్లలాగ ఎర్రబడ్డ కళ్లు.

'అవసర మొచ్చింది. ఎక్కడున్నాడేడి ?'

'సీట్లో పడుకున్నాడు. ఈ డ్రయివర్ ధర్మన్న కాడు. ఈ రూట్ కి కొత్త. కోపిష్టి మనిషి —'

నర్సిములు చెప్పడం ఆపలేదు. సీట్లో అన్నమాట చెవిని పడటంతోనే లారీ వేపు నడిచారు. మిగిలిన మాటలు విన్నట్టు లేదు.

లారీ సీట్లోకి ఎక్కే తలుపుదగ్గరికెళ్లి 'డ్రయివరూ డ్రయివరూ' అని మేష్టరు పిలుస్తున్నాడు. తలుపుమీద ఒక చేత్తో కొట్టూ, వేరొక చేత్తో లోపల లైట్ వేస్తున్నాడు జగ్గన్న.

సిమ్మాద్రిదికి...ప్రాణం కొంతసేపు ఈ మనసునీ గుండెనీ వొదిలి ఎక్కడికో పారి పోయి మళ్లీ వచ్చినట్టయింది.

'ఎవరు?' గొంతు కటువుగా.

'కొంచెం పనుంది లే'

కుక్కను కసిరినట్టు కసిరాడు సిమ్మాద్రి.

అవమానమయింది. 'తాగినట్టున్నాడు' అన్నాడు మేష్టరు జగ్గన్న చెవిలో.

మళ్లీ లేపుతున్నాడు మేష్టరు. అప్పుడే అక్కడికొచ్చిన చంద్రన్న 'డయివేరు బాబా పెశిరెంటు మావ వొచ్చినాడు తెలివి తెచ్చి కుంతావా?' అన్నాడు.

చిదరించుకుంటూ లేచాడు సిమ్మాద్రి. 'ఏమయింది?' అన్నాడు.

ఆ ధోరణి మేష్టరుకుగాని జగ్గన్నకు గాని నచ్చలేదు.

'ఒకసారి సోంపేటదాకా వెళ్లి రావాలి. ప్రెశిడెంట్ మరదలకి పెద్ద అపాయ మొచ్చింది' అన్నాడు గొంతు సర్దుకుని మేష్టరు.

'కుదరదు'

'కుదరక పోవడమేమిటి? ముందు దిగు తావా కిందికి?' రెచ్చిపోయి పోన బలం కొద్దీ మాట్లాడాడు మేష్టరు.


'కుదరదంటే కుదరదు' అని వాళ్ల మాటల్ని తీసిపారేసి మళ్లీ శరీరాన్ని సీట్లో వాల్చాడు.

'వాడు ధర్మన్న కాడండి. కొత్తవాడు కోపిష్టి మనిషి అంటే నామాట విన్లేదు మీరు' అన్నాడు నర్సిములు.

డ్రయివర్ పెడసరితనానికి జగ్గన్నకి కోపం మించిపోయింది. పని జరగాలి కాబట్టి తమాయించుకుని తగ్గాడు. 'డ్రయివరూ నీ కష్టముంచుకోను. పది రూపాయి లిస్తాను. నీతో ఈ మేష్టరొస్తాడు. నా మాట దక్కించు. కాదనకు. ఎల్లి డాక్టర్ని తీసికొని రాండి.'

ఆ ప్రాంతాల్లోకల్లా భాగ్యవంతుడు జగ్గన్న. అంత దీనంగా బతిమాలుతుంటే కూడా సిమ్మాద్రి లెక్కచేయలేదు.

సిమ్మాద్రి చాలా సేపటినించి ఏడుస్తు న్నాడు. వాడి కళ్లల్లో కన్నెర్రలూ ఇంకా తడిగా ఉన్నాయి. కన్నీళ్లతో ముఖం



చెవులూ, పెరిగిన గెడ్డమూ తడిచాయి. చెవికింద పెట్టుకున్న చేయి తడిచింది.

పెళ్ళయి ఏడాదిన్నరకంటె ఎక్కువ కాలేదు. తొలి ఆర్నెలలు అదేమిటి స్వర్గమే స్వర్గం అనుభవించారు. చేతుల్లో చుట్టుకుని చూపుల్తో సుఖాలని పిలిచే నీలమ్మ. తండ్రి చనిపోతే — తల్లి మారుమనువు చేసుకుని మొగునితో — కూతుర్నొదిలేసి — కలకత్తా వెళ్ళిపోతే — తాతదగ్గర పెరిగిన నీలమ్మ క్లీనర్ నర్సిములు అంత వయసు నించీ — లది గోచితో తిరుగుతున్నప్పటి నించీ — ఏడెనిమిదేళ్ళ నించీ చూసి — పరాచకాలాడి దెబ్బలు తిని తిట్లు తిని అవమానపడి చేసుకున్న పెళ్ళి. వయసొచ్చి నీలమ్మ సొగసులని తిర్చింది. అది సొగసు కాదు — నీలమ్మ. ఆ జ్ఞాపకాలతో ఉక్కిరి బిక్కిరిగా ఏడుస్తున్నాడు. ఆ ఏడుపుకూడా ఏడుచుకోనివ్వకుండా వచ్చి వాళ్ళు ఇబ్బంది పెడుతున్నారు. ఏడుపు గొంతునీ కన్నీళ్ళ ముఖాన్నీ దాచుకుంటూ కసురుతున్నాడు సింహాద్రి.

సింహాద్రికి చెప్పినా మాట దక్కదని ఉంటే అంటనట్లు నుంచున్నాడు నర్సిములు. డ్యూటీలో ఉన్న పోలీసులు గొడవంతా చూస్తున్నారు.

'ఇదిగో డ్రయివరూ నా చిన్నకూతురుకు ప్రాణాపాయ మొచ్చింది, డాక్టర్ని తెచ్చావో నీకు పుణ్యముంటుంది. జన్మజన్మలకి రుణపడి వుంటాన్నీకు. పాతికరూపాయి లిస్తాను. నీ కష్టముంచుకోను. ఒక మనిషి ప్రాణం కాపాడు. నీకు పుణ్యముంటుంది. నా మాట కాదనకు ?

అడుక్కుంటున్న వాడిలాగ జగన్న డ్రయివర్ని బతిమాలుతుంటే చంద్రన్న గుండె కరిగిపోయింది.

'పాతిక్కాదు పాతిక్ నేరిచ్చినా కుదరదు' అని ఖండితంగా చెప్పాడు సింహాద్రి.

నస్సెల్తైట్లు వచ్చే వేళవుతున్నదని ఒకవేపు గుండె పీకుతున్నది జగన్నకి. మరొకవైపు కూతురు ప్రాణం పోతుందేమోనని బాధగా ఉంది. ఆ భయాల మధ్య బాధలమధ్య నలిగిపోతున్నాడు. తొందరగా డ్రయివర్ని వంచాలి. అక్కడ తొందరగా వెళ్ళటానికి ఆ లారీ తప్ప ఇంకో మార్గం ఏమీ లేదు. మళ్ళీ బతిమాలుతున్నాడు.

'ముఖంమీద టార్చిలైట్ కొట్టారెందుకు ముందది తీయండి'

మళ్ళీ కసిరాడు సింహాద్రి.

నా పెళ్ళాం చస్తున్నాది మొర్రోఅంటే బండి లోడ్ చేయించుకోనివ్వరా. నన్ను వెళ్ళనివ్వరా. మీకు కష్టాలున్నాయి. మీకు కూతుళ్ళమీద ప్రేమున్నాది. మీకు డబ్బున్నాది. ఆ డబ్బుతో మీ కూతుళ్ళకు డాక్టర్లని కొనగలుగుతారు. పెళ్ళాన్ని బతికించుకోగల ఆశ లేదు నాకు. చివరికి చచ్చిపోయేముందు దాని కళ్ళనూపు చూడటానిక్కూడా భాగ్యం లేకపోయింది. నీ కూతురు చావనీరా. నీవూ చావు. ఏడిచి ఏడిచి కుళ్ళి చావు. నేను చావటం లేదు కుళ్ళి కుళ్ళి నా గుండెలు కోతపెట్టడం లేదూ. నా పెళ్ళాం నాకు సుఖమివ్వలేదూ: నా పెళ్ళాం నన్ను ప్రేమించలేదూ, ఎవరి ప్రేమ వాళ్ళదే ఎవరి కష్టాలు వాళ్ళకే. ... కొడకా ఇక్కడుండొద్దు పో. అని లోపల్లోపల కసికొద్దీ పళ్ళుకొరికి ఏటున్నాడు సింహాద్రి.

'పెద్ద మనిషొచ్చి మాటాడుతున్నాడు. ముందు కిందకిదిగి మాటాడు డ్రయివరూ'.

లుంగీ కట్టుకుని బనీనుతో వచ్చాడు మేస్టరు రెయిన్‌షూ ఉంది కాళ్ళకి. చేతికి గడియారం. నమ్మిన బంటుగా మాటతో సాధ్యమయినంతవరకు సాధించాలనుకుంటున్నాడు.

'డ్రయివరూ జగన్నగారంటే ఎవరో నీకు తెలిసినట్టులేదు. కొత్తగా వచ్చావు లండుకు. మీ ప్రొప్రయిటర్‌గారూ జగ్గయ్యగారూ నేస్తాలు. ఆయన ఇటొస్తే జగన్నగారింట్లో ఉంటారు. జగన్నగారు

శ్రీకాకుళం వెళితే మీ ప్రొప్రయిటర్ ఇంట్లో ఉంటారు. మీ ప్రొప్రయిటర్ మర్యాదన్నా కాపాడు. చివరిమాట చెప్తున్నాను. ముందు దిగు. మనిషిని చూసి మాట్లాడు. ఎవడో దిక్కులేని వెధవ నీదగ్గరికి రాలేదు. కొంచెం ఆలోచించి మంచీ చెడ్డా చిన్నా పెద్దా చూడు' అన్నాడు మేష్టారు,

సింహాద్రి నోరు విప్పలేదు.

మళ్లీ మేష్టారు 'జగ్గన్నగారు ఉపకారం చేసే మనిషి. ధర్మన్ననే అడుగు తెలుస్తుంది.' మంచితనాన్ని కొనియాడాడు.

అందరూ ఉపకారం మనుషులే. ఆసుపత్రిలో డాక్టరు కాళ్లా వేళ్లా పడి బతిమాలితే 'ఇంక లాభంలేదు. మందులేవీ పన్జేయవు. ఒకటి రెండు దినాల మనిషి. నేను దేవుణ్ణి కాను. రోగం ముదిరిపోయింది. ఏం చేయలేము. చేయి జారిపోయింది తీసుకుని వెళ్లిపో' అని ఆగకుండా వెళ్లిపోయాడు. బెడ్‌మీది రోగిని డిస్చార్జి చేసి బలవంతాన పంపించేసాడు. నా మొర ఎవరు విన్నారు ఎవరు నా కష్టాలు చూసారు. అంతా ఉపకారం మనుషులే. కోపంతో మండిపోతున్నాడు సింహాద్రి.

జగ్గన్నకి తొందరగాఉంది. నక్సలైట్లు నోటీసువచ్చిన మొదట్లో లెక్కచెయ్యలేదు. కాని వరసగా ఆరేడుగురు భూస్వాములని చంపేసారు. తలలు చెట్లకు వేలాడగట్టారు. నెత్తురు బకెట్లలో పట్టి చేతిముద్రలు గోడలమీద వేసి నినాదాలు రాసారు. ఆ వూరుకు ఐదారుమైళ్లలో ఇద్దరు భూస్వాములను చంపేసారు. దాంతో జగ్గన్న ఇప్పుడు రాత్రిపూట ఊళ్లో నిద్రపోవటం లేదు. ఆవులమందల మధ్యనో గొర్రెల మందల మధ్యనో రోజుకొకచోట జాగరణ చేస్తున్నాడు.

సామాన్యంగా పన్నెండు గంటల సమయంలో ఊరు చుట్టుముట్టేస్తారు నక్సలైట్లు. ఒకరా ఇద్దరా వెయ్యిమంది దాకా ఉంటున్నారు. బాంబులు విసురుతారు. మైకుల్లో ఇల్లు కదలొద్దని హెచ్చరిక చేస్తారు. ఈ పోలీసుల్ని చూస్తుంటే నక్సలైట్లతో వీళ్లు కుమ్మక్కయినట్టుంది. ఇన్ని వేలమంది వచ్చి తాలూకాల్లో ఉన్నా హత్యలు చేసి పారిపోతున్నారు నక్సలైట్లు.

తీర్పు

'ప్రభువరా నీవే నా కూతురుకు ఇప్పుడు ప్రాణం పోయగలవు. ఇంక నాకు ఏ ఆశా కనబడదు. ఒక ప్రాణాన్ని కాపాడమని బతిమాలుతున్నాను. డాక్టర్ని వెళ్లి తీసుకురాండి. నేను ఏం ఉపకారం చేస్తానో నీకే తెలుస్తుంది. నా మాట నమ్ము' అని చివరిసారిగా జగ్గన్న ప్రాధేయపడి కోరాడు.

డాక్టర్లంటేనే అసహ్యం సింహాద్రికి. ఐదోనెల గర్భం పోయింది నీలమ్మకి. ముందు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు. తగ్గినట్టు కనిపించ లేదు. తర్వాత ప్రవేట్ డాక్టర్ల దగ్గరికి తీసుకెళ్లాడు. తగ్గలేదు. చెప్పిన మందులన్నీ కొన్నాడు. డాక్టర్లకు ఏం తక్కువ చేస్తే ఎక్కడ అశ్రద్ధ చూపుతారోనని అడిగినంత ఫీజు చెల్లించుకున్నాడు. పెద్దాసుపత్రికి విశాఖపట్నం తీసుకెళ్లాడు. అంచాలకింద డబ్బు ఖర్చయిందే కాని రోగం నయం కాలేదు. నీలమ్మ నెత్తురంతా చీము పోయింది. నీలమ్మ ఎముకల గూడయిపోయింది. లాభంలేదని డిస్చార్జి చేసి పంపించేసాడు డాక్టరు. రోజూ చచ్చిపోతుందని — పదిహేను దినాలు గడిచాయి. డబ్బుకు లోభపడకుండా ముందే మంచి డాక్టర్లకు చూపించుంటే నీలమ్మ బతికేది. డబ్బు కక్కుర్తిపడి నీలమ్మని చంపేసి—రేపు వెళ్లేసరికి నీలమ్మ బతికుంటుందా.

'డాక్టర్ని తీసుకొచ్చి నా కూతురు ప్రాణం కాపాడు ప్రభువరా' అంటున్నాడు జగ్గన్న.

'బాబూ నన్నొదలండి. చంపకండి నా దుఃఖంలో నేను మునిగున్నాను. మీకు వెయ్యిదండాలు పెడతాను వెళ్లండి. ఆ మేనేజర్ ... కొడుకు చేసాడు ఇదంతా' అని మళ్లీ గొంతు కఠినం చేసాడు సింహాద్రి.

* * *

గోడౌన్స్ దగ్గర బండిని ఆపి కిందికి దిగాడు సింహాద్రి. చెప్పులమేకులు పాదాలకు గుచ్చుకుంటున్నాయి. నొప్పిగా ఉంది.

కళాసీలు వచ్చారు బండి దగ్గరికి. నర్సిములు అక్కడ ఉన్నాడు.

తిన్నగా సింహాద్రి ఆఫీస్ వేపు నడిచాడు.

ఉదయం ఆ ఊళ్లో మేష్టరు జగ్గన్న ప్రెసిడెంటు ఇంకా కొందరు పెద్ద మనుషులు పిలిపించారు. జగ్గన్న కూతురు చచ్చిపోయింది. తిట్టారు. తన్నబోయారు. మేష్టరు ముఖాన ఉమ్మాడు. ఎనుబోతు పిరగొట్టేవాళ్లే. నర్సిములు అడ్డుపడి నీలమ్మ చావుబతుకుల మీదున్న సంగతి చెప్పకపోతే — కుళ్లబొడిచేవాళ్లే. నర్సిములు చెప్పిన మాటకూడా నమ్మలేదు మేష్టరు ఎత్తు ఎత్తినాడన్నాడు. వాడితో రాత్రి నర్సిములు చెప్పినసంగతి వినికూడా అలా మాటాడాడు. అనరాని మాటలన్నారు. తల తీసేసినట్టయింది. 'ప్రభువరా ఆ పిల్లప్రాణం నీ మూలంగానే పోయింది. నీవే తినేసావు బంగారంలాంటి పిల్లని. ఆ పాపం చుట్టుకోకుండా ఉండదు. అందుకే నీ బతుకు ఇలాఉంది' అన్నాడు. ఆ మాటలు చెవుల్లో మళ్లీ మళ్లీ గింగురుమంటున్నాయి. ఆ పిల్ల చచ్చిపోవటానికి అక్కడ ఇరుగు పొరుగూ తల్లీ తండ్రీ ఎవరూ కాదు కారణం. డూటీమీద వెళ్లి ఆ రాత్రి అక్కడ చిక్కడిపోయిన తను కారణమట. అక్కడున్న అందరూ ఆ మాట అన్నారు.

నీలమ్మ...

ఆఫీస్‌లో మానేజరూ గుమాస్తా టైపిస్టూ ముగ్గురే. ఎవళ్లపనుల్లోవాళ్లు తీరిక లేకుండా ఉన్నారు. మానేజర్ దగ్గరకు వెళ్లి నుంచున్నాడు

'ఇప్పుడే అరగంటకిందట రామ్మూర్తి వొచ్చి కూచున్నాడు ఇచ్చి పంపించినాను. ఇక్కడ సంతకం చెయ్' అని రెవెన్యూ స్టాంప్ అతికించిన రిజిష్టరు తన దిక్కు పెట్టాడు.

సింహాద్రి నెలజీతం అరవై రూపాయిలు. మెడికల్ షాప్ ప్రొప్రయిటర్ రామ్మూర్తి వచ్చి ఆ అరవై రూపాయిలూ నెలనెలా తీసుకుపోతాడు ఇంకా అయిదు వందలకు పైగా చెల్లించాలని లెక్క చెప్తున్నాడు ఆ షాప్‌లో రేట్లు రెట్టింపు ఉంటాయని తెలిసికూడా క్రెడిట్ ఇచ్చే వాళ్లులేక మానేజర్ని బతిమాలుకుంటే పూచీపడి ఇప్పించాడు

మానేజర్ బత్తా ఇస్తాడని చూస్తున్నాడు.

టైపిస్టు టప టప కొడుతున్నాడు.

గుమాస్తా పదిరూపాయల నోట్లు లెక్క పెట్టి కట్టలు కట్టుతున్నాడు పైన సీలింగ్ ఫేన్ తిరుగుతున్నది. స్టేట్‌బేంకు వాళ్ళ కలర్‌ఫోటోల కేలండరు ఆగస్టు నెలతో గోడకి. చందమామ లాంటి గోడ గడియారం పదకుండు గంటల చూపు. ఆల్సేషియన్ కుక్క ఆఫీస్ నించి బయటికి బయటి నించి ఆఫీస్‌కి వచ్చేపోయే మనుషుల వాసన పసికట్టుతున్నది. తిరుపతి వెంకటేశ్వరుల పటానికి పూలహారం వేలాడుతున్నది. కిటికీలోంచి గోడౌన్స్ దగ్గిర ముదురాకు పచ్చరంగు లారీ కనిపిస్తున్నది. కళాసీలు కొబ్బరికాయలు అన్‌లోడ్ చేస్తున్నారు.

రూపాయినోట్లు రెండుతీసి సిమ్హాద్రి చేతిలో పెట్టాడు మానేజరు. బత్తా అయిదురూపాయిలకి తనదగ్గర సిమ్హాద్రి తీసుకున్న అప్పుకింద మానేజరు రోజూ మూడు రూపాయిలు కోసుకుంటాడు. ఇచ్చిన ఆ రెండు రూపాయిలూ పట్టుకుని బయట పడ్డాడు సిమ్హాద్రి.

సుబ్బన్న...హనుమంతయ్య...సాంబడు... గోపాలరావు...రెడ్డి...వీళ్ళంతా కలుస్తారు. కాని అప్పు తీర్చమని అడగరు. అడగకపోయినా వాళ్ళని చూస్తుంటేనే భయమేస్తుంది. వాళ్ళకు సిమ్హాద్రి కష్టాల్లో ఉన్నాడని తెలుసు, అందుచేత అడగరు. ఇచ్చేస్తానని సిమ్హాద్రి ఇవ్వలేకపోతున్నాడు.

మధ్యన కిరాణాషాప్ కలుస్తుంది. ఆ సావుకారును తప్పించుకోవాలి. అంచేత మరో వీధిలోంచి పోవాలి.

వర్షానికి రోడ్డంతా బురదగా ఉంది. రోడ్డుమీద బస్సులు లారీలు కార్లు రిక్షాలు సైకిళ్ళు నల్లటి తలకాయలు రంగురంగుల గుడ్డల మనుషులు, మురికిమీద చేరిన ఈగల్లాగ జుమ్మంటూ.

తిన్నగా ఇంటికి వెళ్ళాడు ఆ ఇంటి ముందు చాలా ఏళ్ళక్రితం ఓ మట్టిగోడల్లు కూలిపోయి పుట్టలు పుట్టలుగా పడుంది. ఆ స్థలమంతా జిల్లేడు, తంగేడు, ఉమ్మెత్త ఇంకా గడ్డి పిచ్చి పిచ్చి పొదులు దట్టంగా పెరిగాయి. వాటి మధ్యనించి సన్నటి దారి. ఆ ఇల్లు బాగా లోపలికి ఉంది. ఆ ఇంటికి ఒకపక్క డాక్టరుగారి కొత్త డాబా—రెండోపక్క లాడ్జింగ్ ప్రొప్రయిటర్‌గారి మేడ. ఆ పక్కన సాంఘిక సంక్షేమ కార్యాలయం. ఆ మిగిలిన ఇళ్ళన్నీ రోడ్డుకు ఆనుకునే ఉన్నాయి. ఆ ఇళ్ళకి ఎదురు వాసలో ఆడ్వొకేట్‌గారి ఆఫీసు. బ్రాంచి పోస్టాఫీసు ప్రింటింగ్ ప్రెస్సు స్టూడియో వసరగా ఉన్నాయి.

సిమ్హాద్రి ఇంటిలోపల అడుగు పెట్టేసరికి ఒక ముసలి తల్లికుక్క ఓ ప్రక్క పడుకుని ఉంది. నీలమ్మ చచ్చిపోయి ఉందో ఇంకా నాడి ఆడుతున్నదో ముందు తెలీలేదు, ఆ పక్కంతా కంపు కంపుగా ఉంది. తడితడిగా ఉంది. పక్కగుడ్డలన్నీ ఎటుపటు చెదిరిపడి ఉన్నాయి. నీలమ్మ వొంటిమీది చీరజారిపోయి ఉంది. మొలమీద కట్టులేదు. నడుమూ పొట్టా బయటికి కనిపిస్తున్నాయి నీలమ్మ పెద్దజుత్తు విరేచనాల్లో పడి, ఎండిపోయి బంక బంకగా ఉంది. అక్కడ ఈగలు ముసురుతున్నాయి. నోటిమీదా కళ్ళమీదా ముక్కుమీదా వాలి కొరుకుతున్నాయి. నోరు తెరచుకుని పళ్ళు కనిపిస్తున్నాయి.

నీలమ్మదగ్గర కూచున్నాడు. కళ్ళల్లోకి చూసాడు. ఆ కళ్ళకి ఇంకా చూపు అంటుకుని ఉంది. కళ్ళల్లో తడి ఉంది. చేయి చూసాడు. ఆ చేతికి కదలిక ఉంది. పెదాలు చూసాడు. అవి కదులుతున్నట్టు కనిపించాయి.

నీలమ్మా అని రెండు చేతుల్తోనూ ఆమె ముఖాన్ని పట్టుకున్నాడు.


ఆ చేతులు అలాగే ఉన్నాయి. చల్లగా నీలమ్మ కళ్ళచూపు రాలిపోయింది.

ఆ ఇంటిగోడలు పెచ్చు లూడుతున్నాయి. పై కప్పుమీద ఎలకలు — వాటిని తినటానికి పాములు తిరుగుతున్నాయి. ఇంటి నేలంతా చెమ్మపట్టిఉంది. ఇంకా ఇంకా ఆ ఇంటినిండా రకరకాల పురుగులు. ఎప్పుడూ కుళ్ళిపోతున్న వాసన ఏదో ఉంటుందక్కడ.

జగ్గన్నకూతురు గుర్తొచ్చింది. తన మూలంగా ఆ పిల్ల చచ్చిపోతే — తనే ఆ పిల్లను చంపేస్తే—ఆ పిల్లని తను తినేస్తే — తన పెళ్ళాన్ని ... నీలమ్మని ... ఎవరు ఎవరు తినేసినట్టు. ఎవర్ని నిందించాలి. ఎవర్ని ఎందర్ని...

ఆ ఇంటికి చుట్టూ డాక్టరగారి డాబా, లాడ్జింగ్ హౌస్ ప్రొప్రయిటర్‌గారి మేడ. ఆ పక్కన సాంఘిక సంక్షేమ కార్యాలయం. ఎదురువాసలో బ్రాంచి పోస్టాఫీసు. ప్రింటింగ్ ప్రెస్సు ఆడ్వొకేట్‌గారి ఆఫీసు. ఫొటోస్టుడియో. వాటి మధ్యనున్న సిమ్హాద్రి ఇంట్లోంచి లేచిన పెద్ద ఏడుపు ఎవరికీ వినిపించలేదు.

ఆ ఏడుపుకు భయపడి కుక్కమాత్రం లేచి పారిపోయింది. ●





జరిగిన కథ

సుధాకర్‌కి మగపిల్లాడు బాబ్జి, ఆడపిల్ల మున్ని వున్నారు. భార్య పోయింది. ఆ స్థానంలో లలిత వచ్చింది. రెండో పెళ్లివాడు అనగానే ఆమె ఆదిలో అనేక రకాలుగా వూహించుకుంది. కాని, పెళ్లయ్యాక ఆ అపోహ అంతా తొలిగిపోయింది. సుధాకర్ ఆమెని పువ్వుల్లో పెట్టుకుని పూజిస్తున్నాడు. జీవితం మధురంగా నడిచిపోతోంది. సుధాకర్ చెల్లెలు అరుణ చూడ్డానికని వాళ్లింటికి వచ్చింది. ఎంతయినా ఆడబిడ్డ కదా, ఆమె పేరు నిలబెట్టుకునే వెళ్లింది. పిల్లలిద్దరికీ తల్లి స్థానాన్ని పూర్తిగా నింపింది లలిత. సుధాకర్‌కి కావలసింది అదే. సుధాకర్ సంపాదన చాలకపోవడాన్ని గ్రహించి తనుకూడా ఉద్యోగంలో చేరింది లలిత.

3

తన సీట్లో కూర్చుంటూ సెక్షనంతా కలయ జూసింది లలిత. ఆమె ప్రక్కనే యింకో యల్. డీ. సి. అతని ప్రక్కన టైపిస్టు యింకొకవైపు యిద్దరు యూ. డీ. సీ లు. ద్వారానికి దగ్గర సూపరింటెండెంట్. సీట్లకి దగ్గర్లో ఫైల్స్‌నిండా అమర్చిన బీరువాలు. అందరూ ఎంతో మంచివాళ్లలానే కనిపించారు. కొత్త కావటంతో తోటి యల్. డీ. సి. సురేష్ అడగకుండానే అవసరమైన సలహాలిస్తూ సహాయం చేసాడు. సెక్షన్‌లో ప్యూను మొదలు సూపరింటెండెంట్ వరకూ అందరూ ఎంతో మర్యాదగా ఆదరంగా మాట్లాడారు.

ఒంటిగంట కాగానే ప్రక్క సెక్షన్‌లో పనిచేస్తున్న టైపిస్టు తార తనని తాను పరిచయం చేసుకుని లేడీస్‌రూంకి తీసుకు వెళ్లింది లలితని. అంతమంది అమ్మాయిలని ఒక్కసారి చూడగానే బెరుకుగా నిలబడిపోయిన లలితని చనువుగా చెయ్యిపట్టుకుని తీసుకువెళ్లి అందరికీ పరిచయం చేసింది తార. ఒకావిడ సూపరింటెండెంటు, మరో ముగ్గురు యూ. డీ. సీలు మిగతా అమ్మాయిలంతా యల్. డీ. సీలు, టైపిస్టులే. వాళ్లల్లో అవివాహితలే ఎక్కువ. అందరూ ఒక్క క్షణం నిశ్శబ్దంగా లలితని చూసి తిరిగి వాళ్ల ఖబుర్లలో పడిపోయారు. కొందరు నఖశిఖ పర్యంతం పరీక్షగా చూస్తూ నెమ్మదిగా మాట్లాడుకోవటం, మరికొందరు తన ఉనికినే గుర్తించనట్టు నిర్లక్ష్యంగా ఖబుర్లలో పడటం చూసి లలిత చిన్నబుచ్చుకుంది. యిదివరలో విజయవాడలో తను పనిచేసింది చిన్న ఆఫీసులో. అక్కడ వున్నదే యిద్దరు ఆడవాళ్లు, కనుక సహజంగా కలసే వుండేవారు. యిదో పెద్ద డైరక్టరేటు. మహా ప్రవాహం వంటి ఆఫీసు. కాలేజీలో లేడీస్ రూంని మరిపిస్తోంది యిక్కడ ఉద్యోగినుల ప్రవర్తన అల్లరి వేషభాషలు.

కొందరు తాము తెచ్చుకున్న టిఫిన్ తింటున్నారు. మరి కొందరు కాంటిన్ బాయ్‌ని పిలిచి తెప్పించు కుంటున్నారు. కొందరు లంచ్ తీసుకుని వెళ్లిపోతూంటే మరికొందరు అప్పుడే వస్తున్నారు. అందరినీ చూస్తూ తార ప్రక్కనే నిలబడింది లలిత. ఒక టేబుల్ ఖాళీ కాగానే తార ఆమె స్నేహితురాలు కల్యాణి వెళ్లి కూర్చుని లలితని పిలిచారు. మొహమాట పడుతూనే వెళ్లి కూర్చుంది. తార బలవంతంచేసి తన టిఫిన్ సగం పెట్టి కాఫీ తెప్పించింది. లలిత డబ్బులివ్వబోతే యివ్వనీయలేదు. ఆపిల్ల చనువూ ఆప్యాయత చూస్తూంటే తన చెల్లెలు లత గుర్తుకి వచ్చింది లలితకి. ఆ కొద్ది సేపట్లోనే ఎప్పటినుండో పరిచయం వున్నంత దగ్గరగా వచ్చింది తార. కల్యాణి చిరునవ్వుతో వింటూ కూర్చుంది. ఒకావిడ లలిత మెడలో నల్లపూసలు చూస్తూ 'పిల్లలా?' అని అడిగింది. క్షణంపాటు తటపటాయించింది లలిత, ఏం చెప్పాలా అని, చివరికి ఉన్నారన్నట్టు తల ఊపింది.

'ఎంతమంది?' యింకా ఆవిడ కుతూహలంగా ముందుకి వంగింది.

'పాప, బాబు' నెమ్మదిగా చెప్పింది.

'మంచి కాంబినేషను' ఎవరిదో కామెంట్.

'ఆపరేషన్ చేయించేసుకున్నారా?' సూటిగా అడిగింది మరో గృహిణి.

లలిత కేమనాలో తోచలేదు. మౌనంగా వుండిపోయింది.

'పాపం ఆవిడ సిగ్గుపడుతోంది. మీరు మరీను. అన్నీ ముఖానే అడిగేస్తారు' ఒక కుమారి విమర్శించింది.

'యిందులో తప్పేముందోయ్? ఈ రోజుల్లో ఆపరేషను చేయించుకోవటం అన్నది చాలా గొప్ప విషయం. దేశభక్తులం సంఘ శ్రేయోభిలాషులం, ఆరోగ్యసూత్రాలు పాటిస్తున్న వాళ్లం మేము...' ఆవిడ హాస్యధోరణికి అందరూ నవ్వారు.

'శమంతకమణి అలాగే మాట్లాడు

తుంది. మీరేమీ 'అనుకోకండి' అంది నెమ్మదిగా తార.

కొందరు టిఫిన్ తినగానే వెళ్ళిపోయారు. మరి కొందరు టిఫిన్ తినకుండానే ఖబుర్లలో పడ్డారు. రక రకాల అలంకరణలు, వేషభాషలు చూస్తూ తారతో పాటు అయిదునిముషాల తక్కువ రెండింటి వరకూ కూర్చుని సెక్షనుకి వెళ్ళింది లలిత.

'కొద్దిగా యివి కంపేర్ చేసి పెట్టండి' అంటూ యు. డీ. సీ. టైప్ చేసిన కాగితాలు ఓ గుట్ట లలిత టేబుల్ మీద పడేసి బయటకి వెళ్ళిపోయాడు.

'ఆయనగారు షికార్లు చేసి వస్తాడు. మనం అతనిపని చేసిపెట్టాలి. మీరు అన్నీ చేయకండి. కొద్దిగా చేసిపెట్టి సాయంత్రం తిరిగి యిచ్చేయండి' అన్నాడు సురేష్.

అయిదు గంటల లోపలే ఆ సెక్షనులో చాలా రాజకీయాలు వున్నాయని అందరూ పైకి ఆప్యాయతని ఒలకబోస్తూ మాట్లాడినా వెనక్కి తిరగక్కుండానే విమర్శిస్తారని గ్రహించి నిట్టూర్చింది లలిత.

మరునాడు ఆదివారం. సుధాకర్ పిక్చర్ ప్రోగ్రాం వేశాడు. చాలా ఖర్చు అవుతుందని లలిత వారించబోయినా అతను వినలేదు.

'నీకు ఉద్యోగం వచ్చినందుకు నేను పార్టీ అయినా యివ్వవద్దా? ఉద్యోగాలూ డబ్బులూ ఎప్పుడూ వుంటాయి. కానీ ఈ ఉషారూ ఉత్సాహం మనకి వుండవు. జీవితాంతం దాచుకునేందుకు మనకి కొన్ని అందమైన అనుభూతులు వుండాలి లలితా' అన్నాడు.

ఆ రోజంతా చాలా మధురంగా గడిచిపోయింది, అనుకుంది లలిత నిద్రపోయే ముందు. ఉదయం నిద్రలేచింది మొదలు సుధాకర్ నవ్వుతూ నవ్విస్తూ ప్రతిపనిలో వద్దంటున్నా సహాయం చేస్తూ కొంగు వదల లేదు. పిల్లలకి బట్టలు వేయటం వంటి చిన్న చిన్న పనులు చేస్తూ లలితకి అలసట తెలియనివ్వలేదు. ప్రతిరోజూ తీరదని ఆవేళ భోజనాలలోకి చాలా రకాలు సుధాకర్‌కి యిష్టమైనవి చేసింది. మధ్యాహ్నం టిఫిన్ చేసి రాత్రికి వంట చేసేసి సినిమాకి తయారయ్యింది.

పెళ్ళిలో పెట్టిన లేత గులాబిరంగు ధర్మవరం చీర సుధాకర్‌కి ఎంతో యిష్ట



మైనది కట్టుకుని అతను తెచ్చిన మల్లెలు జడ నిండుగా పెట్టుకుంది. బాబ్జీ చెయ్యి పట్టుకుని బయటకి నడిపిస్తూంటే వెనుకయింటికి తాళం వేస్తున్న సుధాకర్ తృప్తిగా గర్వంగా తన సంసారాన్ని చూసుకుంటూ ఆనందంగా నవ్వుకున్నాడు.

తూరుపు తెల్లవారకుండానే లేవటం అలవాటు చేసుకుంది లలిత. అవసరమైన ఒకటి రెండు గిన్నెలు తనే కడిగేసుకుని కిరసనాయిలు స్టౌలో పోసి వంట ప్రారంభించేది. కొద్ది సేపటికి పనిమనిషి వచ్చి రాత్రి ఖాళీ చేసిన అంట్లు తోమి బయట వాకిలి ఊడ్చి నిన్నటి బట్టలు ఉతికి ఆరవేసి వెళ్లిపోయేది. సుధకర్ లేచి పిల్లలని లేపి తనతోపాటు ముఖాలు కడిగించేవాడు. పాలు బ్రతిమాలి పిల్లలకి తాగించి సుధాకర్‌కి కాఫీ అందించి హడావుడిగా తను తాగేసి మిగిలినవంట పూర్తిచేసేది. బాబ్జి స్నానానికి చేసే అల్లరి అంతు వుండదు. అందుకని సుధాకర్ కొడుకుకి నీళ్లు పోసి తనూ చేసేసేవాడు. మున్ని యిల్లంతా రెండు రౌండ్లు కొట్టించి . కానీ లలితకి దొరికేది కాదు. మున్ని స్నానం అయ్యాక పిల్లలిద్దరినీ తయారుచేసి అన్నం తినిపించి పనిపిల్లకి అప్పగించి పై పనులు చూసుకుని స్నానానికి వెళ్లేది. యిద్దరూ ఒకేసారి భోంచేసి టిఫిన్ తీసుకుని పిల్లలకి సాయంత్రంవరకు కావలసినవి పనిపిల్లకి అందించి తాళం వేసి బస్‌స్టాండ్ వరకూ కలిసే వెళ్లేవారు.

లలిత

సాయంత్రం యింటికి వచ్చేసరికే ఆరయ్యేది. లలితని చూడగానే పనిపిల్లని వెక్కిరించి వద్దు పొమ్మంటూ మున్నీ బాబ్జీ కలిసి ఆ పిల్లమీద ఫిర్యాదులు చెప్పేవాళ్లు. పిల్లల అల్లరి వర్ణించి చెబుతూ తన తప్పేమీ లేదని నిరూపించుకోవాలని అమ్మగారు అడగకుండానే చెప్పుకు వచ్చేది పనిపిల్ల. నిత్యం వుండే ఆ పారాయణం వింటూనే బట్టలు మార్చుకుని కాఫీ పెట్టి పనిమనిషికోసం ఎదురు చూస్తూ కూర్చునేది. కాఫీ తాగి కాస్త అలసట తీర్చుకుని పిల్లలకి స్నానాలు చేయించి నీరసంగా వంట మొదలుపెట్టేది.

కొత్తలో ఆఫీసునుండి తిన్నగా యింటికి వచ్చేసేవాడు సుధాకర్. ఆ తర్వాత స్నేహితులతోపాటు సాయంకాలం గడిపేసి చీకటి పడ్డాక వచ్చేవాడు. పూర్తిగా యిల్లూ యిల్లాలే లోకంగా సరిపెట్టుకోమంటే మగవాళ్లకి కష్టమని సర్దుకుని పోయేది లలిత.

కన్నవారింట్లో తల్లిచాటు పిల్లగా పెరిగి పైపై పనులు అందుకుంటూ ఆఫీసుకి వెళ్లివచ్చి అలసిపోయానంటూ మంచం ఎక్కేసే లలిత ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రపోయేవరకూ వంట, పిల్లలూ, ఆఫీసు పనితో ఉక్కిరిబిక్కిరయ్యేది. పిల్లలిద్దరూ పోట్లాడుకుని పైకప్పు ఎగిరిపోయేలా ఏడుస్తూంటే ఒకోసారి చిరాకు వేసేది. అయినా తెచ్చిపెట్టుకున్న సహనంతో యిద్దర్నీ సముదాయించి, కొద్ది సేపట్లో యిద్దరు ఒకటిగా కలిసిపోయి ఆడుకుంటూ వుంటే నవ్వుకునేది. వంటపని పిల్లలపనితో అలసిపోయినా భర్త అనురాగం పిల్లల చిలిపి పనులలో అన్నీ మరిచిపోయేది.

ప్రశాంతంగా వున్న సరస్సులో రాయి విసిరితే అల్లకల్లోలం అయిపోతుంది. కలతల వంటి అలలు ప్రశాంతతని భగ్నపరుస్తాయి.

జానకిరాక అటువంటి కలవరపాటునే కలిగించింది.

* * *

మధ్యతరగతి కుటుంబాలలో కొందరు బంధువుల రాకపోకలు కొత్త సమస్యలని సృష్టిస్తాయి. అప్తులరాక ఆనందాన్ని కలిగించినా కొందరు ఆత్మీయులనబడేవారు వెళుతూ యిల్లాలు మనసులో ఏదో చికాకు బాధా మిగిల్చి వెళతారు.


కొత్త కాపురం ఎలాగుందో చూడాలని రెండో ఆడపడుచు జానకి ముగ్గురు పిల్లలనీ తీసుకుని వచ్చింది. లోపల బెరుకుగనే వున్నా పైకి నవ్వుతూనే ఆడపడుచుని ఆహ్వానించి హడావుడిగా వంటపనిలో దిగింది లలిత.

కాఫీ ఫలహారాలు అందించి పనంతా పూర్తి చేసుకుని బస్‌కి వేళయిపోతోందని తొందరపడుతూ 'మధ్యాహ్నం భోజనం మీరే వడ్డించుకోవాలి వదినా. అన్నీ వంటింట్లో సర్దాను. పిల్లలని పనిపిల్ల చూసుకుంటుంది' అని చెబుతూంటే మరదలు ఉద్యోగం చేస్తోందని అప్పుడే తెలిసినట్టు,

'ఉద్యోగం చేస్తున్నావా? ఎప్పటి నుండీ ఏమిటి? కాస్త ఒక ఉత్తరం ముక్క రాయకూడదటమ్మా? ఆడబిడ్డలం వచ్చి చీరెలు సారెలూ పెట్టించుకుంటామని భయపడ్డావేమిటి?' అంటూ నవ్వింధావిడ.

అప్పటికే సుధాకర్ వెళ్లిపోవటంతో సమాధానం చెప్పకుండా నవ్వేసి పరుగులాంటి నడకతో చేతి గడియారం చూసుకుంటూ వెనుకే బయలుదేరింది.

ఉదయం ఏడుగంటలు దాటాక కాని నిద్ర లేచేది కాదు జానకి. కాఫీ ఆరిపోవ



టంతో మళ్ళీ వేడి చేసి టిఫిన్ కాఫీ యిచ్చేది లలిత. అప్పటికే టిఫిన్ తినేసిన పిల్లలు మళ్ళా తల్లితోపాటు హాజరయ్యే ఆవిడ ప్లేట్‌లోది లాక్కునేవారు. చేసేది లేక తనకి సుధాకర్‌కి అని వుంచిందికూడా వాళ్ళకే పెట్టేది. మరుసటి రోజు యింకాస్త ఎక్కువ టిఫిన్ చేసేది. అయినా సరిపోయేది కాదు. ఆ పిల్లలని అన్నిసార్లు తినటం ఏమిటని కోప్పడేది కాదు జానకి.

తీరికగా కూర్చుని 'మా పాప ఏడుస్తున్నట్టుంది. కాస్త చూడు లలితా' అంటూ పురమాయించేది.

ఆరునెలలు నిండని ఆ పసిపిల్ల కడుపు నిండా పాలు తాగి కూడా ఎందుకు ఏడుస్తోందో అర్థంకాక ఎత్తుకుని తీసుకు వచ్చేది లలిత.

'అయ్యయ్యో. పసిదాన్ని అలాగేనా ఎత్తుకునేది ?' మందలిస్తూ పిల్లని తీసుకునేది.

వంట పూర్తికాక ఆఫీసుకి వేళవుతోందని వంటగదిలో హడావుడి పడుతున్న లలితని 'బాబ్జీగాడు అల్లరి చేస్తున్నాడు కాస్త వచ్చి చూడు' అంటూ పిలిచేది తమ్ముడితో ఖబుర్లు చెబుతూ.

పనితో సతమత మవుతున్న లలితకి కోపం వచ్చేది 'కాస్త మీరు కోప్పడకూడదా' అనబోయి నిగ్రహించుకునేది. చేతిలో పని వదిలిపెట్టి బాబ్జీని తీసుకు వచ్చేది. వంటింట్లో అన్నీ చిందర వందర చేస్తూ పని తరగకుండా అల్లరి చేస్తున్న ఆ పసివాడిని ఏమీ అనలేక భర్తని పైకి పిలుక్కోలేక అన్నీ సర్దుకుని టైమ్‌లేక ఒకోసారి భోజనం చేయకుండానే ఆఫీసుకి వెళ్ళిపోయేది.

కాఫీ తాగుతూ వంటగదిలో నిలబడిన సుధాకర్‌ని కూర తరుగుతూ 'ఆ అలమారాలోది పచ్చడబ్బా అందుకోండి' అంది లలిత. మరోసారి 'మున్నీ అల్లరి చేస్తోంది బయటకి తీసికెళ్ళండి' అంది.

వచ్చిన రెండు రోజుల్లోనే మరదలు యిలాటివే చిన్న చిన్న పనులు పురమాయించటం తమ్ముడు అక్షరాలా పాటిస్తూ పెళ్ళానికి సాయం చేయటం గమనించి జానకి నవ్వుతూనే కాస్త వెటకారంగా అనేసింది. 'నువ్వెంత ఉద్యోగం చేస్తున్నా మా తమ్ముడికి వంటింట్లో పనులు

లలిత

పిల్లలపనీ చెబుతావటమ్మా మరదలా ? మా అమ్మ బ్రతికి వుండగా కాస్త ఆ పుల్ల యివతల పెట్టరా నాయనా అంటే నేనా అని వెళ్ళిపోయేవాడు. అలాంటిది నీ మాట జవదాటడం లేదంటే... ఊఁ. గట్టిదానివేలే.'

ఇద్దరూ ఉద్యోగం చేసేటప్పుడు ఇంట్లో పనంతా చూసుకుని బయటకి వెళ్ళాలి కనుక ఒకరికొకరు సహాయం చేసుకుంటే అందులో నామోషీ ఏమిటో అర్థమయేది కాదు లలితకి. సంపాదించి పెట్టడం పురుషుడి విధి. యిల్లూ, పిల్లలని చక్కదిద్దుకోవటం స్త్రీ ధర్మం. సరే బాగానే వుంది. యిటూ భార్యగా తల్లిగా తన బాధ్యతలని నిర్వహిస్తూ అటూ పురుషుడితో సమానంగా ఉద్యోగాలు చేస్తూ ఆర్జిస్తున్న ఉద్యోగినుల సంగతేమిటి? యింటా బయట పనితో సతమతమయి పోతున్న ఆమెకి విశ్రాంతి ఎక్కడ? తన సంసారం కోసం తన బిడ్డల భవిష్యత్తు కోసం తన భర్తకి తోడునీడగా నిలబడటం కోసం ఆర్థిక యిబ్బందులు లేకుండా సుఖంగా బ్రతకాలని పాటుపడుతున్న స్త్రీకి యింటా బయట లభిస్తున్న దేమిటి?

పురుషులతో సమానంగా జీతాలు తీసుకుంటూ సమానంగా పనిచేస్తున్నారు కనుక నేటి స్త్రీల దృష్టిలో ఉద్యోగినులకి ప్రత్యేక స్థానం వుంటుంది. స్వతంత్రంగా తమ శక్తి మీద ఆధారపడి ఆర్జిస్తున్నారు కనుక కొన్ని ఆదర్శాలు ఆశయాలు కనీసం స్వతంత్ర భావాలు ఉద్యోగినులకి వుంటాయి. కానీ వాటిని భర్తలూ సమాజం ఆదరించరు.

హక్కులూ ఆశయాలమాట క్రమంగా మరిచిపోతుంది గృహిణి అయిన ఉద్యోగిని. కానీ పిల్లల పోషణలో యింటి పనులలో భార్యకి వీలయినంతగా సహాయం చేస్తూ ఆమెకి కాస్త విశ్రాంతిని తృప్తిని యివ్వటంలో పురుషుడి అహం అధికారం తరిగిపోవు.

తోటి స్త్రీని సానుభూతితో అర్థం చేసుకోలేదు స్త్రీలోకం.

పొరపాటున ఏ పురుషుడయినా సానుభూతి చూపబోతే హర్షించదు సరికదా విమర్శిస్తుంది స్త్రీ.

ఆఫీసుకి వెళ్ళేవరకూ ఆలోచిస్తూనే వుంది లలిత. ఆడబడుచులం అనే అహంతో అధికారం చెలాయించాలనే అనుకుంటారు కానీ ఆప్యాయత చూపించి ఆదరంగా దగ్గరకి రావాలని అనుకోరు ఎందుకని ఈ ఆడవాళ్ళు? జానకి వదినకి ఆడబడుచులు లేరా? వుంటే వాళ్ళూ యిలానే అధికారాలు చెలాయిస్తూ అడుగడుగున ఆంక్షలు విధిస్తూ విమర్శిస్తూంటే ఆవిడ ఊరుకుంటుందా?

తనూ ఎదురు సమాధానం చెప్పకలదు. కానీ అలా బలవంతంగా తెచ్చిపెట్టుకొన్న సహనంతో భరిస్తోంది. భోజనం చేయటానికి తీరుబడిలేక ఎడంచేతి గడియారం చూసుకుంటూ బస్సు కదలిపోతుందన్న భయంతో రెండు ముద్దలు కుక్కుకుని పళ్ళెంలో అన్నం అంతా పారవేసి హడావుడిగా తను పరిగెత్తటం గమనించి కూడా కొద్దిగానయినా బాధపడేది కాదు. పనిలో సహాయం చేసేది కాదు. పైగా 'పెందరకాడే లేవటం అలవాటుచేసుకో లేకపోతే పనులెలా అవుతాయి' అంటూ ఉచిత సలహా యిస్తుంది.

తన పిల్లలని తను చూసుకోదు పల్లెటూరిలో ముగ్గురు పిల్లలతో ఉదయం ఏడున్నర వరకూ లేవకుండానే జరుగుతుందా ఆవిడకి? నవ్వుతూ తనూ ఈ మాట అంటే?

యుక్తాయుక్త విచక్షణ లేకుండా ఆవిడ అంటే మాత్రం ఆయన అక్కగారిమాట వేదవాక్కులా పాటించాలా? తనెవరికోసం యింత శ్రమ పడుతోంది? చేసుకున్నందుకు ఎవరికోసం పోషిస్తారు అంటే ఏం చేస్తారేం? సవతి పిల్లలన్న భావం అయినా లేకుండా చూసుకుంటోంది అన్న కృతజ్ఞత అయినా లేదేం? కన్నతల్లి అయినా పని హడావుడిలో విసుక్కుంటుంది. కొడుతుంది. వాళ్ళెంత అల్లరి చేసినా ఎంతపనిలో వున్నా పసివాళ్ళని సహనంతో సముదాయిస్తోంది. ఆ మాత్రం అర్థం చేసుకోలేడా? కనీసం పిల్లలు అల్లరి చేస్తున్నప్పుడయినా తీయటం తెలియదా?

ఆకలితో నీరసం వచ్చేసింది లలితకి. తన పనే బోలెడుంది. పైగా యూ. డీ. సీ. మధ్యలో 'కాస్త సహాయంచేసి పెడుదురూ' అంటూ యిచ్చే ఫైల్సు కాదనలేని పరిస్థితి.

ఆలోచనలతో అలసటతో పని చెయ్యలేక లంచ్ టైం కాకపోయినా లేచి లేడీస్ రూంలోకి వెళ్ళిపోయింది.

మూలగా కూర్చుని మనస్సు తేలిక పడేలా ఏడవాలనిపించింది. యిల్లూ అమ్మా నాన్నా చెల్లెళ్ళూ తమ్ముళ్ళూ ఒక్కొక్కరే గుర్తుకి వచ్చారు. అప్రయత్నంగా కళ్ళు చెమర్చాయి.

ఈ బాధ్యతలూ బాధల వలయాల నుండీ తప్పించుకుని పుట్టింటికి వెళ్ళాలనీ ప్రశాంతంగా ఆత్మీయుల ఆదరణలో గడపాలనీ ఎంతో బలంగా అనిపించిందా క్షణంలో.

జానకి రాక యిద్దరిలోనూ ఎంతో మార్పుని తెచ్చింది. వదినగారి ఎదుట భర్తతో ఏం మాట్లాడాలన్నా ఏం చెప్పాలన్నా లలితకి సంకోచం. పిల్లలు పోట్లాడుకుంటున్నా గోల చేస్తున్నా పడక కుర్చీలో పేపరు చదువుకుంటూ తాపీగా పడుకోవటం, అక్కగారి ముందు భార్య ముందు అధికారం చెలాయించటం, చిరాకు పడటం ఏ పని చెప్పినా ఆజ్ఞాపిస్తున్నట్టు మాట్లాడటం కొత్తగా అలవాటు చేసుకున్నాడు సుధాకర్.

శరీరకంగా మానసికంగా అలసిపోయిన లలిత తన కళ్ళల్లో తడిని కనబడనీయకుండా ముఖం కడుక్కొని టేబుల్‌మీద తల ఆన్చి పడుకుంది. తీరికగా ఖబుర్లు చెప్పుకుంటున్న ఒకళ్ళిద్దరు వింతగా లలితని చూసి తిరిగి తమ ఖబుర్లలో మునిగిపోయారు.

సాయంకాలం లలిత యింటికి వెళ్ళేసరికి తలుపులు దగ్గరికి వేసివున్నాయి. ఆ యింటికి రెండిళ్ళవతల వున్న వారింటికి వెళ్ళిన జానకి మరో పావుగంటకి ఆపసోపాలు పడుతూ వచ్చింది. 'కనీసం కాఫీ అయినా పెట్టుకోకూడదా' అనుకొని నిట్టూరుస్తూ స్టౌ అంటించింది లలిత.

ప్రక్కింటావిడ, ఎదురింటావిడ తప్ప మూడో యింట్లో ఎవరుంటున్నారో కూడా తెలియని లలితకి ఆ వీధిలో ఎవరు ఏ యింట్లో వున్నదీ, ఏ ఉద్యోగమూ ఎంత మంది పిల్లలలో ఆస్తిపాస్తులు ఏపాటి వున్నాయో ఆ యిల్లాలికి ఎలాంటి నగలూ చీరలూ వున్నాయో వర్ణించి మరీ చెప్పేది జానకి.

పసిపిల్ల ఎక్కడో దిక్కులు చూస్తూ కూర్చునేది. లేదా తన జతపిల్లలతో ఆడుకుంటూ పిల్లలమాట మరిచిపోయేది. అసలే అల్లరివాళ్ళయిన జానకి పిల్లలతో కలిసి బాబ్జీ మున్నీ మట్టిలో ఆడి వళ్ళంతా యిసుక పోసుకుని బట్టలు మాపుకుని వచ్చేశారు.

పిల్లలిద్దరికీ నీళ్ళు పోయటానికి స్నానాల గదిలోకి తీసుకెళుతూ వుంటే తన పిల్లలని కూడా పిలిచి 'అత్త నీళ్ళు పోస్తుంది. వెళ్ళండిరా' అని తరిమేది జానకి.

రోజూలా కాఫీ పని కాగానే పిల్లలని స్నానాలకి పిలవకుండా వెళ్ళి పడుకుంది లలిత. రోజూ వదినార్లు పిలిపించుకుని బతిమాలించుకునే మున్నీ ఆరోజు 'నీళ్ళు పొయ్యవమ్మా' అంటూ వచ్చింది.

కణతలు నొక్కుకుంటూ అటు తిరిగి పడుకుంది లలిత 'అత్తచేత పోయించుకోమ్మా మున్నీ' అంది.

'ఎటూ కాని వేళ పడుకున్నావేమిటి లలితా?' జానకి గదిలోకి తొంగిచూసింది.

'ఒంట్లో బావుండలేదు' ముక్తసరిగా సమాధానం యిచ్చింది.

'సరే. ఈ పూటకి నేను వంట చేస్తాలే' ఉదారంగా ఓదార్పి నడుం కట్టుకుని వంట గదిలోకి ప్రవేశించింది జానకి.


బాత్‌రూంలో పిల్లలందరూ చేరి పట్టి వుంచిన నీళ్ళన్నీ పారబోసి సగం ఒళ్ళు తడుపుకుని ఒకరిమీద ఒకరు చల్లుకుంటూ గోల చేస్తున్నారు లలిత చిరాకుగా అటూ యిటూ దొర్లి ముడుచుకుని పడుకుంది.

'పసివెధవలు' అని నవ్వుకుంటూ తన పిల్లలే ఎక్కువ అల్లరి చేస్తున్నందుకు ఆనందపడిపోతున్న జానకి చివరికి ఈ గోల తారాస్థాయినందుకుని తన కూతురు కాంతం కంచుగంటలాంటి గొంతు ఎత్తి రాగాన్ని అందుకునే సరికి వో పొలికేకపెట్టి అందర్నీ బయటికి లాక్కొని వచ్చింది. కాంతం అన్న ఒక జట్టియ్యి మున్నీ కొట్టిందని చెప్పేసరికి ఒక చురుక అంటించింది. లలిత చేతిలో ఏనాడూ దెబ్బ తినని మున్నీ కెవ్వుమంది.

'నోరు మూస్తావా లేదా. చేసిందిచాలక పైగా ఏమిటా రాగతనం' అంటూ మరోటి వేసి విసుక్కొంటూ వంట గదిలో గిన్నెలు దబదబ లాడించింది.

మున్నీతోపాటు బాబ్జీకూడా ఏడుస్తూ లలితని వెదుక్కొంటూ వచ్చారు. సగం ఒళ్ళు తడిసింది. సగం మట్టి కొట్టు కుని వుంది. చిందర వందరగా వున్న తడిసిన జుట్టు. వాళ్ళనెలా సముదాయిం చాలో తోచలేదు లలితకి. అంతలో స కాంతంతో ఆడుకోవటానికి వెళ్ళిపోయేడ బాబ్జీ. మున్నీ మాత్రం వెక్కిళ్ళు పెడుతూ లలితని కౌగలించుకుని పడుకు అలాగే నిద్రపోయింది.

సుధాకర్ వస్తూనే భార్య పడుకు వుండటం చూసి పరామర్శించి అక్కగా వంట చేయవలసి వచ్చినందుకు నొచ్చు కుంటూ స్నానానికి వెళ్ళేడు. చుక్కకూ





లలిత

నీళ్ళు లేవు. బొబ్బి ఆటలో తగాదా పడి ఏడుస్తూ కూర్చున్నాడు. ఒక్క పూట లలిత పడుకునేసరికి నానా చిరాకుగా తయారయిన యింటినీ పిల్లలనీ చూస్తూ పైకి ఏమీ అనలేక తిరిగి బట్టలు వేసుకుని బయటికి వెళ్ళిపోయాడు.

భోజనాల దగ్గర కూర్చున్న లలిత బాగా మెత్తబడిన అన్నం కలుపుకుంటూ లోలోపల నవ్వుకుంది.

'పాపం—వంట సరిగ్గా చేతకాదురా లలితకి. ఈ పూట కూడా ముక్కలే ఉడక లేదు చూడు' అంటూ ప్రతిపూటా ఏదో ఒక వంక పెడుతూనే నవ్వేది జానకి.

'ఇంకా కొత్త కదక్కా' అంటూ తనూ నవ్వేవాడు సుధాకర్.

లలిత ముఖం ఎర్రబడేది. మొదట్లో నిజంగానే కూర సరిగ్గా ఉడకలేదేమోనని సరిపెట్టుకునేది. కాఫీపొడి తక్కువయ్యిందని, ఉప్మాలో ఉప్పు చాలలేదని, కూరలో కారం ఎక్కువయ్యిందని, అన్నం మరీ గింజల్లా వుండి గొంతు దిగటం లేదని—ప్రతి పూటా వంకలు పెట్టేది.

ముద్ద కలిపి నోట్లో పెడుతూనే అరచేత్తో నెత్తి కొట్టుకుంటూ గ్లాసెడు నీళ్ళు గడగడా తాగేసింది లలిత. కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూ ఒక ధారగా కారుతూ వుంటే ముక్కూ ముఖం తుడుచుకుంటూ రొప్పుతున్న మరదల్ని అదోలా చూసింది జానకి.

'ఏది ఎక్కడ వుందో వెదుక్కునేసరికే సరిపోయిందిరా సుధా. అయినా ఒకళ్ళ యింటికి వస్తే వంట సరిగ్గా కుదరదు. ఈ పూట అంత బాగా కుదిరినట్టు లేదు' అంది జానకి అన్నం కలుపుకొంటూ.

వేడి గిన్నె వంచుకుంటూ 'ఏమైంది దీనికి? కూర చాలా బాగా వుందక్కా' లలిత మరీ చప్పగా తింటుంది. అన్నం తను వండితే అంతా పొలుకే. నీ చేతి రుచి చూసి ఎన్నాళ్ళయ్యిందో.' ఆప్యాయంగా అన్నాడు సుధాకర్.

లలితకి అసహ్యం వేసింది వాళ్ళిద్దర్నీ చూస్తూ వుంటే. బలవంతాన రెండు ముద్దలు మింగి లేచి వెళ్ళిపోయింది.

గదిలో బెడ్‌లైటు వేసి మంచం మీద కూర్చుంటూ అనునయంగా అన్నాడు—'అక్కయ్యది అదొక తరహా లలితా. అందరికంటె తనే ఎక్కువ అనిపించుకోవాలని ఆవిడ ఆరాటం. నాలుగు రోజులుండి పోయేది. తను అన్న దానికల్లా అవునంటే పోతుంది. ఇదివరలో పార్వతిని యిలాగే అనేది. ఒకసారి కోపం వచ్చి 'నువ్వెంత బాగా వంట చేస్తావో నాకు తెలుసులే వదినా' అంది పార్వతి. అక్కయ్యకి ఎంత కోపం వచ్చిందనుకున్నావు? మాటామాటా అనుకున్నారు. అక్కయ్యది మొండి పట్టుదల. ఆ రాత్రే వెళ్ళిపోయింది. పార్వతి పోయాక కూడా చూడటానికి రాలేదు. నేనంటే అంతు లేని అపేక్ష. కావాలని చూసిపోదామని ఎంతో కాలానికి వచ్చింది. చదువుకున్న దానివి నువ్వే సర్దుకుని పోవాలి.'

'ఆవిడ మెప్పుకోసం నన్ను గాయపరచాలా? మీ అక్కగారి గొప్పతనాన్ని వర్ణించుకోండి. కాదనను. కానీ—ఆవిడతో మీరుకూడా వంత పాడుతూ నన్ను తక్కువ చేసి మాట్లాడటం దేనికి?' తీవ్రంగా అంది.

'నీకు బాగా కోపం వచ్చినట్టుంది'—బలవంతంగా తెచ్చిపెట్టుకున్న నవ్వుతో భుజాలమీద చెయ్యి వేశాడు.

'ఏం? నాకు కోపం రాక సంతోషిస్తాననుకున్నారా?' వ్యంగ్యంగా అంది.

'అది కాదు లలితా—అక్కయ్య...'

'నాకేం చెప్పనవసరం లేదు. వినే వోపిక కూడా నాకు లేదు. నాకసలే బావుండ లేదు. నన్ను పడుకోనివ్వండి' అతని చేతిని విదిలించి విసురుగా అటు తిరిగి పడుకుంది.

(ఇంకా వుంది)

వారఫలం

5-12-1969 శుక్రవారం మొదలు
11-12-1969 గురువారం వరకు

మేషం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో కార్య భారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత యేర్పడుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

వృషభం: వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో ఆందోళన కలుగుతుంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. పొటి వారితో మాటపట్టింపులు తగవు.

మిధునం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వృత్తిలో పోటి వారితో పోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు వారం ఆఖరులో బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కర్కాటకం: ఏ వ్యవహారంలోను విశేషమైన ఫలితం లాభించదు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగు తుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు:— పుణ్యకార్యాలు చేస్తారు. సంతానాకి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

సింహం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. అనుకూల వార్తలను వింటారు. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించ గలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య: అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. పోటివారితో గౌరవం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— విలాస వస్తువులు కొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల: వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం: వారం ప్రారంభంలోనే అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

ధనుస్సు: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మకరం: అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరుతాయి. అలంకార వస్తువులు కొంటారు.

కుంభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్య భారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

—మహేష్

క్రిమినాశక రసాయనాలు

వీటినే "డిస్ ఇన్‌ఫెక్టెంట్"లు అంటారు. నిత్యజీవితంలో మనకి వీటితో చాలా అవసరం వుంటుంది— ముఖ్యంగా శరీరాన్ని క్రిముల్నించి రక్షించుకోడానికీ, పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోడానికి. అందువల్లే, బజారో ఇలాంటివి లెక్కలేనన్ని దొరుకుతాయి. అడ్వర్టయిజుమెంట్లలో వారివారి సరుకుల్ని గురించి రకరకాలుగా చెప్పుకుంటారు. అయితే వాటినికొనే ముందు వాటిని గురించి కొంత తెలుసుకోడం మంచిది.

ఈ మధ్య టించర్ అయొడిన్‌కి బదులు టించర్ మెర్‌థయొలేట్ అనేదాన్ని ఎక్కువగా వాడుతున్నారు. దానికన్నా ఇది బాగా పని చేస్తుంది. పైపై గాయాలకి మంచిది. ఇందులో కొంచెం పాదరసం కలుస్తుంది.

కళ్ళు శుభ్రం చేసుకోడానికి సిల్వర్ నైట్రేట్ మంచిది.

రకరకాల వస్తువులు శుభ్రం చేసుకోడానికి బ్లీచింగ్ పౌడరు (కాల్షియం హైపోక్లోరైట్) మంచిది. దీన్నే 'క్లోరాక్స్' అనీ ఇంకా ఇతర పేర్లతో అమ్ముతారు. ఫినాల్ ఎక్కువ వాడుకలో వుంది కాని, అంత శక్తివంతమైంది కాద.

ఇళ్లల్లో, షాపుల్లో సాంబ్రాణిపొగ వేసుకునే అలవాటు చాలా చోట్ల వుంది. ఇందువల్ల క్రిమికీటకాదులు నశించే అవకాశం ఉంది. ఇంతకన్నా ఈమధ్య "ప్రొపైలీన్ గ్లైకాల్" అనీ "ట్రై ఎథాలీన్ గ్లైకాల్" అనే రసాయనాలు ఎక్కువగా వాడుకలోకి వచ్చాయి. వీటిని వాడితే గాలి ద్వారా వ్యాపించే శ్వాసకోశ వ్యాధుల్ని తగ్గించవచ్చు. ఇవి మనిషికి ఏ విధమైన హానీ చేయవు. వీటికి వాసన ఉండదు. ఖరీదు తక్కువ. పెద్ద, పెద్ద ఆఫీసుల్లోనూ, పారిశ్రామిక కేంద్రాల్లోను వాటిని వాడడం వల్ల, అక్కడ పనిచేసే వారికి చీటికీ మాటికీ రొంపలూ, దగ్గులూ రావడం తగ్గినట్లు తెలుస్తోంది. చిన్న గదుల్లో ఈ రసాయనాన్ని వాడడానికి చిన్న "వాపొరైజర్లు" అమ్ముతారు. వాటిద్వారా గ్లైకాల్ వాయువులు గదిలో ఉన్న గాలిని శుభ్రపరుస్తాయి.

—డాక్టర్ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.



అమల మేడమీద గదిలో కూర్చుని కిటికి లోంచి చూస్తోంది. వాన కొద్దిగా తగ్గింది కాని ఆకాశంలో దట్టంగా మబ్బులు కమ్ముకునే ఉన్నాయి. సన్నగా జల్లు పడుతోంది. రెండంతస్తుల పెద్ద మేడ పక్కగా కొన్ని గుడిసెలున్నాయి.

ఆ జల్లుకు తడుస్తూ 'జామకాయలు' అని అరుస్తూ అమ్ముతున్నా డెవరో. ఈదురుగాలి. చలి ఎముకలని కొరుకుతోంది. అతని బట్టలు తడిసి ముద్దరై ఉన్నాయి. అయినా పాపం! అమ్మక తప్పలేదు. పూట గడవనివాళ్లు ఏం చేస్తారు. కాలు చెయ్యి కదిలిస్తేనే కడుపు నిండుతుంది.

'అమ్మా జాంకాయ నాక్కావాలి' అంటూ గుడిసెలోంచి ఒక ఏడెనిమిదేళ్ల పిల్ల పరుగెత్తుకొచ్చి 'ఓ అబ్బి జాంకాయలూ' అని పిలిచింది. అబ్బి వెనక్కి అడుగేశాడు.

లోపల్నించి తల్లి విసురుగా ఇవతలకు వచ్చింది 'ఒద్దు బాబూ ఎల్లు' అంది.

పిల్ల మారాం చేస్తోంది. తల్లి రెండు పైసలు పిల్ల చేతిలో పెట్టి 'బిళ్ల కొనుక్కో' అంది. పిల్ల హఠం వేసింది. దాంతో ఒక్కరేగి నాలుగు బాదింది మింగ మెతుకులేదు జాంకాయంట జాంకాయ. ఏడనించి తేను పదిపైసలు' అంటూ పిల్లని గుడిసెలోకి ఈడ్చుకెళ్లి పోయింది.

అమల శ్రద్ధగా చూసింది. మాటలు కూడా ఆమెకు స్పష్టంగానే వినబడ్డాయి. ఆమె మెల్లగా నిస్పృహగా తనలో తాను నవ్వుకుంది.

'ఏమమ్మా అమలాదేవి కలలు కంటున్నారా మేలుకునే' సున్నితంగా నవ్వుతూ వచ్చి కూర్చుంది చిన్నవదిన వకుళ.

'లేదు' అమల ముక్తసరిగా సమాధానం చెప్పింది.

'అవునూ! మీ అన్నయ్య చెప్పారు. 'ఉద్యోగం చేస్తావటగా'

'అవునొదినా—చెయ్యాలనే అనుకుంటున్నాను. చదువుకున్నానుగదా! దాన్ని వృధా చేయటం ఎందుకు' అంది అమల.

'బాగుందమ్మా ఆడబిడ్డా! నీ వరుస' ప్రతిమాట హాస్య ధోరణిలోకి దింపటం వకుళకు అలవాటు 'దేన్ని వృధా చేస్తున్నా ననుకుంటున్నావు. చదువునా ఏమిటి. విద్య నిగూఢ గుప్తమగు విత్తమన్నారు సుభాషితకారుడు. అది వృధా అవ్వటం ఎక్కడన్నా ఉంటుందా. చదువు ఉద్యోగం చెయ్యక పోతే వృధా అయిపోతే మాటేమిటి'

వదినతో వాదానికి దిగటం ఒక్కొక్కప్పుడు అమలకు సరదాగానే ఉంటుంది. కాని ప్రస్తుత పరిస్థితిలో ఆంక్షకామె సుముఖురాలు కాలేక పోయింది. అందుకు కారణం లేకపోలేదు. పెద్దవదిన సీమంతిని గంభీరురాలు. పెద్దరికంగల ఉత్తమగృహిణి. అన్నయ్యలిద్దరూ అంత వాక్చమత్కారం కలవారు కారు. అందుకే మాటలతో సాధించే పని ఏమైనా ఆ ఇంట్లో ఉందీ అంటే అది వకుళవంతే అవుతుంది.

వదిన లిద్దరూ చదువుకున్నవారే. అన్నయ్యలకు తగినవారే కూడా—వాళ్ల దాంపత్యాలు చూస్తుంటే అమల మనస్సు తియ్యని ఆలోచనలలో తేలిపోతుంది.

'ఎమ్. ఎ. చదివాను ఎన్నాళ్లని ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోను ఉన్నవాళ్లో ఉద్యోగమేగదా! కాలేజికి

అప్లికేషన్ పడేస్తాను' పొదున్న అమల చెప్పింది చిన్నన్నయ్యకి.

మాటమాత్రం చెప్పకపోతే మా పెద్దరికాన్ని తోసిపేశావు అంటారు. మాట చెప్తే పని సాగనివ్వరు. ఇది లోగడ అమలకున్న అనుభవమే. చెప్పకుండా అప్లై చేద్దామని ఎన్నోసార్లు అనుకుంది కాని తీరా సమయానికి చెప్పకుండా ఉండలేక పోయింది.

చిన్నన్న శ్రీహరి చెల్లెలి కళ్ళల్లోకి చూశాడు ఆప్యాయంగా. అమల ముఖం తిప్పుకుంది అతని కళ్ళలోకి చూడలేక.

'ఉద్యోగం ఖాళీ ఉందట అన్నయ్యా' గోముగా అమల ఎప్పుడూ అడిగే అభ్యర్థన అది: 'పిచ్చితల్లీ నీ కెందుకమ్మా కష్టం: హాయిగా ఇంట్లో కూచోలేక' తల నిమురుతూ అన్న ఇచ్చే మామూలు సమాధానం ఇది.

కాని ఈ రోజు అమల 'అప్లికేషన్ పడేస్తాను' అని తన నిశ్చయాన్ని చెప్పింది 'పడెయ్యనా' అని అడగలేదు.

పెద్దన్న సారధివరకూ వెళ్ళిఉంటుందీ వార్త. అందుకే చిన్న వదిన వకుళ విచ్చేసింది.

'ఏమమ్మా కాబోయే వరునిగురించి కలలు కంటున్నావా?' మరొక సున్నితమైన నవ్వు విసిరింది వకుళ.

తలవంచుకుంది అమల.

'ఇంతకీ నామాటకి సమాధానం చెప్పవేం'

'ఏమడిగావు వదినా?'

'బాగుందమ్మా! ఇంత మతి లేనిదానివి కాలేజీలో పాఠాలు ఎలా చెప్తావు తల్లీ!'

'ఊరుకో వదినా! ఏమడిగావో చెప్పరాదూ' అమల ముక్తసరి ధోరణితో వకుళ తనరీతి మార్చుకోక తప్పలేదు.

'చూడు అమలా! చదువు ఉద్యోగం చెయ్యటానికేగాదు. విజ్ఞానంకోసం చదువుకుంటాం. వీలుంటే కావాలంటే ఉద్యోగం చెయ్యవచ్చు కాదనను. కాని నువ్వు...'

'అవునొదినా! నాకు వీలూ ఉంది కావాలనీ ఉంది'

'కాదనను కాని నువ్వు ఇద్దరన్నదమ్ములకు ముద్దుల చెల్లెలివి. పైగా లక్షాధికారుల బిడ్డవు. అన్నిటికన్నా ముఖ్యం తల్లీ దండ్రి లేనిదానవు. చిన్నదానవు కావు. ఆలోచించ లేనిదానవు కూడా కావు. మన ఇంటి పరిస్థితుల్ని గురించి ఆలోచించి గదా ఏ పనైనా చెయ్యాలి.'

అమల కళ్ళనీరు తిరిగింది 'పంజరంలో చిలకకి కావలసినన్ని పళ్ళు పాలూ, కావలసింది మాత్రం దొరకదు. ఆమాట పైకి అంటే ఇంట్లో ప్రతి ఒక్కరూ నొచ్చుకుంటారు తానెలాగూ బాధ పడుతూనే ఉంది, ఇక వాళ్ళను గూడా బాధ పెట్టట మెందుకు, పహాయించింది అమల.

అమల మౌనంతో వకుళ మళ్ళీ ప్రారంభించింది. 'పువ్వుల్లో పెట్టి పెంచమని నిన్ను మీ అమ్మ మా కప్పగించారు నీకేం లోటని. చెల్లెలిచేత ఉద్యోగం చేయిస్తున్నారు. ఆ ఒక్క పిల్లకు పెట్టేమాత్రం లేదా వీళ్ళకి అంటారు నలుగురూ అంతేగదు చూడు. డబ్బుకు ఏ కొరత నీకు లేదు. ఇప్పుడు నువ్వు ఉద్యోగంలో చేరితే నీ సంపాదనవల్ల అదనంగా వచ్చే సుఖం ఉండదు. ఇదేపని అవసరమున్న మరెవ్వరికైనా దొరుకుతే వాళ్ళ కొంత బాగుపడటానికి వీలుంటుంది.' వకుళ తన మాటలు ఆడపడుచుమీద ఎంతవరకూ పనిచేస్తున్నాయో అని గమనించింది.

అమల ముఖం రెండుచేతులతో కప్పుకొని ఉంది. వకుళ తెల్లబోయింది. 'అదేమిటమ్మా' అంటూ బలవంతంగా ఆమె చేతులు విప్పింది. అమల ముఖం కన్నీటి ధారలతో తడిసిపోయి ఉంది. వకుళకు మతిపోయినట్లయింది. ఆమెకు తన వాక్చాతుర్యంపై అమితమైన నమ్మకం ఉంది. ఈనాడు అమల కన్నీటిధారలు ఆ నమ్మకాన్ని కరిగించివేస్తున్నాయి.

'అమలా! ఊరుకో! నా తల్లిగదూ! అమ్మా నాన్నా గుర్తుకు వచ్చారా' చంటి పిల్లనులా అమల నామె బుజ్జగిస్తూ ఉండిపోయింది.

'బాగుందమ్మా! చిన్నావిడా నాలుగున్నరకు వాళ్ళు వస్తారని చెప్పేనుగదా! నువ్వేం చేస్తున్నట్టు. ఈ ఇంట్లో రోజుకొక్కరికి చొప్పున మతిపోతూన్నట్టుంది. నువ్వేమో అమలను సింగారిస్తున్నావనుకున్నాను.' గడపమీద చేతులానించి సీమంతిని అనేటప్పటికి వకుళ ఉలిక్కిపడింది.

అవును. నాలుగున్నరకు పెళ్ళివారొస్తున్నారని ఆమెకు తెలుసు. అయితే యేం. అమలచేత ఉద్యోగం చెయ్యననిపించి మురిపించి మురిపించి యీ సంగతి చెప్దామని చిన్న కోడలు పెద్దప్లాను వేసుకొనివచ్చింది

ఇన్నాళ్ళకీ ఇంట్లో ఆమె అంచనా తప్పింది.

అమల నామె ఒప్పించలేక పోయింది సరికదా! అసలా పిల్ల మనస్సేమిటో గూడా అర్థం కాలేదు. దాంతో వకుళ ఒకరిని ఓదార్చే స్థితి లేకపోగా ఓదార్పు ఆమెకే అవసర మైంది.

సీమంతిని వంటావిడతో నానా తంటాలు పడి అన్నీ అమర్చి వేసింది. తోటి కోడలు అమల నెలా అలంకరించిందో చూద్దామని మేడమీదకి వచ్చింది.

ముఖం మోకాళ్ల మధ్య దాచుకుని వింతగా కుర్చీలో కూర్చొని ఉంది అమల ఆమె భుజంమీద తల ఆనించి దీనంగా కూర్చుంది వకుళ.

'శుభమా అంటూ పెళ్ళివారొస్తూ ఉంటే ఏమిటీ విషాదయోగం వకుళా' పెద్దకోడలుగా ఆమె తన అధికారాన్ని సద్వినియోగం చేసింది.

'లేదక్కా! ఒక్క నిముషం నేను అమలా క్రిందకి వచ్చేస్తాంగా మీరు పదండి' గాబరాగా అనేసింది వకుళ.

'సరే త్వరగా తెమలండి! మీ బావగారి సంగతి నీకు తెలుసుగా' వాళ్ళు వచ్చేటప్పటికి మీరు తెమలకపోతే నాకూ సహస్రనామం' సీమంతిని మిగిలినపని చూసుకోటానికి వెళ్ళిపోయింది.

అమల ప్రశ్నార్థకంగా వదినగారిని చూసింది. వకుళ అపరాధినిలా తలవంచుకుంది 'అక్కయ్య ఇందాకే చెప్పారు. పాపిష్ఠిదాన్ని సంతోషవార్త చెప్పాల్సింది పోయి అనవసరంగా నిన్ను ఏడిపించాను. లేమ్మా త్వరగా తెములు.'

గాఢంగా నిట్టూర్చింది అమల. కాస్త సద్దుకుని 'నువ్వు పద వదినా. నేను క్షణంలో వచ్చేస్తాను. ఆఁ ఇంతకీ ఏ చీర కట్టుకోమంటావు చెప్పు' అంది.

అమల ముఖంలో వికాసం చూసి కాస్త తృప్తిపడింది వకుళ 'లేతరంగు దేదైనా కట్టుకో. మళ్ళీ నేను పైకి రానక్కర్లేదుగా. త్వరగా వచ్చెయి' అంటూ అక్కగారికి సహాయం చేయటానికి క్రిందకు

వెళ్ళిపోయింది.

అమల లక్షాధికారుల బిడ్డ. అద్దం ముందు కూర్చొంది. తనముఖం అద్దంలో చూచుకొని తను అందంగా ఉన్నానను కుంటాడు, ప్రతి మనిషి అంటారు కొందరు. అమలకి కలలోగూడా తన అందాన్ని గూర్చిన ఆలోచన రాదు. అన్నయ్య లిద్దరూ తన పోలికే. వాళ్ళు మగవాళ్ళు. తెలికగానే అయిపోయాయి వివాహాలు. మగ పిల్లల తర్వాత చాలా కాలానికి పుట్టింది అమల. ఒక్కమాదిరి నలుపు. అమల అనా కారి అని కచ్చితంగా చెప్పటానికి వీల్లేని మాట నిజమే. కాని అందమైనది అనటం మాత్రం సమంజసం కాదు. నలుపు మాట అటుంచి ఆకర్షణగాని, కళగాని ఆ ముఖంలో లేవు. తను ముక్కుతీరు తీర్చి నట్లూ ఉండదు. డబ్బుతో అన్నీ కొనలేము. డబ్బుతో మనం కొనగల వస్తువు నిజానికి డబ్బు విలువలో సగమే ఖరీదుంటుంది.

అమల త్వర త్వరగా ముస్తాబు ముగించుకొని క్రిందికి వెళ్ళింది. హాలు బ్రహ్మాండంగా అలంకరించారు 'ఇది పదహారోసారై ఉంటుంది' అనుకుంది అమల.

సీమంతిని ఆడబడుచు వైపు చూసి సంతృప్తిగా నవ్వింది. అమలకి చాలా చిన్నతనంలోనే ఆమె కాపరానికి వచ్చింది. అమల అంటే తన బిడ్డలలో ఒక్కతె ఆమెకు.

ఆమె కళ్ళకు అమల రంభలా కనబడిందంటే ఆ దోషం సీమంతిని దెలా అవుతుంది! తప్పు ఎన్నవలసి వస్తే ఆడబిడ్డని కన్నకూతురుగా చూచుకోగల్గిన ఆమె హృదయౌన్నత్యానిదా తప్పు.

'గులాబీచీరె కట్టుకుంది చూడువకుళా' ఆ గులాబీమాల అమల తలలో పెట్టు. అందంగా తురుమాలి సుమా'

వకుళ నవ్వుకుంటూ పెద్ద గులాబీ చెండు అమలతలలో చక్కగా సరిపెట్టింది.

'ఇంతకీ వచ్చేదెవరో' నేలమీద వేలితో గీతలుగీస్తూ తలవంచుకొని తనలో తనను కున్నట్లుగా అంది అమల.

వదిన లిద్దరూ ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు.

'అదేమిటమ్మా! మీ పెద్దన్నయ్య వాకేమన్నా చెప్పారా ఏమన్నానా! అయ్యో హడావిడి నీకు తెలియంది గనుకనా! మధ్యాహ్నం ఫోను చేశారు నాలుగూ అయిదు మధ్య వాళ్ళని తీసుకొస్తానని.'

అమల కుర్చీలో కూర్చుని నిముషాలు లెక్కపెట్టు కుంటోంది. నాలుగుదాటింది. ఉదయమే ఈ సంగతి తెలిస్తే అన్నలు ఆరుగురు సంతానం బడికి ఎగనామం పెట్టి ఉండేవాళ్ళు ఇప్పుడా సందడి ఏం లేదు.

సారధి పెళ్ళివారిని వెంటబెట్టుకొని వచ్చాడు. వాళ్ళెక్కువమంది రాలేదు. ఎవరో ఒక మధ్యవర్తి ఇద్దరు పెళ్ళిపెద్దలు. చూపులు మామూలుగానే ముగిసి పోయి నాయి. పెళ్ళికొడుకూ తల్లీ దండ్రీ ముఖాలు చూసుకున్నారు.

'మాకు పిల్ల నచ్చింది! ఇక మీ అభిప్రాయం చెప్పండి' అతనితండ్రి స్పష్టంగా చెప్పేశాడు.

'సరే లెండి! చాలా సంతోషం'

'మరి మీ అభిప్రాయం' వాళ్ళు తిరిగి ప్రశ్నించారు

'పిల్ల మరీ పసిదికాదుగా! దాని అభిప్రాయం కనుక్కోవాలా? మేం కబురు పంపుతాం లెండి. మనదేముంది మధ్య వాళ్ళిద్దరికీ నచ్చటంకదా కావాలి' సారధి మృదువుగా చెప్పాడు.

సగౌరవంగా వచ్చిన పెద్దమనుష్యుల్ని వాకిటిదాకా సాగనంపి వెనక్కి తిరిగాడు.

మేడమీద కిటికీలోంచి అమల వారి వంకే చూస్తోంది. బహుశ పెళ్ళికొడుకు మేడమీదనుంచి తననుచూచే మధుర వీక్షణాలను ఊహించి ఉండడు.

వాన తగ్గింది. గాలి చల్లగా అతి చల్లగా వీస్తోంది. విరగబూసిన మాధవీలత తన గొప్పతనాన్ని లోకానికి చాటుతోంది. ఆకాశంలో స్పష్టా స్పష్టంగా ఇంద్రధనుస్సు కనబడుతోంది. ఈ చల్లని సమయంలో మేఘాలను చూచి పరవశించి వనమయూరాలు మత్తెక్కి నాట్యం చేస్తూ ఉంటాయి.

'అత నెవరో! ఏం చదివేడో ఏం చేస్తున్నాడో' తనకు కాబోయే భర్తను గురించి తెలుసు కోవాలనే ఉబలాటం కన్యా సహజమైందే కదా! సారధి వారిని సాగనంపి లోపలికివచ్చి చాలా సేపైంది. ఇప్పటికీ

విశ్వాచారమంతా సీమంతిని సేకరించే ఉంటుంది.

అడుగులో అడుగు వేసుకుంటూ మెల్లగా మెట్లు దిగుతుంది అమల.

'మరైతే ఈ పెళ్ళి చూపు లెందు కొప్పుకున్నా వన్నయ్యా?'

'అరె చిన్నన్నయ్య ఎప్పుడు వచ్చాడు.' శ్రీహరి కంఠం విని ఆశ్చర్యపోయింది అమల.

'నాకు వివరాలు మొదట తెలియవురా! మంచి సంబంధం ఉందన్నాడు అతను. బాగుంది అనుకున్నాను. తీరా చూస్తే ఇదీ!'

'వాళ్ళు మంచి వాళ్ళే. ఉన్నది ఉన్నట్లు కుండ పగలగొట్టారు. మాకిది ఉందీ ఇదీ ఉందీ అని అబద్ధాలు ఎందరు చెప్పటం లేదు' వాళ్ళ మంచితనాన్ని సమర్థించింది వకుళ.

'వాళ్ళ మంచితన మనం కాదనలేదుగా! ఎంత మంచైతే మాత్రం చూస్తూ చూస్తూ అలాంటిచోట పిల్లనెలా పడవేస్తాం. మన మంత గతిలేని వాళ్ళమూ ఏమన్నానా' సీమంతిని వకుళ ఎక్కడ ఒప్పుకోమంటుందో అని సందివ్వకుండా అనేసింది.

'బాగానే ఉంది' శ్రీహరి బరువుగా నిట్టూర్చాడు.

'ఇప్పుడేమయిందిరా. అమలకి పెళ్ళి చేయలేకపోతామా! రాజాలాంటి సంబంధం తెస్తాం' సారథి మాటలకు మృదువుగనే సమాధానం చెప్పింది వకుళ.

'చూడండి బావగారూ! పిల్లవాడు లక్షణంగా ఉన్నాడు. ఆడపిల్ల నిచ్చేచోట గుణం ముందు చూడాలంటారు. వాళ్ళను చూస్తే చాలా మంచి...'

వకుళ మాట పూర్తికానీయలేదు సీమంతిని.

'చాలమ్మా! చిన్న కోడలా! మంచి మంచి అంటావు. మంచి కడుపు నింపుతుందా. అవ్వ! చూస్తూ చూస్తూ పిల్లని వాళ్ళకెలా ఇస్తాం. లోకులేమనుకుంటారు. తల్లిదండ్రి లేరు అందుకని అన్నలూ వదినలూ కలిసి పిల్లను ఏదోవిధంగా వదిలించుకున్నారు అనరూ. మంచంటావేమిటే' అంతస్థు చూడవద్దూ! ఆమె అంతటితో ఆపలేదు. 'ఏమో నాకీసంబంధం బొత్తిగా ఇష్టంలేదు. ఇహ మీ ఇష్టం' అనేసి అక్కడనించి వెళ్ళిపోయింది.

వకుళ కొంచెం గొంతు తగ్గించింది. వకుళ అమలను గమనిస్తూనే ఉంది. అమైనా ఆ యింటికి కొత్తకోడలు కాదుగా ఆడపిల్లకి అందం కూడా ముఖ్యమే ఈ రోజుల్లో.

'చూడండి బావగారూ! మన అంతస్తుకి తగిన సంబంధాలెన్నో చూశాంకదా! అందం, ఐశ్వర్యం, చదువు, హోదా అన్నీ ఉన్నవాడికి మన పిల్ల నచ్చనన్నా. అలా అని అమల బాగోదని నేననటం లేదంలోయ్. ఎలాగైనా పిల్ల చాయ తక్కువ కదా! ఆ రంగుమూలాన పిల్ల తేటుగా కనబడ్డం లేదు. వాళ్ళకి నచ్చితే మనకి నచ్చకా

...నకి వచ్చితే వాళ్ళకి నచ్చేకా విన్నారిలా!'

చిన్న వదిన ఆ క్షణంలో అమలకు దేవతలా అనిపించింది. చిన్న వదిన మాటకారే కాదు ఆలోచనాపరురాలు కూడా.

అందని పండ్లు

'నువ్వింక ఊరుకో! కష్టపడి తిరిగేది వివాహం చేసేది మేము తెచ్చే జీతం తప్ప ఆధారం లేనాయె. ఎంత లెక్చరర్ అయితే మాత్రం తల్లీ దండ్రీ, తమ్ముడూ చెల్లెలూ ఇంతమంది బాధ్యత అతనిమీదే ఉంది! ఇక అమ్మాయేం సుఖపడుతుందీ. నీపద్ధతి చూస్తే అది ఇంట్లో ఉండటం నీ కిష్టంలేదులాగుందే' శ్రీహరి కటువైన మాటలు వకుళ వాక్ప్రవాహాన్ని ఆపటమే గాక, అమల ఆశాదునిని పీల్చివేశాయి కూడా.

గిరుక్కున వెనక్కి తిరిగి మేడమీదకు పరుగెత్తింది అమల. గుండె పగిలేలా వెక్కి వెక్కి ఏడుస్తూ ఉన్నా ఎక్కువైపోతున్న దుఃఖభారాన్ని తీర్చుకోలేకపోయింది.

'అమలా! చీకట్లో పడుకున్నావేమిటమ్మా! అన్నం తిందువుగాని రా!' సీమంతిని లైట్లు వేసింది.

అమల ముఖం చూసి ఆమె నిర్ఘాంతపోయింది. కళ్లు ఎర్రగా జ్యోతుల్లా వెలుగుతున్నాయి. ముఖం వాచి ఉంది. ఇంకా వెక్కిళ్ళు వస్తూనే ఉన్నాయి.

'అమలా! ఏమయిందే, ఏముయిందమ్మా' చాలు ఆదుర్దాగా సీమంతిని అమలను తన అక్కున చేర్చుకుంది.

అమల అపుకుంటున్న దుఃఖం కట్టలు తెంచుకుంది. దానితో సీమంతిని మరింత గాబరా పడిపోయింది ఎప్పుడూ నవ్వుతూ తిరిగే పిల్లకి యేమైంది.

'మాయదారి సంబంధం! ఏం దిష్టి పెట్టారో! ఈ ఏడుపేమిటే' సీమంతిని మిరపకాయలకోసం లేవబోయింది.

'వదినా! నిరసంగా నిస్పృహాయంగా పిలిచింది అమల. ఆమెకు కన్నీళ్ళు ఆగటం లేదు. నాకేం దిష్టి లేదు.'

'మరేమిటి ఎందుకేడుస్తున్నావు! చెప్పు. ఇంత ఏడుపేమిటి నీకేం కష్టమొచ్చింది' సీమంతిని ఆత్రుత ఆగలేదు.

అమల కన్నీళ్లు తుడుచుకొని మంచం మీద కూర్చుంది. ఒక్క క్షణం ఊరుకొంది. 'వదినా నేనొక్కటి చెప్తాను. నమ్మదిగా విను' ప్రారంభాపూర్వకమైన ఈ సంభాషణ దేనికి ఉపోద్ఘాతమో తెలుసుకునే నేర్పు సీమంతినికి లేదు. కాని వినగల ఓర్పు మాత్రం ఉంది.

'మా పెద్దన్నయ్య ఎట్లా ఉంటాడు చెప్పు?'

— ఈ ప్రశ్నకి నెల్లబోయిందామె. 'బాగుం

'ప్రేక్షకుల మెప్పుని పొందే పాత్రలనే ఒప్పుకుంటాను...'

'భక్త శబరి' శోభన్‌బాబు నటించిన తొలి చిత్రం. కుర్రవాడు అందంగా వున్నాడు. బాగానే చేసాడు అని అనిపించుకున్నాడు. ఆ తర్వాత 'వీరాభిమన్యు' చిత్రంలో కథానాయకుని పాత్ర లభించింది. అభిమన్యుని భూమికలో 'తనకు



'అన్నింటినీ అంగీకరించడం ఇష్టంలేదు....'

తనే సాటి' అనిపించుకునే విధంగా దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు శోభన్‌చే నటింపచేసారు. ఆ పైన 'పుణ్యవతి' 'ఆడపడుచు' చిత్రాలలో క్లిష్టమయిన పాత్రలను చేపట్టి ఏ పాత్రనయినా చక్కగా పోషించగల సమర్థుడు' అని ప్రేక్షక పాత్రికేయులచే ప్రశంసింపబడ్డాడు.

ఇప్పుడు 'మనుషులు మారాలి' చిత్రం వచ్చింది. కార్మిక నాయకుడి పాత్రలో జీవించి తన నటనచే ప్రేక్షకులను మెప్పించాడు. తన నట జీవితానికి మెరుగులు దిద్దిన వ్యక్తి వి. మధుసూదనరావుగారేనని శోభన్ వ్యక్తపర్చారు. తనకు అవకాశాలు విరివిగా వస్తున్నాయని, కానీ అన్నింటినీ అంగీకరించడం తనకు యిష్టం లేదని వివరిస్తూ, కథ మంచిదై అందులో తను ధరించే వేషం ప్రేక్షకుల మెప్పును పొందగలిగేదిగా వుంటేనే తను ఒప్పుకుంటున్నానని వెల్లడించారు.

నేను యింతవరకు ధరించిన పాత్రలన్నీ నాకు నచ్చినవే. నేను బాగా నటించానా, లేదా అని నిర్ణయించాల్సింది ప్రేక్షకులే. ఎప్పటికయినా మంచికాలం కలిసివస్తుందనే నమ్మకం నాకుంది. నా కృషికి తగ్గ ఫలితం లభిస్తుందనే విశ్వాసం నాకుంది. ఇంతవరకు నేను పరిశ్రమలో అందర్నీ గౌరవంగా చూస్తున్నాను. వాళ్ళుకూడా నన్ను అదే రీతిగా ఆదరిస్తున్నారు. ప్రేక్షకులుకూడా నా పైన విపరీతమయిన అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆ అభిమానం తగ్గకుండా వుండడానికి నేను శాయశక్తులా ప్రయత్నిస్తాను' అన్నారు శోభన్‌బాబు

— శ్రీనివాస్

ఏకమ్మా! నీకేదో సోకింది. లేకపోతే ఇవేం ప్రశ్నలు.'

'కాదొదినా నా ప్రశ్నకి సమాధానం చెప్పు.'

'ఏదో ఉంటారు. అయినా మగ వాళ్ళలా ఉంటేనేం. నాకు నచ్చారు అంతే.'

'అవును నేనూ అన్నయ్య పోలికేగా ఏదో ఉంటాను నేను కూడా. నీకు నేను నచ్చ వచ్చు కాని ఊరివారందరికీ నచ్చుతానా! కాకి పిల్ల కాకికి ముద్దు. నువ్వు నన్ను తల్లివై పెంచావు.'

'ఏమిటమ్మా ఈ ధోరణి' సీమంతినికి ఉన్న మతి కాస్తా పోయేటట్లుంది.

'ఎన్నో సంబంధాలు వచ్చాయి మన కిష్టవిధాల నచ్చిన సంబంధాలు కొన్ని లేక పోలేదు. వాళ్ళకి నేను నచ్చలేదు. ఏదో ఒక లోపం ఉన్న సంబంధం మీకు నచ్చదు. వదినా! పెళ్ళికాని ఆడపిల్ల ఇలా బరి తెగించి మాట్లాడుతోందని అనవద్దు. నువ్వు నా తల్లివని చెప్తున్నాను. ఏ పిల్లైనా తన మనసులో మాట అమ్మకి గాక మరెవ్వరికి చెప్తుంది' అమల కంఠం బొంగురుపోయింది. సీమంతిని కళ్ళు చెమర్చాయి. ఆమె ఆడబిడ్డ భుజాలు పట్టుకొని తనకు దగ్గరగా తీసుకుంది.

'చెప్పు తల్లీ! నీకేం జంకు వద్దు.'

'ఆడది సుఖపడ గానికి భర్త గుణవంతుడు కావటం ముఖ్యం కదా వదినా. మన కింత డబ్బుంది కాని మా అన్నయ్య మంచివాడు కాకపోతే నీకు సుఖముండేనా. మీరు వేలికి వేలు కట్నం ఇవ్వగలరు. అందుకే మనకంటే లక్షాధికార్లకు నేను కోడల్ని కావాలని కోరుతున్నారు — నా సుఖం మీరు కోరుతున్నారు. కాదనను గాని నేను అందగత్తెను కాను మీరు అందలం ఎక్కించా లనుకున్నా నాకా అదృష్టం లేదు. వాళ్ళు తమ కుటుంబ పరిస్థితులు విడమరచి చెప్పారు. అతను యోగ్యుడని మీరే ఒప్పుకుంటున్నారు.

అమల మాటల అర్థం కొంచెం కొంచెం సీమంతినికి తెలుస్తోంది. తన ఆడబిడ్డ, తన చేతిలో పెరిగినపిల్ల ఇట్లా మాట్లాడటం ఆమెను ఆశ్చర్యంలో ముంచింది

ఎంత సేపటికీ భార్య రాలేదని మేడ మీదికి వచ్చిన సారధి గుమ్మానికి ఆనుకుని అట్లాగే నిలుచుండి పోయాడు. ఒక్కగా నొక్క చెల్లెల్ని స్వర్గంలాంటి ఇంట్లో పడవెయ్యా లనుకున్నాడు. ఆస్తి అంతస్తు ఇవే అతని ఆలోచనలోని స్వర్గం. కాని చెల్లెలి ఆలోచన వేరుగా ఉంది. ఇన్నాళ్ళూ తమ అంచనా తప్పుగా ఉందన్నమాట. చిన్నదైనా ఆమెలో ఉన్న ఆత్మ విమర్శ తనకు లేకపోయింది. 'నాకు అందం ముఖ్యంగాదు గుణవంతురాలై నాతోపాటు ఉద్యోగం చేసి కుటుంబాన్ని ఆదుకునే పిల్లకావాలి. నాకు కట్నం కూడా వద్దు' అన్నాడు పెళ్ళికొడుకు. అట్లాంటి వాడిని కాదనటం తప్పే మరి.

'అయితే ఈ సంబంధం ఖాయం చెయ్య మంటావా అమ్మా' మెల్లగా అడిగాడు సారధి.

అన్నను చూసి సిగ్గుతో తలవంచుకుంది అమల. 'అందని పళ్ళకోసం ఆశ పడితే లాభం ఏముందన్నయ్యా' అంది మెల్లగా. ●

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

బి. ఎమ్, విశాఖపట్నం

మనిషికి జీవితంలో సుఖాన్ని, నంతోషాన్ని సంతృప్తిని కల్గించేది ప్రేమా? కామమా? కులమా? పంఘమా? పిచ్చి నమ్మకమా?

పిచ్చి నమ్మకమనే ఖాయం చేద్దాం.

జె. జి ఆర్, ఇచ్ఛాపురం

కళ్లకు కన్పించేదంతయు సత్యమని నమ్ముతుంది లోకం. గాని కొన్ని అనత్యాలు సత్యాలుగా కన్పిస్తాయి నిజం అంటారా? కాదంటారా?

సత్యాసత్యాలు చూసి నిర్ణయించేవి కావు. మనస్సు నిర్ణయించాలి వాటిని. అందుకే కదా— తెల్లని వన్నీ పాలనీ, నల్లనివన్నీ నీళ్లని నమ్మవద్దంటుంది— కంటికి కనుపించని విజ్ఞానం.

ఎస్. జి బి కొడమంచిలి

సృష్టిలో కెల్లా అపురూపమైనదేమిటి?

సహృదయము.

కె వి. ఆర్, నెల్లూరు.

ఆడవాళ్ల కెందుకండీ అంతగర్వం?

మగవాడికి తల్లి అయినందుకు, ప్రేయసి అయినందుకు, భార్య అయినందుకు.

ఎమ్. ఎస్. కె, రేపల్లి

ఈ రోజుల్లో న్యాయమనేది ఎక్కడ ఉన్నదండీ?

అయ్యో, మనుష్యులే ఉండడానికి స్థలం సరిపోక పోవడం లేదు— న్యాయానికి చోటెక్కడ?

పి ఆర్, గోర్లదిన్నె (అనంతపురం)

స్త్రీ అధికముగాను, వెకిలిగాను నవ్వితే అనర్థానికి దారి తీస్తుందంటారు కదా పురుషుని నవ్వు అనర్థానికి దారి తీయదా?

ఆడదాని పోకడ పట్టించుకున్నంతగా యీ లోకం మగవాడిని పట్టించుకోదు. అంతే.

టి ఎ. ఎస్, పిఠాపురం

రామలక్ష్మిగారూ మీరు నమ్ముతారో నమ్మరోగాని ఈ కాలంలో నిజం చెప్తే నమ్మటంలేదు. కాని అబద్ధం చెప్తే నమ్ముతున్నారు!

నిజమేమరి. నిజం ఎవరు చెప్తారులే అని నమ్మి అబద్ధాల్ని నమ్ముతుంటారు!

పి. పి కె. సికింద్రాబాదు

ఏమండీ రామ...లక్ష్మిగారూ మీ పేరు నిజానికి విరుద్ధంగా ఉందే?

ఏం.....'స్త్రీలలో లక్ష్మి' అని అర్థం చెప్పుకోండిమీ! సరియా పోవున్సు

ఎస్ టి పి వి, విజయనగరం

ఏమండీ ప్రపంచంలో స్వార్థరహితులనే వారెవరేనా ఉన్నారా? ఉంటే ఎవరు?

ఉన్నారు— పిచ్చివాళ్లు!

కె పి వి. హైదరాబాదు

...చాలామంది మీరు బొట్టు పెట్టుకోరని చెప్పారు కాని నేను మిమ్మల్ని వెతకేసుకు వచ్చాను ... కాని ఒకానొక సందర్భంలో ఈ ఊళ్లో మిమ్మలను చూశాను నిజంగానే మీరు బొట్టు పెట్టుకోరు. మన సాంప్రదాయాచారాలు మీకు తెలుసుకదా? అన్ని ఆభరణాల కన్న బొట్టు స్త్రీకి అమూల్యాభరణం అని...

అమూల్యాభరణంకాదు, అలవాటు మాత్రమే అంటాను నేను. చిన్నతనం నుంచీ నాకా అలవాటు లేదు. ఇక ఇప్పుడు కొత్తగా రాదు. అంతేగాని దానికో పెద్ద కారణం లేదు సోదరీ.

ఎస్ ఆర్. ఆర్. కోరుకొల్లు

మా ఆవిడ నేను బడికి వెళ్లేసరికి వంట వండదు. ఏమైనా అంటే పుట్టింటికి పోతానంటుంది.

నిక్షేపంలా వెళ్ళిరమ్మను తమ్ముడూ, రెండు నెల్లు అక్కడుంటే బుద్ధి అదే వస్తుంది. .... తనకై తాను వచ్చేదాకా రమ్మని పిలవకు.

కె. ఎస్ పి, పిఠాపురం

ఆడవాళ్లనేమేనా అంటే ఇతర రచయిత్రుల లాగా మీరూ మండిపడతారా?

నేనెక్కువగా మగవాళ్లని వెనకేసుకుని వస్తున్నానని ఆడ రచయితలే కోప్పడుతున్నారు పార్థసారధిగారూ!?

జె కె ఆర్, కాకినాడ

నగ్న సత్యం అంటే ఏమిటి?

బట్ట విడిచిన అసత్యమే! [పోనీ జంకకుండా చెప్పిన అబద్ధం అందామా?]

వి. ఆర్ ఆర్, విజయనగరం

పనిమనిషికీ పెళ్ళానికీ తేడా లేదంటాను.

ఎందుకు లేదూ? నెలకి పాతికో పరకో పుచ్చుకుని పని చేసేది పనిమనిషి. ఏం పుచ్చుకోకుండా చాకిరీ చేసేది పెళ్లి చేసుకున్న పెళ్లాం!

ఎ. ఎస్. ఆర్, బరంపురం

హంతకుణ్ణి మీ రెలా నిర్వచిస్తారు మేడమ్.

జీవితాన్ని మరీ తేలికగా తీసుకునే [తీసే] వాడు హంతకుడు!

నేర్పరి ఎవరు?

భార్య పుట్టిన రోజు జ్ఞాపకం పెట్టుకుని వయస్సును మరిచి పోయేవాడు!

ఎమ్. కె ఆర్, కాకినాడ

మీ రచయిత్రుల సభలవల్ల మీరేం గ్రహించారు?

ఒక్కరొక్కరుగా ఏం చేయలేమనీ, నలుగురూ కలిసీ ఏం చేయడం కుదరదనీ. .....

పి. వి. ఎల్, మొలగవల్లి

ఒక యింటి కోడలుగా యిల్లాలుగా, వదినగా, తల్లిగా భార్యగా స్త్రీ చేయవలసిన దేమిటి?

చేయవలసినదేమోగాని, చేయకల్గినది— తలొగ్గడం—మాత్రమే.

నిరంజన్, న్యూఢిల్లీ

రామలక్ష్మిగారూ మానవుడు భూమ్యాకర్షణ శక్తినుండి చంద్రాకర్షణ శక్తినుండి తప్పించుకో కల్గుతున్నాడు గాని స్త్రీ ఆకర్షణ శక్తినుండి తప్పించుకోలేక పోవడానికి కారణం?

తప్పించుకోవడం ఇష్టంలేక పోవడమే!

యస్. ఏ కె, కొండమడుగు

అక్కా మీరు విదేశమునకు వెళ్లినారా?

లేదు భాయీ, కనీసం ఏనాం వెళ్లినా బాగుండేదని ఇప్పుడనుకుంటున్నాను!

కమల, హోసూరు

నాలాంటి పాఠకులు తమ అభిమాన రచయిత్రులని తమ ఊహ ప్రకారం ఊహిస్తారు. కాని వారి ఫోటోలు చూశాక మా ఊహలన్నీ తప్పుడుగా ఉంటాయి అందుకు ఈ విషయంలో అందరూ మాలతీచందూరు గారిని అనుకరిస్తే బాగుంటుందంటాను.

బాగుంది. అంతా భానుమతి రామకృష్ణంత అందంగా ఎలా ఉంటారు సోదరీ. అంతమాత్రంచేత ఫోటో మానుకోవాలా?

సినిమా

ఏకవీరని రాష్ట్రపతికి చూపించడానికి ఏర్పాట్లు

'కవిసామ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ విరచితంబయిన 'ఏకవీర'ను తెర కావ్యంగా నిర్మించిన శ్రీ డి. ఎల్. నారాయణ కృషి ఫలించి, చిత్రం మహోన్నతంగా దర్శకుడు శ్రీ సి. ఎస్. రావుచే రూపొందించబడింది. కవి లిఖించిన నాలుగు ప్రధాన పాత్రలను ఎన్. టి. రామారావు, జమున, టి. ఎల్. కాంతారావు, కె. ఆర్. విజయలు పోషించారు. ఈ చిత్రానికి డాక్టరు సి. నారాయణరెడ్డి సంభాషణలు, మహదేవన్ సంగీతం. సత్యనారాయణ ఛాయాగ్రహణం నిర్వహించారు. ఈ చిత్రం డిసెంబరు మొదటివారంలో విడుదలవుతుంది.

చిత్రం విడుదలకు ముందు భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 'ఏకవీర'ను నవంబరు ముప్పైన చూడడానికి అంగీకరించారు. ఢిల్లీలో ఈ చిత్రం ప్రదర్శనకు తగిన యేర్పాట్లను నిర్మాత శ్రీ డి. ఎల్. నారాయణ చేస్తున్నారు. ఢిల్లీలో ప్రదర్శన కాగానే హైదరాబాదులో మన ముఖ్యమంత్రి మరియు ఇతర ప్రభుత్వ ప్రముఖులు డిసెంబరు మూడవ రోజున 'ఏకవీర'ను చూడగలరని తెలుస్తుంది.

మూడవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

భారతదేశంలో జరుగనున్న తృతీయ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో తెలుగు 'మోహనాంబాళ్, ఆశయం, కట్టు బొమ్మన్, ఎంగవీట్టు పిళ్ళై, నుడి గుండాలు, పాపకోసం, కథానాయకుడు, బెల్లిమోడ, నమ్మ మక్కళ్, తబరిమత్తె అయ్యప్పన్, తత్ చాల్ ఒతెనవ్, రాజ్ కుమార్' చిత్రాలు పాల్గొనగలవని తెలుస్తుంది. ఈ ప్రదర్శన డిసెంబరు మూడవ వారంలో వుండగలదని తెలుస్తుంది.

పోటీకి బందిపోటు దొంగలు

సర్వమానవ సౌభ్రాతృత్వం, శాంతి అహింసలు మన జాతిపిత గాంధీజీ రూపొందించిన సిద్ధాంతాలు. ఈ సిద్ధాంతాలను ఆధారంగా గొప్ప చలనచిత్రాలకు రెండు బహుమతులు యివ్వబడుతాయని తెలుస్తుంది. ఈ పోటీలో పాల్గొనడానికై మాధవీ పిక్చర్స్ బందిపోటు దొంగలు చిత్రాన్ని ఢిల్లీకి పంపించారు.



"తాళిబొట్టులో" విజయనిర్మల, కృష్ణ

నాగేశ్వరరావు షష్టిపూర్తి

హీరో నాగేశ్వరరావుకు షష్టిపూర్తి జరిగింది. అరవై సంవత్సరాలు నిండిన ఆయన కర్ణుని మించిన దాతగా అందరిచే కొనియాడబడుతున్నారు. నాగేశ్వరరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. మొదటివాడు అక్కినేని. రెండవవాడు పద్మనాభం. నాగేశ్వరరావు పద్మనాభంగార్ల గారాబు చెల్లెలే అనిత. నాగేశ్వరరావుకు మనసిచ్చిన మగువే కాంచన. షష్టిపూర్తి



"అక్కా చెల్లెలు"లో నాగేశ్వరరావు, జానకి



'యమలోకపు గూఢచారి'లో కృష్ణకుమారి, జగ్గయ్య

కారుపుకుంటున్న నాగేశ్వరరావును చూపిస్తూ నైనలుగురూ ఒక చక్కటి పాటను పాడారు.

ఓ నాన్నా... నీ మనసే వెన్న
అమృతంకన్న... అది ఎంతో మిన్న
ముళ్ళబాటలోనే నీవు నడిచావు
పూలతోటలోనే మమ్ము నడిపావు—

అనే పాటను సి. నారాయణరెడ్డి వ్రాయగా, చలపతిరావు సంగీతాన్ని సమకూర్చారు. ఘంటసాల సుశీల జయదేవ్‌లు కమ్మగా పాడారు. పాటకనుగుణ్యంగా దర్శకుడు

సినిమా

సంజీవి పటీనటులచే చక్కటి నటనను రాబట్టారు.

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మిస్తున్న 'ధర్మదాత'లో నాగేశ్వరరావు తండ్రీ కొడుకులుగా (రెండు పాత్రలను) విశిష్టమయిన నటనను చూపెడుతున్నారు. రెండు పాత్రల వైవిధ్యాన్ని వెంకటరత్నం ఛాయాగ్రహణం అద్భుతంగా చూపెడుతూంది. ఈ సాంఘికానికి మాటలను పినిసెట్టి, పాటలను నారాయణరెడ్డి సంగీతాన్ని

చలపతిరావు, దర్శకత్వము కె. వి. ఎస్. రెడ్డి, ఛాయను వెంకటరత్నం, కళను జి. వి. సుబ్బారావు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది. ముఖ్యపాత్రలను అక్కినేని, జానకి, కాంచన నాగభూషణం, పద్మనాభం, గీతాంజలి, శోభలింగి, విజయలలిత, అనిత పోషిస్తున్నారు.


ఏర్కాడులో ఔట్‌డోర్ షూటింగ్

గౌతం పిక్చర్స్ నిర్మిస్తున్న 'అలీబాబా



"దొరలా — దొంగలా!"లో భారతి

నలభై దొంగలు' యొక్క అవుట్‌డోర్ కేరళలో జరుగుతుందని వ్రాసివున్నాము, కొన్ని అనివార్య కారణాలవల్ల, షూటింగును సేలం దగ్గరవున్న ఏర్కాడులో నవంబరు 17 నుండి 21 వరకు జరిపారు. దర్శకుడు నెలాకాత్య, నిర్మాత రామబ్రహ్మం, ఛాయాగ్రాహకుడు సేఠ నవంబరు 13 వ జయశ్రీ, లోకేషన్సు



'శ్రీ దేవి!'లో కె. ఆర్. విజయ

నిర్ణయించారు నవంబరు 16 న ఎన్ టి రామారావు, జయలలితలు వెళ్లారు 18 న సత్యనారాయణ వెళ్లి వాళ్లను కలుసుకున్నాడు. ఎన్ టి రామారావు జయలలిత డ్యూయెట్ (ఒకటి) జయలలిత సోలో ఒకటి, సత్యనారాయణ రామారావు, జయలలితకు సంబంధించిన షాట్సు కొన్ని యీ నాలుగు రోజుల్లో చిత్రీకరించబడ్డాయి ఈ చిత్రానికి సి. వి. నరసరాజు కథకుడు, ఘంటసాల సంగీత నిర్దేశకుడు ముఖ్యపాత్రలను ఎన్ టి రామారావు,



'బొమ్మలాట'లో సరస్వతి, జయలలిత.



'బంగారు కుటుంబం'లో
విజయనిర్మల

జయలలిత, నాగభూషణం, సూర్యకాంతం, మిక్కిలినేని, హేమలత, అల్లు రామలింగయ్య రమాప్రభ పోషిస్తున్నారు.

టైటిల్ పాత్రలో వాణిశ్రీ

నరసరాజు మాటలను సమకూర్చిన మురుగన్ బ్రదర్స్ 'చిట్టి చెల్లెలు' షూటింగు ఎ వి ఎం స్టూడియోలో నవంబరు 9 న ప్రారంభమైంది ఈ చిత్రంలో టైటిల్ పాత్రను వాణిశ్రీ ధరిస్తోంది ఇతర ముఖ్యభూమికలను ఎన్ టి రామారావు, హరనాథ్, గుమ్మడి.

పదేళ్ల బాలిక వైణిక విద్వత్తు

సంగీత దర్శకుడు అశ్వత్థామ కుమార్తె చి॥ గాయత్రి వయసు పదేళ్లే అయినా వీణ వాయించడంలో అసాధారణ ప్రజ్ఞావంతురాలు. ఇటీవల గాయత్రి వీణ కచ్చేరిని విన్నాను ఆమె ప్రజ్ఞను చూచి ఆశ్చర్యపోయాను ముఖ్యంగా ముల్తాన్ రాగంలో కబీరు కీర్తన నొకదాన్ని యీ పాపాయి వాయించినప్పుడు శ్రోతల హృదయాలు పరవశించాయి ఇంత లేత వయస్సులో వైణిక విద్వత్తు యీ పాపకు లబ్బడం పూర్వజన్మ సుకృతమేనని చెప్పాలి. భారతియార్ రచించిన 'చిన్నం చిరు కిలియె కన్నమ్మ చెల్వ కలంజియమే' పాటకు యీ పాపాయి వీణ మీటిన తీరు శ్రోతలకి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది పదేళ్ల వయసులోనే యింతటి పాండిత్యాన్ని హస్తగతం చేసుకున్న గాయత్రికి ముమ్ముందు ఉజ్వల భవిష్యత్తు ఉందనటంలో అతి



గాయత్రి

శయోక్తి లేదు ఈ పాప యింట్లోనే తన తల్లి కమలా అశ్వత్థామ వద్ద వీణ నేర్చుకుంటుంది.

—శ్రీనివాస్



'కథానాయిక మొల్ల'లో గీతాంజలి, వాణిశ్రీ

శోభనగిరి, పద్మనాభం, రాజశ్రీ, గీతాంజలి, లక్ష్మి ధరిస్తున్నారు. ఈ చిత్రంయొక్క దర్శకత్వాన్ని ఎం. కృష్ణన్ (మళయాళంలో ప్రముఖ నిర్దేశకుడు) నిర్వహిస్తున్నారు చిత్రకథనుడగు హానాథన్ వ్రాసారు సంగీతాన్ని రాజేశ్వరరావు, ఛాయను తంబు చేపట్టారు

విద్వత్ సభలో
వికటకవి సమయస్ఫూర్తి

శ్రీకృష్ణ దేవరాయుని కొలువులో ప్రతి నిత్యం విద్వత్సభ జరగడం ఆచారం ప్రతి రోజూ పరదేశాలనుండి కవులు, గాయ-

సినిమా

కులు, నృత్యకళా కోవిదులు అక్కడికి రావడం, సవాలు చెయ్యడం సంప్రదాయం సంగీతం సాహిత్య సరస్వతులకు నిలయమయిన కృష్ణదేవరాయని కొలువులో ప్రసిద్ధులు అయిన ఎనమండుగురు కవిపుంగవులు కొలువు చేరియున్నారు రాయలను, కవి శ్రేష్ఠులను, అందరినీ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే విచిత్ర వ్యక్తి ఒకడున్నాడు అతడే వికటకవి తెనాలి రామలింగడు.

ఒకరోజు యథాప్రకారం రాయలు తన కవులతో యిష్టాగోష్ఠి సల్పుతున్న సమయం-

ఘటుడొకడొచ్చి ఏవరో కళాకారిణి దర్శనార్థం వచ్చినట్టు వర్తమానం తెచ్చాడు. ఆమె వచ్చింది. గజ్జె కట్టింది. అనేక విధాలుగా నృత్యం చేసింది పలు భాషల్లో పాడింది. నేను ఏ జాతిదాన్నో చెప్పమని సవాలు చేసింది ఆమె నృత్యానికి సభ అబ్బురు పడింది ఆమె అభినయ కౌశలాన్ని అందరూ శ్లాఘించారు ఆమె సవాలుకు అందరూ తెల్ల మొగం వేసారు. ఆమె వేసిన చిక్కు ప్రశ్నను విడదీసేదెలా అని అనుకుంటున్న సమయంలో తెనాలి రామలింగడు లేచి 'నీవు తమిళ జాణవు' అని



'బందిపోటు భీమన్న'లో
కృష్ణ, మంజుల

నిర్ణయించాడు ఆమె సిగ్గుతో తలవంచుకుంది రాయలు రామలింగడ్ని, అతని సమయస్ఫూర్తిని ప్రశంసించి వచ్చిన కళాకారిణిని వుచితరీతిని సత్కరించారు. ఈ హాస్యరయిన దృశ్యాన్ని 'కథానాయిక మొల్ల'లో చూడగలం పద్మనాభం దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రంలో కనిపించే పై సన్నివేశంలో నాట్యకళా కోవిదగా జ్యోతిలక్ష్మి, తెనాలిరామలింగడిగా పద్మనాభం, రాయలుగా సత్యనారాయణ చక్కగా నటించారు అయిదు భాషల్లో

సినిమా డైరీ

- మురుగన్ బ్రదర్స్ "చిట్టి చెల్లెలు" షూటింగు వి వి ఎం లో ఎం కృష్ణన్ దర్శకత్వంలో నవంబరు 9 నుండి 17 వరకు జరిగింది ఎన్ టి రామారావు, రాజశ్రీలు పాల్గొన్నారు
- ముత్తువేల్ పిక్చర్స్ "అవాటై ఆనందన్" షూటింగు ఏ వి ఎం లో నవంబరు 9 నుండి 11 వరకు జరిగింది కృష్ణన్ పంజు దర్శకత్వంలో జయలలిత, ఏ వి ఎం రాజన్ పాల్గొన్నారు
- టైగర్ ప్రొడక్షన్స్ "అఖండుడు" షూటింగు సినెస్టూడియో లో నవంబరు 13 నుండి 16 వరకు జరిగింది గీతాంజలి, ముక్కామల మరియు కృష్ణ, భారతి పాల్గొన్న సన్నివేశాలను వి రామచంద్రరావు చిత్రీకరించారు
- పద్మావతీ ఫిలింస్ యొక్క షూటింగు మీనంబాకం ఏరోడ్రోమ్‌లో నవంబరు 17 న జరిగింది కృష్ణ, రాజబాబు మరియు గ్యాంగ్‌స్టర్లు పాల్గొన్న దృశ్యాలను మల్లికార్జునరావు చిత్రీకరించారు
- గౌతం పిక్చర్స్ "ఆలీబాబా నలభై దొంగలు" షూటింగు నవంబరు 17 నుండి 21 వరకు పిఠాపురంలో జరిగింది జయలలిత, రామారావు, సత్యనారాయణలకు సంబంధించిన సన్నివేశాలను విఠలాచార్య చిత్రీకరించారు

పోషిస్తున్నారు ఈ చిత్రం జనవరిలో విడుదలవుతుందని తెలుస్తున్నది.

కలర్‌లో కొన్ని దృశ్యాలు

ఎస్. వి. రంగారావువద్ద సహాయ దర్శకుడుగా పనిచేసి, 'సతీ అరుంధతి' చిత్రానికి దర్శకత్వం నిర్వహించిన నందనరావు మహాలక్ష్మి మూవీస్‌వారి 'మా నాన్న నిర్దోషి' చిత్రాన్ని డైరెక్టు చేశారు టి శారదాంబ కథకు పద్మరాజు మాటలను వ్రాసారు ఈ చిత్రానికి పెండ్యాల సంగీతాన్ని స్వామి ఛాయను, బి. చలం కళను నిర్వహిస్తున్న ఈ సాంఘికంలోని ముఖ్య భూమికలను




'మా నాన్న నిర్దోషి'లో కృష్ణ, విజయనిర్మల

కృష్ణ, విజయనిర్మల, గుమ్మడి, నాగభూషణం, సూర్యకాంతం, విజయలలిత రాజబాబు, రమాప్రభ, అనూరాధ, బేబి శశి ధరిస్తున్నారు ఈ చిత్రంలోని కొన్ని దృశ్యాలు కలర్‌లో చిత్రీకరించబడ్డాయి

భవానీ ఫిలింస్ చిత్రం

భవానీ ఫిలింస్ నిర్మిస్తున్న సాంఘికానికి కమలాకర కామేశ్వరరావు నిర్దేశకుడు. దాసయ్యవరప్రసాదు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సూరి మాటలను, అశ్వత్థామ సంగీతాన్ని, బి. ఎస్. కృష్ణ కళను, విల్లిప్ప ఛాయను




'పచ్చని సంసారం'లో రామకృష్ణ, కృష్ణ, సంధ్యారాణి, వాణిశ్రీ

"మద్యపాన నిషేధం రద్దు —చిత్రాలపై దాని ప్రభావం"

'సినిమాకి వెళ్ళే వాళ్లలో సగంమంది...'

ప్రముఖ దర్శక నిర్మాత విఠలాచార్య:



కర్ణాటకలో యిరవై శాతం వసూళ్లు తగ్గాయి. అదే విధంగా మద్యపాన నిషేధం రద్దు మన చిత్రాల వసూళ్లమీద దెబ్బ కొడుతుంది. సినిమాకు వెళ్ళేవాళ్లలో సగం మంది మందుకొట్టుకు వెళ్ళడం ఖాయం

'తేడా చాలా తక్కువే...'

"కథానాయకుడు" అధినేత శ్రీ గోపాలకృష్ణ

మద్యపాన నిషేధం రద్దు మన చిత్రాలపై యెలాంటి ప్రభావాన్ని తెలేదు వసూళ్లలో తేడాకూడా చాలా తక్కువగానే వుంటుంది ఆ తేడాకూడా ఏవరేజి చిత్రాల్లోనే కనిపిస్తుంది హిట్ పిక్చర్లకు వచ్చేడబ్బు ఏమాత్రం తగ్గదు. ఆరు లక్షల వసూలుచేసే ఏవరేజి చిత్రానికి అయిదున్నరలక్ష రావచ్చు దీనివల్ల మన పరిశ్రమకు యేలాంటి అపాయం రాదు

'అపచారం ..పరిశ్రమకి పెద్ద ప్రమాదం ..'

విలన్ నటుడు సత్యనారాయణ:



మద్యపాన నిషేధం రద్దు చెయ్యడం అపచారం. ఈ అపచారం వల్ల మన పరిశ్రమకు పెద్ద ప్రమాదం జరిగిందనే చెప్పాలి. ప్రేక్షకుల (సినిమా చూచే వాళ్ల సంఖ్య) మనస్సు కొత్త మోజుతో మద్యపానంపైపై మొగ్గుతుంది మనిషి నైతికంగా దెబ్బతింటాడు కూడా.

సేకరణ—శ్రీనివాస్.



'భవానీ ఫిలింస్ చిత్రం'లో లక్ష్మి, శోభన్‌బాబు

మార్తాండ్ ఎడిటింగును నిర్వహిస్తున్నారు. చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, నాగభూషణం, రాజ్‌బాబు, ముక్కామల, ధూళిపాళ, త్యాగరాజు, ప్రభాకర్, సరోజాదేవి, లక్ష్మి, హేమలత, రమాప్రభ పోషిస్తున్నారు. 'ఏకాంతుడు' అనే పేరును క్యాన్సిల్ చేశారు. మంచి టైటిల్‌కోసం వెతుకుతున్నారు. నిర్మాణ వ్యవహారాలను శ్రీ (వారసత్వం) నిర్వహిస్తున్నారు.

సినిమా

స్వర్గీయ ఎస్. ఎస్. వాసన్‌గారి అల్లుడు మణి జెయ్ మూవీస్‌కు అధినేత. ఈ సంస్థ నిర్మించిన మొదటి కలర్ చిత్రం శాంతి నిలయం (తమిళం). ఇప్పుడు 'నిండు హృదయాలు' చిత్రాన్ని తమిళంలో విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. వీరు నిర్మించనున్న తెలుగు చిత్రంలో నాయకపాత్రను పోషించడానికి నాగేశ్వరరావు అంగీకరించారు.

* * * * * *



'అమ్మకోసం'లో విజయనిర్మల

మీకు తెలుసా?

హిందీ నటుడు జితేంద్రకు ఏడుకొండలస్వామి మీద అపారమయిన భక్తి. అందుకే తన సంస్థకు తిరుపతి పిక్చర్స్ అని పేరు పెట్టారు.

నడిగర్ తిలకం శివాజీగణేశన్‌కు మనుమరాలు పుట్టింది. ఆ పాపకు శివాజీ పోలికలు ఉచ్చుగుద్దినట్లు వున్నాయట. శివాజీకి పట్టరాని సంతోషంగా వుంది.

మద్రాసు షరీఫ్, ప్రముఖ నిర్మాత, పెద్ద పంపిణీదారుడయిన శ్రీ సుందరలాల్ నహాతా నిర్మించనున్న సాంఘిక చిత్రంలో ఎన్. టి. రామారావు హీరోగా నటించగలరట.

ప్రముఖ గాయకి శారద ఇంగ్లీషు భాషలో కూడా ప్రత్యేకమయిన పాటలను పాడడానికి ప్రాక్టీసు చేస్తున్నదట. ఆమె శ్రీ గంగాధరరావు పిక్చర్‌లో కొన్ని పాటలను పాడగలరని తెలుస్తోంది.

ఫల్గుణా ప్రొడక్షన్స్ అధినేతలు శ్రీయుతులు వి. కామేశ్వరరావు, రాఘవులు తమ చిత్రాన్ని డిసెంబరు 19న ప్రారంభించడానికి ముహూర్తాన్ని నిశ్చయించారు. ఈ చిత్రానికి విజయ బాపినీడు కథను, పినిసెట్టి మాటలను వ్రాశారు. సంగీతాన్ని కోదండపాణి, కళను సూరన్న, ఛాయను కన్నప్ప నిర్వహించేందుకు నియమించబడ్డారు. శ్రీ కె. వి. నందనరావు దర్శకత్వంలో తయారుకానున్న ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎస్. వి. రంగారావు, శోభన్‌బాబు, గుమ్మడి, రాజ్‌బాబు, చంద్రమోహన్, కె. వి. చలం, వాణిశ్రీ, విజయలలిత, రేణుక ఇత్యాదులు పోషించగలరు.

—శ్రీనివాస్

పుస్తకాలు

ఆంధ్రశ్రీ

రచన: పడాల, ప్రచురణ: ఆంధ్రశ్రీ పబ్లికేషన్స్ రాజమండ్రి—3, పేజీలు 298, వెల: రు. 5.

రచయిత మాటల్లో 'భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దారి పొడుగునా గుండె నెత్తురులు తర్పణ చేసి, తనువునే త్యజించిన అచ్చపు తెలుగు బిడ్డ— అల్లూరి సీతారామరాజు. ఈ యోధుని చరితను వెలార్చడానికి కంటిపై కునుకునూ, ఆకలినీ మరచి, గుండెను క్రొవ్వొత్తిలా వెలిగించి, ఆ వెలుతురులో ఆరేండ్లు పరిశోధన గావించా— ఆ విప్లవ ప్రాంతాన్ని, నాటి వీరుల్ని, ఆయన కుటుంబీకుల్ని, దర్శించా, ప్రభుత్వ దస్త్రాల్ని పరిశీలించా' కానీ ఆయన కృషి ఫలించనే లేదు. 'ఆంధ్రశ్రీ'కి బహుళ ప్రాచుర్యం లభించినా, పుస్తకం మాత్రం గుణపారిజాతం కాలేకపోయింది. రచయితకు భాషా దౌర్బల్యమే కాదు, రచనా సంస్కారం కూడా లేదు శకుంతల గర్భభారంతో ఉన్నదని చెప్పడానికి 'పొత్తి కడుపు వాచిందా పూబోడికి' అంటారు పడాల. బ్రిటిషువారిని 'కీచకులు, ధృతరాష్ట్రులు' అంటూ సంబోధిస్తారు రచయిత. శశి, రామల కథకులు ఒకవిధంగా. 1897 నుంచి 1924 లో సీతారామరాజు భౌతిక దేహాన్ని విదేశీయులు దహించడం వరకూ, ఆతర్వాత 1956 లో కృష్ణదేవ పేటలో చిటికెల భాస్కరరావు గారి స్మృతివరకూ ఈ పుస్తకంలో వర్ణించబడింది. అయితే ఈ వర్ణనలో ఆవేశం ఉంది. కానీ ఒక జీవిత చరిత్రను, చరిత్రపుటల్లో శాశ్వతత్వం పొందిన మనిషి చరితను వ్రాయవలసిన తీరు మాత్రం రచయితకు పట్టుబడలేదు. 1957 లో తొలి ముద్రణం పొంది, 1966లో నాల్గవ ముద్రణం పొందిన ఈ పుస్తకంలో ముద్రాణాస్ఖాలిత్యాలతో పాటుగా, దుస్సంధులు, వర్ణవాదోషాలు, దుష్టసమాసాలు కోకొల్లలు. 'పలు పత్రికాభిప్రాయాలను పాటించి యీ నాలుగవ ముద్రణలో మార్పులేమీ చేయలేదు.' ఇది ఘనత కాదు. ఇప్పటికైనా పడాలవారు ఏ పండితునికో, ఉత్తమ సాహితీ మిత్రునికో చూపించి ఇందులోని దోషాలను తొలగిస్తే, అంతకన్నా, అల్లూరివారి ఆత్మకు మరొక మంచి నివాళి ఉండదు.

—శ్రీరామచంద్రమూర్తి

లోవెలుగులు

యువజన కవితా సంకలనం, సాహితీ సమితి ప్రచురణ, ముప్పారం వరంగల్ తాలూకా. 38 పేజీలు, వెల రూపాయి

ఇందులో ముప్పై ముగ్గురు కవులవి 'కవితలు' అని వారు చెప్పుకునేవి ఉన్నాయి. వరంగల్లు జిల్లా నవకవుల రచనల్లో మేలిమిగా ఉన్నవి తీసి ఈ పుస్తకరూపంలో అచ్చు వేశారట. వీరిలో చాలామంది కవిత్వ రచనకు బొత్తిగా కొత్తవారులా కనిపిస్తున్నారు. ఛందోబద్ధమైన కవిత్వం కన్న వచన కవిత్వం అనేది చాలా సులభమైన దిమను అనీ, దానిని ఏవరు పడితే వారు అలవోకగా వ్రాసి పారెయ్యవచ్చునని అపోహ ఒకటి ప్రబలంగా ఉన్నట్లు కనిపిస్తుంది. సంఘం మీద పళ్లు కొరికినంతమాత్రాన కవిత్వం అయిపోతుందా?

హృదయ ప్రమిదలు, ఆత్మవత్తి, రక్తపర్వ తరుగులు, భగ్నసెగలు వంటి దుష్టసమాసాలకేమి గాని 'నువ్వు పెద్ద గాలాలు' అనే కవితలో

'మారాతల్నీ చూసి
'ఇవేవో మహత్తర తత్వాలున్నట్లున్నాయని భ్రమపడబోకు.'

అని హెచ్చరిక చేశారు. ఈ కవితలు చూసితే, అటువంటి భ్రమ కలిగే అవకాశం ఎంతమాత్రమూ లేదు.

నేస్తం, వారసునిగా నిన్ను నియమిస్తున్నాను విశ్వశాంతి, బ్రతుకు, నడిచి వస్తున్న జ్యోతి, అనావృష్టి, అనే కవితలు ఉన్నంతలో బాగున్నాయి.

'కూలివాని చేతిలోని
కొడవలి ప్రశ్నగుర్తులా ఉంది'

చక్కని భావం.

'తెల్ల చొక్కాల కింద నల్ల తాచులకి
జనమేజయ యజ్ఞం జరపండి.
దయదలచి ఒక్క తక్షకుణ్ణి
కూడా రక్షించకండి'

తెల్ల చొక్కాలు ఉద్యోగస్తులు. నల్లతాచులు లంచగొండితనం. యజ్ఞ కుండంలో పడకుండా ఇంద్రసింహాసనాన్ని చుట్టుకుని తప్పించుకునే తక్షకులు వారిలో ఉంటారు. బాగుంది ఊహ.

'గాంధీజీని చంపిన కత్తి
కింగ్ గుండెను గుచ్చి యెత్తి
మానవతకై పోరాడిన వారికిదే
గతియని చాటింది ఎలుగెత్తి.

నిష్ఠురమైన సత్యం.

'ఇక్కడ నివసిస్తున్న వారు తమ కండరాలను
తామే వండుకు తింటారు.

అప్పులవాళ్ళ కోసే ఆయురారోగ్యం తప్ప
మరో బలంలేదు వీరికి
ఋణదాత ఋణగ్రహీత ఆయుష్షు కోరుతా డనడంలో చమత్కారం ఉంది.

'చీకటి ఆవరించిన భవితవ్యంపై
చుక్కల్లాంటి ఆశలు వెలుగనీ కాస్త'

చుక్కలు మినుకు మినుకు మంటాయి. అందులోనూ ఉదయాస్తమయాలలో మరీనూ. ఆశలను వాటితో పోల్చడం బాగుంది.

సాధ్యమైనంత ఎక్కువమంది 'యువకవుల'ను సంతృప్తి పరచాలనే మొగమోటానికి పోకుండా ఎన్నిక చేయడంలో శ్రద్ధ వహిస్తే ముందుముందు మంచి కవితలు వచ్చే అవకాశం ఉంది.

—కుమార ధూర్జటి

శ్రీ వృషాధిప శతకము

మహాకవి పాల్కురికి సోమనాథ ప్రణీతము. డెమ్మీ 1/8 సైజు 56 పేజీలు, మూల్యం రు. 1/-

వ్యాసావళి (ద్వితీయ భాగము)

రచన: శివశ్రీ శ్రీ బండారు తమ్మయ్య. క్రౌన్ 228 పేజీలు. వెల: రు. 4-50.

ఈ రెండు పుస్తకాలకు ప్రకాశకులు: శ్రీ విర్మల శైవసాహితి గ్రంథమాలిక, నందూరివారి వీధి, గాంధీనగరం, కాకినాడ—4.

సుమారు 800 సంవత్సరాల కిందటి మాట. రాజఠీవితో వెలుగొందే పరమ సుందరమూర్తి, బసవేశ్వరుడు. బిజ్జలుడి వద్ద ఆయన అమాత్యుడుగా వున్న ఆ కాలంలో వీరశైవ మత సంస్కరణ, విస్తరణ, ఉద్ధరణ జరిగాయి.

బసవేశ్వరుడికి బాల్యంలోనే జ్ఞానోదయమయింది. చిన్నప్పుడే సర్వసంగ పరిత్యాగం చేశాడు. ధర్మసంస్థాపన కోసం జీవితాన్ని అర్పించాడు. ఈయన సాక్షాత్తు నందీశ్వరుడి అవతారమే అని జనుల నమ్మకం. దీన్నిబట్టే వృషాధిపుడనే పేరు. కన్నడులూ ఆంధ్రులూ ఆయన్ని భక్తితో ఆరాధిస్తారు.

శ్రీ వృషాధిప శతకం మహాకవి పాల్కురికి సోమనాథుడి విరచితం. భావగర్భితమైన ఈ శతకం ప్రౌఢ శైలిలో ఉంది. ఇందులోని అందచందాలు అందరికీ బోధపడేలాగా ఒక్కొక్క పద్యానికీ అర్థ వివరణాదులున్నాయి. బసవన్న మహిమలూ, ఆయనకు సన్నిహితులైన భక్తుల చరిత్రలూ కమ్మటి కథలుగా వివరింపబడ్డాయి. ఈ పరిష్కృతి చేసినవారు— సోమనాథుని బసవ సాహిత్యంతో విశేష పరిచయం గల శివశ్రీ బండారు తమ్మయ్య గారు, నూతికట్టు కోటయ్యగారు.

'వ్యాసావళి—2'. పలు రూపాల్లో బసవేశ్వరుడి సమగ్ర చరిత్రను మనకు అందిచ్చిన గౌరవం సోమనాథుడిది. ఆ సారస్వతాన్నంతటినీ మథించి, కూలంకషమైన గుణదోష విచారణతో పండిత పామరుల అందుబాటుకి తెచ్చిన గౌరవం నిస్సంశయంగా విమర్శకాగ్రేసర బండారు తమ్మయ్య గారిది. ఈ విధంగా ఇద్దరి ప్రతిభలూ ప్రదర్శితమవుతున్నాయి.

ఈ వ్యాసావళి 2వ భాగంలో వున్న పది రచనల్లో మొదటి ఐదు వ్యాసాలూ శ్రీ కల్యాణ బసవేశ్వరుడి చరిత్రకు సంబంధించినవే. కక్కయ్య, మారయ్య, కలకేత బ్రహ్మయ్య, మడివాలు మాచయ్య, వంటి ప్రసిద్ధ బసవ భక్తుల గాథలలో ఎన్నో పాఠభేదాలున్నాయి. వాటిని సయుక్తంగా పరిశీలించారు శ్రీ తమ్మయ్యగారు.

తక్కిన 5 వ్యాసాలూ వీరశైవ సంబంధమైన ఆంధ్రవాఙ్మయమూ, ఆయా కవిపుంగవులూ, వారివారి కృతులనూ గుర్తించి అపూర్వ విశేషాలతో నిండారి వున్నాయి.

పుస్తకాలు

ఈ అనువాద గ్రంథాలను తెలుగువారికి అందించిన రచయితలనూ ప్రకాశకులనూ ఎంత అభినందించినా కొద్దిపాటే —శివకుమారి

కవిద్వయము

వోరి నరసింహశాస్త్రి. ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో, మద్రాసు, పేజీలు 184, వెల: రు 2.

పండిత కవులైన వారు నవల రచన మీదకు మనసు మళ్లి, చరిత్రాత్మక నవల వ్రాస్తే ఎలా వుంటుందో తెలుసుకోవడానికి 'కవిద్వయం' మొక చక్కని ఉదాహరణము. శ్రీనాథుని సహా ప్రస్థానన్నీ పోతన మహాపాదయాత్ర ఆర్ద్రంగా చిత్రించే సహిత్యాత్మక చారిత్రక నవల ఇది. పోతన కృష్ణ పరమాత్మని అంశ ఉన్న సహజ పాండిత్య విరాజితుడు. శ్రీనాథుడు హరవిలాస, భీమేశ్వర పురాణ, కాశీఖండాద్యనేక కృతికర్త ఐనా, శివరాత్రి మాహాత్మ్యము వ్రాస్తున్న సమయము, ఆంధ్ర కవి జీవితాలు ప్రదర్శించడానికి రచయిత తలపెట్టిన ప్రణాళికలో ఈ నవల చివరిది. శ్రీనాథుడు పాకనాటి నియోగి బ్రాహ్మణుడని, ఆరాధ్యుడని, పోతన ఆరువేల నియోగి బ్రాహ్మణుడని ఉన్న వాదాన్ని వోరివారు అంగీకరించక వారిద్దరినీ స్మార్త బ్రాహ్మణులుగా మాత్రమే చిత్రించడం జరిగింది. అయితే భాగవతంలో గాఢంగా స్మరించబడ్డ మాటల్ని ఆధారం చేసుకుని, స్మార్తాచారం అవలంబించే పోతన కుటుంబంలో తిప్పనచే కేసనకు జంగమదేవర చేత లింగధారణా కార్యక్రమం జరిపించడం ఏమంత సహేతుకంగా ఉన్నదో రచయితకే తెలియాలి. అలాగే 'అరుగుచున్నాడు శ్రీనాథు డమరపురికి' అనే దానిని కొండంతలు చేసి దానికి మహాప్రస్థాన కర్మకాండకూ ముడిపెట్టి, ఒక లౌకిక దృశ్య రచనను సాగించడం సాహిత్యపరంగా అయితే పరమ రమణీయంగానే వున్నప్పటికీ చారిత్రక దృష్ట్యా సమంజసంగా లేదు. అయితే కథాబలం చేత, పాత్ర చిత్రణా నైపుణి చేత, బాహ్య వేషజం చేత, భావరమ్యత చేత, నవల చదువుతున్నంతసేపు పాఠకుడికి అన్యదృష్టి ఉండదు. కొన్ని శతాబ్దాల క్రిందటి ఆంధ్రదేశంలో తానూ ఒకడైనట్లు శ్రీనాథ భట్టుతో కలసి శ్రీశైల పర్వతారణ్య సీమల్లో తానూ చరిస్తున్నట్లు, పోతన్నతో కలసి ఉగ్రోపాసన చేసి శ్రీ సీతారామ భద్ర రూప దర్శనం చేసుకొన్నట్లు భ్రాంతికి లోనవుతాడు. అయితే శ్రీనాథుడి రచనగా లోకం గ్రహించిన 'కవిరాజు కంఠంబు కౌగిలించెను కదా' అన్న పద్యాన్ని ప్రేక్షకుల వాక్యాల్లో పలికించడం నాటకీయంగా వున్నా, సహృదయతా భంజకంగా వుంది. ఏమైనప్పటికీ నిస్సంశయంగా కవిద్వయము మొక మనోహర నవల రచన. ఇందరి ప్రతి పాత్రా మూర్తిమంతమూ, స్ఫూర్తిమంతమూ అయినట్టిది.

—శ్రీరామచంద్రమూర్తి

భార్యనులొంగతీసుకోవడము ఏలా?

శ్రీ మునిమాణిక్యం నరసింహారావు. 63 పేజీలు. రు 1 50. ప్రాప్తిస్థానం: ఆంధ్రసారస్వత పరిషత్తు, బొగ్గులకుంట, హైదరాబాద్—1.

ఇటీవలనే 'భర్తను లొంగదీయడం ఎలా?' అనే సమస్య పత్రికా లోకంలో నలుగుతూ వచ్చింది. ఆ వ్యాసపరంపర పూర్తి అయింతర్వాత తెలిసింది— ఆ రచనకు సరిగ్గా ఎదురు ప్రశ్నే— హాస్యబ్రహ్మ మునిమాణిక్యంగారి ఈ రచన అని

ముందుగా భార్యా విధేయులైన ఇంగ్లీషు— తెలుగు కవులు, తెలుగు దేవుళ్ళ ప్రస్తావన. ఆ తరువాత— భర్తమాట వినకపోవటంలో వివిధ మార్గాలు, భార్యను లొంగదీయటానికి షాక్ ట్రీట్‌మెంటు, ఆమెకు కోపం వస్తే ఏం చెయ్యాలి? పాశ్చాత్యులు కొత్త మార్గాలేం చెప్పారు ఈ విషయంలో?— వీటిని గురించి పద్దెనిమిది ప్రకరణాలలో రసవత్తరమైన చర్చ నడిచింది

చిట్టచివర్న— ఈ పుస్తకం చదివిన మీదట పాఠకుల సందేహాలు, వాటికి రచయిత జవాబులు ఒక జవాబులో— 'భార్యకు లొంగిపోవడమే భార్యను లోబర్చుకోవడం అంటే' అన్నారు. అంటే ఇంతకీ భార్యను లొంగదీసుకున్నట్లా, కాదా?—

ఇందులో చెప్పిన ప్రక్రియలు అమలు జరిగితే, కావలసినంత సాహిత్యం!—

—శివకుమారి

గర్భధారణ, ప్రసవము.

వేమవరపు వెంకట శర్మ విజ్ఞాన ప్రచార నిలయము కొత్తపేట తూ.గో.జి వెల: 8 రూ. లు.

రెండు వందల పన్నెండు బొమ్మలతో సహా ప్రచురింపబడిన యీ శాస్త్ర గ్రంథానికి అనేక ఇంగ్లీషు గ్రంథాలు ఆధారం. బహుళ ప్రచారం పొందిన ఆంగ్ల గ్రంథాలను యథాతథంగాకాక సందర్భోచితంగా వాడుకుంటూ సామాన్యునికి అర్థం అయే ధోరణిలో యీ తెలుగు గ్రంథాన్ని రచయిత తయారు చేశారు. పిండోత్పత్తి నుండి శిశువుల పెంపకందాకా జరిగే ప్రతి చిన్న విషయాన్ని అనేక శీర్షికల క్రింద పొందుపరచారు. కన్నెపిల్లలు యువతీ యువకులు, గర్భిణీలు, బాలెంతలు, తల్లితండ్రులు తెలుసుకోదగిన అనేక శాస్త్రీయ విషయాలను పొందుపరచారు. తమ శరీరం, దానిలోని భాగాలు, అవి చేసే పనులు ఫలితాలు తెలుసుకోవాలన్న కుతూహలం కల ప్రతివారూ చదువ తగిన గ్రంథం. సెక్సు పత్రికలు కోకొల్లలుగా వస్తున్న రోజులలో, అవి అమూల్యమైన, అనన్యమైన ప్రచారాన్ని యువప్రపంచంలో కల్గి ఉన్న ఈ రోజుల్లో— నిజమైన లైంగిక విజ్ఞానం ఎంతో కొంత కల్గివుండడం అవసరం. అటువంటి అవసరాన్ని యీ గ్రంథం యితోధికంగా తీరుస్తుంది కాని ఈ అధిక మూల్యానికి రచయిత— మంచి లైబ్రరీ ప్రతి పాఠకులకు అందించి ఉండవచ్చును.

—కె రా●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor; S. Sambhu Prasad.


స్త్రీలకు కొన్ని
రోజులలో అసౌఖ్యము
కలిగి బాధగా
వుంటుంది. అలాంటి
రోజులలో సారిడన్
వారికి ఉపశమనము
ఇచ్చి హాయి
నవోత్సాహములను
కూడా కలిగించును.
సారిడన్


డి.యస్.నారాయణ సమర్పించు
పద్మాఫిలింస్ వారి
దర్శకత్వం సి.యస్.రావు, B A(LIT)
సంగీతం కె వి మహాదేవన్
రచన కవిసమ్రాట్ విశ్వనాథసత్యనారాయణ
మాటలు డా॥ సి నారాయణరెడ్డి
సహాయనిర్మాత బి.ఎ.సీతారాం B A LL B.
ఆంధ్ర జోతీ, నైజాం దివ్యదత్త, రాయలసీమ నవభారత్ మైసూరు సుధా చిత్రా
JOTHEE